ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**మంగళవారము, సెప్టెంబర్ 02, 2008**

**ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 6**

**సర్వధారి నామ సంవత్సర భాద్రపద శు. 3.**

**TUESDAY, THE 2ND SEPTEMBER, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.6**

**11 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

**మంగళవారము, సెప్టెంబర్ 02, 2008**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము :
   కిడ్నీల అమ్మకము గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు :

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు.

4. 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశములు.
   తిరుమల తిరుపతి దేవస్థానములలో సెక్యూరిటీ గురించి.

5. సభా సమక్షంలో ఉంచిన పత్రములు :

6. సందేశము :
   2008, సెప్టెంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లుల గురించి.
7. ప్రత్యేక ప్రస్థావనలు :
   1. గుంటూరు జిల్లా నాగభైరవ పాలెంలో ఉచితంగా ఇవ్వబడిన భవనము, స్థలముల సద్వినియోగం గురించి.
   2. రాష్ట్రంలో ఎరువులకొరత గురించి.
8. లఘు చర్చ :
   ప్రభుత్వ భూముల అమ్మకం, పోస్టల్ కారిడార్, ప్రత్యేక ఆర్థిక మండళ్ళ గురించి.
9. అనుబంధము.

*****

ఉ. 10.00

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు**
**మంగళవారం, తేది. 02, సెప్టెంబర్, 2008.**

**(సభ ఉ. 10.00 గం. లకు ప్రారంభమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు).**

**సభా కార్యక్రమం**
**కిడ్నీల అమ్మకం గురించి**

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, కిడ్నీలకు సంబంధించి చాలా ఆందోళనకరమైన అంశాలు బయటపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో అన్నీ ప్రాంతాలలో కిడ్నీల అమ్మకం చాలా పెద్దయెత్తున జరుగుతుందని, అమాయక ప్రజలను తీసుకువచ్చి, ఆసుపత్రులలో కిడ్నీ దానం పేరుతో పెద్దయెత్తున వ్యాపారం చేస్తున్నారని బయటపడుతున్నాయి. ఆ విషయం చర్చించడం అవసరమని భావిస్తున్నాము. ఈ అంశం మీద మాట్లాడడానికి, సమయం కేటాయించమని కోరుతున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః నాగేశ్వరరావు గారు, ఈ రోజు అజెండాలో ఆ విషయం ఉంది.

**నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు**
**ఉద్యోగుల గృహ నిర్మాణ సంఘాలకు భూమి కేటాయింపు**

ప్రశ్న నెం. 51(1833) పొచ్చింరెడ్డి సుబ్బారెడ్డి

గౌరవనీయులైన రెవిన్యూ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్ల గృహనిర్మాణ సహకార సంఘాలకు భూమిని కేటాయిస్తూ, 242, 243, 244 జి.ఓ.ల ద్వారా ఉత్తరువులు జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, దరఖాస్తు చేసిన సొసైటీల సంఖ్య ఎంత, భూమిని కేటాయించిన సొసైటీల సంఖ్య ఎంత?
ఇ) పెండింగులో ఉన్న దరఖాస్తులు ఎన్ని, అందుకు గల కారణాలు ఏమిటి?

రెవిన్యూ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

అ) అవునండీ.
ఆ) భూమి కేటాయింపు కోసం 1,696 ఉద్యోగుల సహకార గృహనిర్మాణ సంఘాలు దరఖాస్తు చేసాయి.
ఇ) మొత్తం 1,696 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దరఖాస్తులను ప్రాసెస్ చేయడమవుతున్నది.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఈ ప్రశ్న ఉత్పన్నం అయ్యేనాటికి కొన్ని సంఘాలకు కేటాయింపులు చేయడం జరిగింది. G.O.Ms.No.39612, 2004లో 83 ఎకరాల భూమిని Government Employees Mutually Aided Co-operative Apex House Building Societyకి గోపన్నపల్లి రంగారెడ్డి జిల్లాలో ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1035, 2004లో 10 ఎకరాల భూమిని A.P.N.G.O's

Association Taluk Unit, Guduru, Nellore District లో ఇవ్వడం జరిగింది. GO.Ms.No.360, 2005లో 4.40 సెంట్ల భూమిని శ్రీకాకుళం జిల్లా, Drivers Mutually aided Co.operative House Building Limited వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.426, 2005లో Telangana Non Gezetted Officer's House Building Society, Khammam వారికి, 103.26 సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.471, 2005 లో 6.35 సెంట్ల భూమిని, President, Mandala NGO's and Health Employees Association వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1147, 2005 లో 2.30 సెంట్ల భూమిని A.P.Govt.Drivers Association Branch, Nizamabad వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1319, 2005 లో A.P.NGO, Revenue Statistical Survey IV-Class Employees Mutually aided Cooperative House Building Society, Nellore వారికి 84.39 సెంట్లు ఇవ్వడం జరిగింది. G.O.Ms.No. 1487 లో Class-IV Employees Co.operative Housing Society కి 5.20 సెంట్ల భూమి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1595, 2005 లో Armed Reserve Police Cooperative House Building Society, Kadapa వారికి 13.83 సెంట్ల భూమిని ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1840, 11.32 సెంట్ల భూమిని District Forest Uniformed Officers Employees Welfare Society, Kadapa వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.1839 లో 7.8 సెంట్ల భూమిని, NGO Cooperative House building Society, Chittoor వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.2025, A.P.Secretariat Employees Mutually Aided Cooperative Housing Society Limited, Hyderabad వారికి 100 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. GO.Ms.No.217, 2005 లో 12.29 సెంట్ల భూమిని CCLA Employees Mutually Aided Cooperative Housing Society, Ranga Reddy వారికి ఇవ్వడం జరిగింది. G.O.Ms.No.478 లో 34.60 సెంట్ల భూమిని, Kadapa Police Department Employees Mutually aided Cooperative House building Society కి ఇవ్వడం జరిగింది.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు లిస్టంతా చదివి వినిపించారు. దయచేసి, ఆ లిస్ట్ ఒక ప్రతిని ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. నేను కూడా ఆరు లెటర్స్‌ను మంత్రిగారికి ఇచ్చాను. అందులో 1) Kadapa District, Elementary and Secondary Tecahcers Cooperative House Building Society వారి లెటరు, 2) Kadapa District Telecom S.C, S.T లకు సంబంధించిన లెటర్, 3) రాప్తాడు, అనంతపురం జిల్లా మండల Teachers Mutually Aided గృహ నిర్మాణ సంస్థకు చెందిన లెటర్ ముఖ్యమంత్రిగారి ద్వారా మంత్రిగారికి ఇవ్వడం జరిగింది. 4) Mandal Parishad, Zilla Parishad Teachers Mutually Co.operative Housing Society, Rayachoti, Kadapa District వారికి కూడా భూమి కేటాయించాలని అడిగాము. 5) 25.10.2007 తేది నాడు School Teachers Employees Aided Cooperative Society, Nandigama Krishan District వారి లెటర్ ఇవ్వడం జరిగింది. 6) A.P.Legislative Assembly (Council) Co.operative Housing Society, Class-IV Employees ఇవ్వమని అడగడం జరిగింది. మేము ఇచ్చిన వినతిపత్రాలను రాసినా ఇంతవరకు ఏమీ లేదు సార్. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా ఉదారంగా, క్రొత్తగా ప్రభుత్వం వచ్చిన వెంటనే 242, 243, 244 జి.వోలను జారీ చేసి, ఉద్యోగులందరికీ అంటే కేవలం 12 మంది సభ్యులుంటే చాలు, ఒక సొసైటీ ఏర్పాటు చేసుకోండి, మధ్యతరగతి కుటుంబాలైన మీకందరికీ హౌస్ సైట్స్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులలో తాలూక మరియు మండల హెడ్ క్వాటర్స్‌లో కూడా కొనుక్కోలేని పరిస్థితులు ఉన్నారు. ఇప్పుడు

మంత్రిగారు చదివిన 1696 పెండింగ్ అంశాలను బట్టి చూస్తే, కేవలం 16 సొసైటీలకు మాత్రమే భూ-కేటాయింపులు చేసినట్లుగా ఉంది. వాళ్లేమి జిల్లా హెడ్ క్వార్టర్‌లో అడగడం లేదు. ఎక్కడైతే వాళ్లు సొసైటీ ఏర్పాటు చేసుకున్నారో, ఆ ప్రాంతంలోనే, అది మండల హెడ్ క్వార్టర్ అయిన సరే, తాలూకా హెడ్ క్వార్టర్ అయినా సరే ఇమ్మన్నారు, అలాంటిది ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తవుతుంది. ప్రారంభంలోనే ఈ జి.వోలను జారీచేశారు. దీనిని పరిశీలనలోకి తీసుకొని, పెండింగ్‌లో ఉన్న వీళ్లందరికీ కూడా వెంటనే హౌస్ సైట్స్ అలాట్ చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు పి.సుబ్బారెడ్డిగారు చెప్పినట్లు, వారు కరస్పాండేన్స్ ఏదో చేశారండి. కొంతమందికి అలాట్‌మెంట్స్ ఇచ్చిన విషయం మంత్రిగారు చెప్పారు. ఇందులో లెజిస్లేటివ్ అసెంబ్లీకి సంబంధించిన IV-Class Employees అప్లికేషన్ కూడా చాలా కాలంగా అంటే దాదాపు 10 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉంది. మళ్లీ రెండేళ్ల నుంచి ఫైల్ మూవ్‌అయి ఒక దగ్గర ఆగిపోయివుంది. నేను చెపుతున్నది, Class-IV Employees Housing Society గురించి, ఇది 2005వ సంవత్సరంలో Empowered Committee దగ్గర క్లియర్ అయ్యింది, మేడ్చల్ మండలంలో, సర్వే నెం.786లో 6.31 కుంటలు ఇవ్వమని కూడా రికమండేషన్ ఉంది. పెద్దవాళ్లందరికీ ఇస్తున్నారు, ఇక్కడ పనిచేసే Class-IV Employees కి ఇవ్వడంలేదనే మాట వినిపిస్తుంది. అది న్యాయం కాదు. ఎప్పుడు ఎం.ఎల్.ఏలకు, వేరే వాళ్లకు ఇచ్చుకున్నాగాని, అట్టడుగునఉన్న, మనతోబాటు మన దగ్గర పనిచేసేవాళ్లను కూడా దృష్టిలో పెట్టుకొని చేస్తే మంచిది. అందులో Empowered Committee క్లియరెన్స్ అయిపోయి, ప్రభుత్వం దగ్గర పెండింగ్ ఉంది కాబట్టి, దీనిని ప్రాసెస్ చేయడానికి ఏమైనా అభ్యంతరం ఉందా? లేకపోతే దయచేసి త్వరగా క్లియర్ చేయండి. ఇటువంటివి ఇంకా ఏవైనా ఉన్నాకూడా అన్నీ త్వరత్వరగా క్లియర్ చేసి ఇస్తే మంచిదని మా అభిప్రాయం.

ఉ. 10.10

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, విశాఖపట్టణం రెవెన్యూ డిపార్టుమెంటు తాలూకు ఎంప్లాయిస్ అసోసియేషన్ వాళ్లు హౌస్ సైట్ సెలక్ట్ చేసుకున్నారు. సెలక్ట్ చేసుకున్నది క్యాబినెట్ వరకు కూడా వచ్చింది. ఆ విధంగా వచ్చిన స్థలం ఇతరులకు ఇచ్చేస్తే కాస్ట్ ఎక్కువగా ఉంటుంది కనుక అది అమ్మేస్తే బాగుంటుందని మళ్లీ రిటన్ చేశారు . దాన్ని వుడా వాళ్లకు handover చేశారు, వుడా వాళ్లు ఆ యొక్క సైట్‌ను అమ్మేశారు . తర్వాత alternative site select చేసుకోమని చెప్పారు, alternative site కూడా వాళ్లు సెలక్ట్ చేసుకున్నారు . ముఖ్యమంత్రి గారికి నేను in-person ఒక రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాను, దానికి ముఖ్యమంత్రి గారు తప్పనిసరిగా చేస్తానని కూడా హామీ ఇచ్చారు . వాళ్లందరు కూడా దాని గురించి hesitate చేస్తున్నారు కాబట్టి ఆ యొక్క అప్లికేషన్ వెంటనే consider చేసి దాని మీద తగినటువంటి అలాట్‌మెంట్ చేస్తారా?

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, జి.ఓ.నెం . 242, 243, 244 ప్రకారం దాదాపు అన్ని జిల్లాలలో కొందరు ఉద్యోగ వృత్తితోని, కొందరు ఉపాధ్యాయ వృత్తితోని సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు . మాకు ఉచితంగా సైట్ అవసరం లేదు, మీరు నామినల్ రేటుతో కాని, మార్కెట్ రేటుతో కాని మాకు స్థలాలు ఇవ్వమని చెప్పి అన్ని చోట్లా దరఖాస్తులు కలెక్టర్ల గారికి పెట్టుకున్నారు, గవర్నమెంటుకు పెట్టుకున్నారు, వాటిలో ఒక్కటి కూడా ఇంతవరకు ఆమోదించలేదు . మంత్రిగారు ప్రత్యేకంగా అన్ని జిల్లాలు రెవ్యూ చేసి సొసైటీలలో వాళ్లు దరఖాస్తు చేసుకున్నటువంటి స్థలాలకు ఎప్పటిలోగా స్థలాలు ఇవ్వడానికి అవకాశం ఉందో చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ బి. మోహన్‌రెడ్డిః అధ్యక్షా, రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇండ్లు నిర్మాణం చేసుకోవడానికి స్థలాలు ఇస్తామన్నారు . TNGOs and A.P.NGOs కు జి.ఓ లు విడుదల అయ్యాక ముఖ్యమంత్రిగారే స్వయంగా వచ్చి TNGOs దగ్గర భూమి పూజ చేయడం హర్షదాయకం . ఏ విధంగా అయితే NGOs కు స్థలు అలాట్ చేశారో ఉపాధ్యాయులకు మాత్రం ఆవిధంగా అలాట్‌మెంట్ చేయలేదు . ఈ రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు . ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయులది అతి పెద్ద సంఖ్య . అయినప్పటికీ కూడా ఉపాధ్యాయులకు ఎందుకు గ్రిప్ దొరకడం లేదంటే NGOs దాంట్లో రెవెన్యూ డిపార్టుమెంటు ఉంటుంది . రెవెన్యూ డిపార్టుమెంటు వాళ్లు ఎక్కడెక్కడ గవర్నమెంటు ల్యాండు ఉందనేది వారికి తెలుసు కనుక సర్వే నంబర్లు ఇస్తున్నారు, అందువల్ల వారికి తొందరగా అలాట్‌మెంటు అవుతున్నది . ఉపాధ్యాయులకు ఎక్కడా గవర్నమెంటు స్థలం దొరకడం లేదు అధ్యక్షా . ప్రయారిటీ పక్షాన ఉపాధ్యాయులకు సుమారు 150 ఎకరాల స్థలం కావాలని ముఖ్యమంత్రి గారికి రిప్రజెంటేషన్ చేశాం, అది ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు . ప్రయారిటీ పక్షాన పెళ్లికి సంబంధించి ఒక ఫంక్షన్ హాల్‌ను కట్టించి అందరికీ ఉచితంగా ఒక నామినల్ రేటు పెట్టి చేస్తామని, అందువల్ల ఉపాధ్యాయులకు ల్యాండ్ అలాట్‌మెంటు చేయమని చెప్పి గత ప్రభుత్వం నుంచి కూడా ప్రయత్నం చేస్తున్నాం , ఇప్పటికీ వివరాలు అడుగుతున్నారే తప్ప ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదు . అదే విధంగా విశాఖపట్టణం వాళ్లు టీచర్స్ మ్యూచువల్ కో-ఆపరేటివ్ సొసైటీ అని పెట్టుకున్నారు కాని వాళ్లకు కూడా ఇంతవరకు ల్యాండ్ అలాట్ కాలేదు . వాళ్లు అడిగేది కూడా రెండు ఎకరాలు, నాలుగు ఎకరాలు మాత్రమే అడుగుతున్నారు తప్ప వందల ఎకరాలు ఇక్కడ అలాట్ చేసినట్లుగా అడగడం లేదు కాబట్టి ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేకంగా జిల్లా వైజ్ ప్లాట్ల కొరకు భూమి కేటాయించే అవకాశం ఉన్నదా ఉంటే ఎప్పటిలోగా దాన్ని కార్యరూపం దాల్చేటట్లుగా చేస్తారో చెప్పమని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

MR.CHAIRMAN: Last supplementary, single supplementary by Sri Paturi Sudhakar Reddy.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా యాలాం టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ పక్షాన ముప్పై ఎకరాల స్థలం అలాట్‌మెంటు చేయమన్నట్లుగా ప్రతిపాదనలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ CLR గారికి ప్రతిపాదన పంపించి సుమారు రెండు మాసాలు గడిచింది . ఆ ప్రతిపాదనలకు అనుగుణంగా ల్యాండ్ అలాట్‌మెంటు జరుగుతుందా అనేది మంత్రిగారు స్పష్టంగా మీ ద్వారా సమాధానం చెప్పాలి .

శ్రీ బి. రాధాక్రిష్ణయ్యః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో కూడా ప్రభుత్వం నుంచి ఎంప్లాయీస్‌ను వీకర్ సెక్షన్స్ సొసైటీస్‌ను ఫాం చేసుకొని అప్లై చేసుకోమన్నప్పుడు 4th class SC Welfare society ఒకటి, APSRTC Workers society ఒకటి, లోకల్‌గా జిల్లాలో ఉండే Journalists Society అందరు కూడా అప్లై చేశారు మొత్తం అప్లికేషన్స్ అన్ని కూడా CLR దగ్గర, ఆయా జిల్లా కలెక్టర్ల గారి దగ్గర పెండింగులో ఉన్నాయి . చాలా కాలంగా ఇంత వరకు వాటికి విముక్తి కలుగలేదు . దయచేసి వాటి విషయం కూడా ఆలోచించమని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, సభ్యులు సుబ్బారెడ్డి గారు, నాగేశ్వరరావు గారు, వీరభద్రరావు గారు, రామిరెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, సుధాకర్ రెడ్డి గారు, రాధాక్రిష్ణయ్య గారు చెప్పినట్లు నేను నోట్ చేసుకున్నాను అధ్యక్షా . జి.ఓ.నెం. 242 లో చాలా detailed guidelines ఇచ్చిన తర్వాత ఇటువంటి కమిటీలు empowered committee కి వెళ్లడం అనేది ఈ యొక్క జి.ఓ ప్రకారం scrutinise చేసి గవర్నమెంటుకు పంపితే అనుమతిస్తుంది . రాష్ట్రంలో చూస్తే చాలా పెద్ద యెత్తున 1600 చిల్లర సొసైటీలు ఫాం అయి ఇక్కడికి వచ్చాయి.

ల్యాండ్ అవైలబిలిటీ చూసుకొని, ఇతర అవసరాలను దృష్టిలో పెట్టుకుని అలాట్‌మెంటు చేసే కార్యక్రమం చేయమని క్రింద ఆఫీసర్స్ అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది . వేరియస్ స్టేజెస్‌లలో ఉండే అప్లికేషన్స్ గురించి సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు . ఇవన్నీ ప్రాసెస్ చేయిస్తాం. ఈ నాలుగున్నర సంవత్సరాలలో కేవలం ఎంప్లాయీసే కాకుండా అన్ని సెక్షన్స్‌కు కూడా హౌజ్ సైట్స్ ఇవ్వాలనేది చాలా liberal view లో వెల్తున్నాం, వీకర్ సెక్షన్స్‌కు అయితే ల్యాండ్ అక్వైర్ చేసే కార్యక్రమం కూడా జరుగుతోంది, కొన్ని గ్రామాలలో అయితే ఏకంగా బడ్జెట్ సపోర్ట్ ఇచ్చి ల్యాండ్ అక్వైర్ చేసి హౌజింగ్ ఇస్తున్నాం. అలాగే ఎంప్లాయీస్‌కు సంబంధించి చాలా detailed guidelines ఇచ్చాం, కొన్ని క్లియర్ చేశాం. క్లియర్ చేసినటువంటి వాటిల్లో కూడా నాగేశ్వర్‌రావు గారు చెప్పినట్లు కేవలం హయ్యర్ సెక్షన్స్‌కు మాత్రమే కాకుండా 4th class employees ను కూడా మేం కన్సిడర్ చేస్తున్నాం. ఇప్పుడు ఇచ్చినటువంటి దాంట్లోనూ ఉన్నాయి ఇక ముందు చేసే దాంట్లో కూడా ప్రభుత్వం చేస్తుంది. కేవలం ఎంప్లాయిస్‌కు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా వేరే ప్రోగ్రాం పెట్టి గవర్నమెంటు ఫ్రేం చేసి ఎక్కడైతే ల్యాండ్ అవైలబుల్‌గా లేదో ప్రైవేట్ అప్లికేషన్స్ ఇన్‌వైట్ చేసి గవర్నమెంటు ల్యాండ్ అలాట్‌మెంట్ చేసి కాస్ట్ తగ్గించి ఇళ్లు కట్టించేటటువంటి ప్రయత్నం కూడా చేస్తాం . ఈ విధంగా సమాజంలో ఉండే అన్ని వర్గాలకు ఇళ్లు కల్పించాలన్న కార్యక్రమం ఈ నాలుగున్నర సంవత్సరాలలోనే వేగవంతమైంది . ఎప్పుడైతే గవర్నమెంటు లిబరల్‌గా ల్యాండ్ ఇస్తుందని తెలిసిన తర్వాత అన్ని ఉద్యోగ సంఘాలు కాని ఇతరులు కాని అప్లికేషన్స్‌తో ప్రభుత్వం దగ్గరకు రావడం జరిగింది . ఇంత పెద్ద యెత్తున అప్లికేషన్స్ వచ్చిన తర్వాత అవైలబిలిటీ మరియు ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకొని detailed guidelines ఇచ్చేదే ఈ యొక్క జి.ఓ.నెం . 242. తప్పకుండా గవర్నమెంటు సుముఖంగా ఉంది . వీలైనంత వరకు దీంట్లో ఎక్కువ మందికి అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉన్నది . సభ్యులు చెప్పినటువంటి సొసైటీకి సంబంధించి సమస్యలు పరిష్కారం చేయడానికి కూడా Empower Committee లో ఉండే చీఫ్ కమీషనర్‌తో మాట్లాడతాం, మాట్లాడి వీలైనంత వరకు ప్రభుత్వం నుంచి తెప్పించి క్లియర్ చేయడానికి ప్రయత్నం చేస్తాం .

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రభుత్వం ఉద్దేశ్యం మంచిదే . వీలైనంత ఎక్కువ మందికి ఈ రేంజ్‌లో కవర్ చేయడానికి చేసే ప్రయత్నం మంచిదే . మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ మన దగ్గరనే కనిపిస్తోంది . అందుకని ప్రత్యేకంగా అడిగాం . 2005 నుంచి Empower Committee ముందు ఉంది, it is for clearance, ఇతర అభ్యంతరాలు ఏం లేవు, కొంచెం త్వరగా చేయించమని మాత్రమే కోరుతున్నాం .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, నేను మినిస్టర్ గారిని కోరేదేమిటంటే, మూడు సొసైటిలలో 1696 లో ఉన్నాయో లేదో మళ్లీ ఏమైనా అప్లికేషన్స్ ఇవ్వాలేమో రాయచోటి కడప జిల్లాలోది,............

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఆ పర్టిక్యులర్ మూడు సొసైటీల వివరాలు నాకు ఇవ్వమనండి, నేను వెరిఫై చేసి 1696లో ప్లేస్ చేయడం జరుగుతుంది. తప్పకుండా అది ప్రాసెస్‌లో ఉండి ఉంటాయి. ఒకసారి మీరు ముఖ్యమంత్రి గార్కి విజ్ఞాపన పత్రం వ్రాసి ఇస్తే, సంబంధిత జిల్లా కలెక్టర్‌కి వెళుతుంది.

MR.CHAIRMAN: Next Question No. 1627 by Sri V.Bhoopal Reddy.

ఉ. 10.20

### సాగునీటి ప్రాజెక్టులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయుట

ప్రశ్న నెంబరు. 52 (1627) శ్రీ వి. భూపాల్ రెడ్డి

గౌరవనీయులైన పర్యాటక, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో పూర్తయిన సాగునీటి ప్రాజెక్టులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధిపరిచే ప్రతిపాదనలు ఎవైనా ఉన్నాయా?

ఆ) అయితే, గుర్తించిన సాగునీటి ప్రాజెక్టుల సంఖ్య ఎంత? ఈ ప్రాజెక్టులను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి కేటాయించిన మొత్తం ఎంత?

ఇ) ఈ పనిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

* * *

**నిజాం సాగర్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుట**

ప్రశ్న నెంబరు. 56 (1670) శ్రీ ఆర్. వెంకట్రామారెడ్డి

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిజాంసాగరు ప్రాజెక్టు చుట్టుప్రక్కల ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా ?

ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా అభివృద్ధి చేస్తారు?

* * *

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: అధ్యక్షా, తమరి దృష్టికి ఒక విషయాన్ని తీసుకువస్తున్నాను. ఏమిటంటే ప్రశ్న నెంబరు 52 (1627) మరియు ప్రశ్న నెంబరు 56 (1670) ఇంచుమించుగా రెండు ప్రశ్నలు ఇరిగేషన్ ప్రాజెక్టులను టూరిజం ప్రాజెక్టులుగా తీసుకునేటటువంటి అంశంగానే వున్నాయి. మీరు అనుమతిస్తే రెండింటికి కలిపి సమాధానం చెబుతానని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రెండింటికి కలిపి సమాధానం సభ్యులకు తెలియజేయండి.

<u>పర్యాటక, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి).</u>

<u>ప్రశ్న నెంబరు. 52 (1627) కు సమాధానం.</u>

అ) అవునండి.

ఆ) ఇప్పటికి ఇరిగేషన్ శాఖ నుండి 35 ప్రాజెక్టుల గురించి మాకు సమాచారం అందించడం జరిగింది. ఈ 35 ప్రాజెక్టులకుగాను, దాదాపు ఇప్పటికే 07 ప్రాజెక్టుల దగ్గర బోటింగ్‌యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక 04 బోటింగ్ యూనిట్లను సిఎంఇవై/ప్రయివేటు ఏజెన్సీలు నడపడం జరుగుతుంది. మరొక 11 బోటింగ్ యూనిట్లను

మనం క్రొత్తగా కార్యక్రమాలను తీసుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. అలాగే ఈ జరుగుతున్నటువంటి బోటింగ్ యూనిట్లను ఇంకా అభివృద్ధి చేయడానికి ఒకటిన్నర కోట్ల రూపాయల మొత్తాన్ని కేటాయించి ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి శాఖ ద్వారా ఈ కార్యక్రమాల్ని నిర్వహించడానికి ఏర్పాట్లుచేయడం జరుగుతుంది.

అదే విధంగా ఈ జలయజ్ఞం ప్రాజెక్టులన్నీ ఎప్పటిలోగా పూర్తవుతాయనేటటువంటిది 'ఇ' ప్రశ్నకు సంబంధించినది. దీనికి రాష్ట్ర ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులతోటి ఇప్పటికే కొన్ని సమావేశాలు జరిగాయి. గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి గారు ఈ నెల 4వ తేది దీనికి సంబంధించినంత వరకు ఇరిగేషన్, టూరిజం శాఖల మధ్య సమన్వయంతో పనిచేయడానికి ఒక జాయింట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానంతరం, ఈ 35 ప్రాజెక్టుల్లో ఎన్ని ప్రాజెక్టులకు ఫీజిబిలిటి వుంది. ఎన్ని ప్రాజెక్టుల దగ్గర సత్వరమే ఈ కార్యక్రమాల్ని చేపట్టడానికి అవకాశముందనేటటువంటి విషయంపై చర్చించిన తరువాత ప్రతి ప్రాజెక్టులో కూడా దాదాపు 20 నుండి 25 ఎకరాల భూమిని ఇరిగేషన్ శాఖ ద్వారా టూరిజం శాఖకు మార్పు చేయాల్సిన అవసరముంది అని తేలింది. ఈ నెల 4వ తేదిన జరిగే సమావేశానంతరం, ఆ విషయమై ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి, దానికి నిధులు కేటాయించుకుని ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యం (పిపిపి)లో కొన్ని , నిర్మాణం, నిర్వహణ, బదిలీ (బిఓపి)లో కొన్నింటిని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.అదే రెండవ ప్రశ్న నెంబరు. 56 (1670) కు సంబంధించి కూడా ఇదే జవాబు వర్తిస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు, రెండవ ప్రశ్న నెంబరు 56 (1670) నిజాం సుగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రశ్నను వేసినటువంటి శ్రీ ఆర్. వెంకట్రామా రెడ్డి, ఎం.ఎల్.సి. గారు సభలో లేరు. Member is not present. That is the problem. Again he will come and ask, if any information he wants. శ్రీ వి. భూపాల్ రెడ్డి గారు మీ ప్రశ్నకు సంబంధించి ఇంకా ఏమైనా సప్లిమెంటరి సమాచారం కావలెనా?

శ్రీ వి. భూపాల్ రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమిటంటే 35 ప్రాజెక్టులు పూర్తయినాయని అన్నారు. అందులో 7 ప్రాజెక్టుల దగ్గర బోటింగ్ యూనిట్లు నడుస్తూన్నాయని, 4 ప్రాజెక్టుల వద్ద కూడా బోటింగ్ యూనిట్లు ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యంలో పనిచేస్తున్నాయని సమాధానం చెప్పారు. నా యొక్క ముఖ్యోద్దేశమేమిటంటే, హైద్రాబాద్‌కు 50 కిలో మీటర్ల దూరంలో మంజీరా నది ఒకటి వుంది. 70 కిలో మీటర్ల దూరంలో సింగూరు ప్రాజెక్టు వున్నది. అలాగే నల్లవాగు ప్రాజెక్టు. ఈ మూడు ప్రాజెక్టులు మెదక్ జిల్లాలో వున్నాయి. ఆ ప్రాజెక్టులు పర్యాటకులను ఆకర్షించేందుకు అనుకూలంగా వున్నాయి. కానీ, ఆ ప్రాజెక్టుల వద్ద ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగలేదు. మేము చాలా కాలంగా ప్రయత్నాలు చేశాం. సింగూరు ప్రాజెక్టుకు బడ్జెటులో గత సంవత్సరం రూ. 4.00 కోట్లు కేటాయించామని చెప్పారు. కానీ, ఇప్పటి వరకు కూడా అక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు జరిగిన దాఖలాలు లేవు. కావున మీ ద్వారా మంత్రి గారిని కోరేదేమిటంటే ఈ ప్రాజెక్టులు హైద్రాబాదుకు దగ్గరలో వున్నాయి కనుక, సింగూరు గాని, మంజీరా గాని, నల్ల వాగు ప్రాజెక్టు గాని, వాటిని ఒకవేళ అభివృద్ధి చేయాలనుకుంటే, ప్రజల అవసరాలమే కాకుండా, మా ప్రాంతం అభివృద్ధి చెందుతుందనేటటువంటి అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి పనులను త్వరితగతిన ప్రారంభించినట్లైతే చాలా బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి: అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమనగా, నాగార్జునసాగర్‌లోని విజయపురి సౌత్‌లో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి అనువుగా పబ్లిక్,ప్రయివేటు భాగస్వామ్యంలో భూసేకరణ ప్రయత్నాలు ఏవైనా ప్రభుత్వ పరంగా జరుగుతున్నాయా?

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రి గారు 35 ప్రాజెక్టులను గుర్తించామని చెప్పారు. ఆ 35 ప్రాజెక్టుల పేర్లను కూడా మంత్రి గారు సభకు తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా నల్లగొండ జిల్లా ఎస్.ఎల్.బి.సి.కి సంబంధించిన ఉదయసముద్రం అనేది ప్రఖ్యాత పర్యాటక కేంద్రం. కాకతీయుల కాలం నాటి దేవాలయం అక్కడ ఉంది. అక్కడ ప్రభుత్వం వారు మ్యూజియంను ఏర్పాటు చేశారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారి నల్లగొండ పర్యటనలో భాగంగా ఉదయసముద్రాన్ని ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటన చేయడం కూడా జరిగింది. అసలు ఉదయసముద్రం అనేది పర్యాటక కేంద్రం క్రింద ఉన్నదా. ఉన్నట్లైతే ఇప్పటి వరకు అభివృద్ధికై జరిగినటువంటి ప్రభుత్వ చర్యలను గురించి సభకు తెలియజేయవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అధ్యక్షా, భారీ, మధ్య తరహా సాగునీటి శాఖకు , పర్యాటక శాఖకు అవినాభావ సంబంధముంటుంది. దాదాపుగా బార్యభర్తల సంబంధం వుంటుంది. ఎందుకంటే ఒకదానితో ఒకటి ఆకర్షవంతంగా వుండి, ఎక్కడ ప్రాజెక్టు వుంటే అక్కడ పర్యాటక శాఖ అభివృద్ధి జరిగితే సందర్శకులు ఎక్కువ రావడమే కాకుండా ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ మధ్య ఒకసారి టూరిజం శాఖ ప్రభుత్వ కార్యదర్శి గారు ఏర్పాటు చేసిన సమావేశంలో (పియుసి సమావేశంలో), టూరిజం శాఖలో గతంలో కంటే ఇప్పుడు కోట్ల ఆదాయం వస్తున్నదని వారు చెప్పడం జరిగింది. కానీ, టూరిజం శాఖకు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం ఒకటిన్నర కోట్లు ఏ మూలకు సరిపోదు. ఆ మొత్తంలో నాలుగు బోట్లు కూడా రావు.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ బి. మోహన్ రెడ్డి గారు మీ సప్లిమెంటరీ ఏమిటి?

శ్రీ బి. మోహన్ రెడ్డి: అందుకే, ఈ శాఖకు అధిక మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి పరచినట్లైతే, ప్రభుత్వానికి ఆదాయం మెరుగ్గా వస్తుందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ గండ్ర వెంకటరమణా రెడ్డి: అధ్యక్షా, గతంలో భారీ, మధ్య తరహా, సాగునీటి శాఖ మంత్రి గారి దృష్టికి విషయాన్ని తీసుకురావడం జరిగింది. పర్యాటక శాఖతో చేస్తే అయ్యేటటువంటి పని కాదు. మాకున్నటువంటి సమాచారం ప్రకారం బిఓపి ప్రకారం ఎక్కడో కట్టాలంటే ఇంటీరియర్ ప్లేసెస్‌లో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించబడి వుంటాయి. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నది. దేశ, విదేశాల నుండి కూడా ప్రతినిధులు, పర్యాటకులు ప్రభుత్వ కార్యక్రమాలను తిలకించేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు. మా జిల్లాలో దేవాదుల ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించబడ్డాయి. అది అడవి ప్రాంతం. ఆ పనులు ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యంలో జరిగే పని కాదు. ప్రభుత్వమే స్వయంగా పనులు చేపట్టినట్లైతే, అక్కడకు వెళ్లి పర్యాటకులు చూసేందుకు అవకాశం వుంటుంది. ఈ రోజు వరంగల్ పట్టణంలో చూస్తే, చూడడానికి పురాతన దేవాలయమైన రామప్ప గుడి, కాకతీయుల కాలం నాటి చిన్న అతిథిగృహం మాత్రమే వుంది. అంతే గాకుండా వరంగల్ చుట్టుప్రక్కల పర్యాటకులను ఆకర్షించేందుకు అనువైన ప్రదేశాలున్నాయి కాబట్టి పెద్ద మొత్తంలో నిధులను కేటాయించి అభివృద్ధి పరచినట్లైతే బాగుంటుంది. హైద్రాబాద్‌లాంటి పెద్ద, పెద్ద నగరాల నుండి కూడా పర్యాటకులు రావడానికి అవకాశముంటుందని మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తెలియజేస్తున్నాను.

(శ్రీ చుక్కా రామయ్య గారు సభలో నిలబడి ప్రశ్నించబోగా)

మిస్టర్ ఛైర్మన్: రామయ్య గారు, మీరు అడగవల్సిన ప్రశ్న కూడ అదేనా ?

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, నేను అడగబోయే ప్రశ్నకూడ అదే. శ్రీ గంద్ర వెంకటరమణా రెడ్డి గారు అడిగినటువంటి ప్రశ్నే కాబట్టి మరల నేను అడుగవల్సిన పని లేదు.

మిస్టర్ ఛైర్మన్: మంత్రి గారు సమాధానం చెప్పండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: గౌరవ సభ్యులు సింగూరు ప్రాజెక్టు గురించి అడిగారు. సింగూరు ప్రాజెక్టు విషయంలో ఇప్పటికే ఒక బోటింగ్ యూనిట్‌ను ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. త్వరలోనే సింగూరు ప్రాజెక్టు వద్ద బోటింగ్ యూనిట్‌ను ప్రారంభించడం జరుగుతుంది. సభ్యులు జలయజ్ఞం ప్రాజెక్టులు ఎన్ని వచ్చాయి, వాటి సంఖ్య ఎంత, పేర్లేమిటని అడిగారు. దానికి సంబంధించి, దాదాపు 35 ప్రాజెక్టులు ఇరిగేషన్ శాఖ నుండి పర్యాటక శాఖకు మొదటి విడతగా పంపడం జరిగింది. ఈ 35 ప్రాజెక్టులకు కూడా ఎక్కడెక్కడ రోడ్డు కనెక్టివిటి వుంటుంది. ఎక్కడెక్కడ ఇతర కనీస మౌలిక సదుపాయాలు తదితర విషయాలన్నింటిని కూడా పర్యాటక శాఖ తరుపున కన్సల్‌టెంటును నియమించి, పర్యాటక శాఖకు సంబంధించిన సి.ఐ. లను పంపించి విచారించడం జరిగింది. అందులో 15 ప్రాజెక్టుల వద్ద మొదటి దఫా ప్రారంభించడానికి ఫీజిబిలిటి వుందనేటటువంటి సమాచారం పర్యాటక శాఖకు వుంది. ఇంకా డీటైల్డ్ సమాచారం తీసుకురావాలని పర్యాటక శాఖాధికారులను ఆదేశించడం జరిగింది. ఈ నెల 4వ తేదిన, అంటే ఎల్లుండి, గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రి గారి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో విషయంపై చర్చించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు, శ్రీ చేరుపల్లి సీతారాములు గారడిగిన ప్రాజెక్టుల వివరాలు నా వద్ద అందుబాటులో వున్నాయి. వారికి ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. ఇంకా మొదటి దఫా ఎన్ని ప్రాజెక్టులు, రెండవ దఫా ఎన్ని ప్రాజెక్టులను పర్యాటక శాఖ అభివృద్ధి కొరకు తీసుకుంటున్నామనే విషయాన్ని కూడా సమావేశంలో ఫీజిబిలిటి నివేదికలను కూడా బేరీజు వేసుకుని చర్చించి, మొత్తం జాబితాను గౌరవ సభ్యులకు అందజేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. తప్పకుండా వివరాలన్నింటిని గౌరవ సభ్యులకివ్వడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి, శ్రీశైలం రిజర్వాయర్ గురించి కూడా సభ్యులు అడగడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టులో పర్యాటక శాఖకు సంబంధించి ఇప్పటికే బోటింగ్ యూనిట్లు వున్నాయి. బోటింగ్ కార్యక్రమాలతో పాటు, కేబుల్ కారు కూడా అందుబాటులో వుంది. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో పర్యాటక శాఖకు సంబంధించినటువంటి పర్యాటక హోటల్స్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు వరంగల్ నందు కూడా పర్యాటక శాఖ తరుపున ఒక బడ్జెట్ హోటల్‌ను మంజూరు చేయడం జరిగింది. అలాగే భద్రకాళి దేవాలయానికి రూ. 50.00 లక్షలు, పద్మాక్షి దేవాలయానికి రూ. 37.00 లక్షలు, అనంతారం దేవాలయానికి రూ.35.00 లక్షలు, అట్లాగే ఘనాపూర్ దేవాలయాలు, రామప్ప దేవాలయం మరియు లక్నవరం లేక్ బ్యూటిఫికేషన్ వంటి అభివృద్ధి పనులను దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలతో చేపట్టడం జరుగుతోంది. అలాగే నాగార్జున సాగర్‌లో రైట్ సైడ్ వున్నటువంటి ప్రాజెక్టు దగ్గర టూరిజం ప్రాజెక్టుకోసం ఏమైనా భూసేకరణ జరుగుతుందా అని సభ్యులు అడగడం జరిగింది. ఆ విషయానికి సంబంధించి అటు కుడి వైపు గాని, ఎడమ వైపు గాని, గౌరవ ముఖ్యమంత్రిగారి ఇటీవలి సమీక్షలో, అక్కడ ఒక మెగా టూరిజం ప్రాజెక్టు, మరియు ఐ.టి. పార్కు ఏర్పాటు చేసే విధంగా చర్చించడం జరిగింది. అలాగే అక్కడ తాత్కాలికంగా ఎయిర్ స్ట్రిప్ ఒకటి వున్నది కాబట్టి విమానాల

రాకపోకల సౌకర్యార్థం వుండే విధంగా మెగా టూరిజం ప్రాజెక్టును తయారుచేయమని పర్యాటక శాఖను గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించడం జరిగింది. వాటి మీద కూడా కన్సెల్‌టెంట్స్‌ను నియమించడం జరిగింది. నివేదిక కూడా తుదిరూపంలో వుంది. త్వరలోనే నాగార్జున సాగర్‌ను ఈ రాష్ట్రంలోనే అతి పెద్ద మెగా టూరిజం ప్రాజెక్టుగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సార్, పానగల్ గురించి మాట్లాడండి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి: పానగల్ కూడా 35 ప్రాజెక్టుల జాబితాలో వుందండి. ఆ జాబితాను తమ ద్వారా గౌరవ సభ్యులకు పంపడం జరుగుతుంది. ఇక నిధులకు సంబంధించి గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సంబంధించి, వందల కోట్ల రూపాయల ఆదాయం శాఖకు వచ్చిందనేటటువంటి విషయాన్ని గౌరవ సభ్యులు, శ్రీ బి. మోహన్ రెడ్డి గారు వెల్లడించారు. పర్యాటక శాఖ కార్యదర్శి గారు సబ్ కమిటీ సమావేశాల్లో చెప్పినటువంటి విషయం.

ఉ. 10. 30

అలాగే, పానగల్ కూడా ఈ 35 ప్రాజెక్టులలో వుంది. నేను ఆ లిస్టును తమ ద్వారా గౌరవ సభ్యులకు పంపిస్తాను. నిధుల గురించి అడిగారు. ఏ.పి. టూరిజం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ రూ. 100 కోట్లు టర్నోవర్ చేసింది. దాదాపు రూ. 10 కోట్ల ఆదాయం వచ్చిందని మనవి చేస్తున్నాను. అయితే, రూ. 1.5 కోట్లు అనేది ఇప్పుడు జరుగుతున్న బోటింగ్ యూనిట్స్ అప్‌డేట్ చేయడానికి , ఇంకా ఇంప్రూవ్ చేయడానికి నిధులు మాత్రం కేటాయించాం. కొత్తగా ఏర్పాటు చేసే దానికి తప్పనిసరిగా బి.ఓ.టి బేసిస్‌లో పి.పి.పి. మోడ్‌లో కొత్త ప్రాజెక్టులు తీసుకుని, అధిక నిధులతో కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : ఫారెస్టు ఏరియాలో బి.ఓ.టి కట్టడం సాధ్యం అవుతుందా? మీరే ఆలోచించండి. ప్రభుత్వం కడితేనే సాధ్యం అవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : కూర్చోండి. Your suggestions are well received. Have an nterview with the Minister. Briefing is very essential. Kindly have a briefing with the Members also.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : తప్పకుండా మీ సలహాలు పాటిస్తాము. ఏ సభ్యులు అడిగినా కాదనడం లేదు. వారిచ్చిన సూచనలతోనే సమీక్షలు చేస్తున్నాం .

ప్రశ్న నెంబర్: 53 (1499)

**సైన్స్ పరికరాలు – గ్రంథాలయ పుస్తకాల కోసం నిధులు**

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి :

పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. 2007-08 ఆర్థిక సంవత్సరంలో ఉన్నత పాఠశాలల్లో సైన్సు పరికరాలు, గ్రంథాలయ పుస్తకాల నిమిత్తం విడుదల చేసిన పరిమాణం ఎంత;

ఆ. మహబూబునగర్, రంగారెడ్డి, హైదరాబాదు జిల్లాలలో పరికరాలను గ్రంథాలయ పుస్తకాలకు విడుదల చేసిన నిధుల పరిమాణం ఎంత;

ఇ. పాఠశాల వారీగా సైన్సు పరికరాలు, గ్రంథాలయ పుస్తకాల కొనుగోలు వివరాలు ఏమిటి;

ఈ. వాటిని వినియోగించుకోనట్లయితే అందుకు గల కారణాలు ఏమిటి?

గౌ. పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ సి. దామోదర రాజనరసింహ) :

అ. రూ.5.00 కోట్లను విడుదల చేయడమయింది.

ఆ. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు ఒక్కొక్క జిల్లాకు రూ.21,36,955 ల చొప్పున విడుదల చేయడమయింది.

ఇ. జిల్లాల వారీగా విడుదల చేసిన నిధులు, ఖర్చు చేసిన వ్యయం, వినియోగించని నిధులను 1వ అనుబంధంలో తెలియజేయడమయింది.

ఈ. టెండర్లు ఖరారు కాలేదు.

2007-08 సంవత్సరానికి ల్యాబ్ & లైబ్రరీ పథకం కోసం మంజూరైన, వినియోగించిన మొత్తాలను తెలిపే వివరణ

| వరుస సంఖ్య | జిల్లాపేరు | మంజూరైన మొత్తం రూ.లలో | వినియోగించిన మొత్తం రూ.లలో | వర్తించిన పాఠశాలల సంఖ్య | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 21,36,955/- | 21,00,000/- | 21 పాఠశాలలు | |
| 2. | విజయనగరం | 21,36,955/- | 20,80,000/- | 20 పాఠశాలలు | |
| 3. | విశాఖపట్నం | 21,36,955/- | 20,99,979/- | 21 పాఠశాలలు | |
| 4. | తూర్పుగోదావరి | 21,36,955/- | 21,00,230/- | 22 పాఠశాలలు | |
| 5. | పశ్చిమ గోదావరి | 21,36,955/- | 21,35,201/- | 21 పాఠశాలలు | |
| 6. | కృష్ణా | 21,36,955/- | 21,26,260/- | 20 పాఠశాలలు | |
| 7. | గుంటూరు | 21,36,955/- | 20,74,422/- | 21 పాఠశాలలు | |
| 8. | నెల్లూరు | 21,36,955/- | -- | | మొత్తాన్ని డ్రాచేసి వినియోగించలేదు. |
| 9. | ప్రకాశం | 21,36,955/- | 21,36,955/- | 21 పాఠశాలలు | |
| 10. | కడప | 21,36,955/- | 21,31,955/- | 21 పాఠశాలలు | |
| 11. | చిత్తూరు | 21,36,955/- | 20,93,637/- | 21 పాఠశాలలు | |
| 12. | అనంతపురం | 21,36,955/- | 21,27,432/- | 21 పాఠశాలలు | |
| 13. | కర్నూలు | 21,36,955/- | 7,34,492/- | 21 పాఠశాలలు | |
| 14. | వరంగల్లు | 21,36,955/- | 21,28,110/- | 21 పాఠశాలలు | |
| 15. | కరీంనగర్ | 21,36,955/- | 21,36,955/- | 21 పాఠశాలలు | |
| 16. | ఖమ్మం | 21,36,955/- | 18,44,619/- | 21 పాఠశాలలు | |
| 17. | ఆదిలాబాదు | 21,36,990/- | 21,00,000/- | 21 పాఠశాలలు | |
| 18. | రంగారెడ్డి | 21,36,955/- | -- | | కలెక్టరు టెండర్లను ఖరారు చేయనందు వల్ల నిధులను వినియోగించలేదు. |
| 19. | మెదక్ | 29,86,955/- | 29,07,104/- | 29 పాఠశాలలు | |
| 20. | మహబూబ్‌నగర్ | 21,36,955/- | 21,00,133/- | 21 పాఠశాలలు | |
| 21. | నల్గొండ | 21,36,955/- | 21,36,955/- | 21 పాఠశాలలు | |
| 22. | నిజామాబాద్ | 21,36,955/- | 21,06,681/- | 21 పాఠశాలలు | |
| 23. | హైదరాబాదు | 21,36,955/- | 9,86,762/- | 21 పాఠశాలలు | |
| | మొత్తం | 5,00,00,000/- | 4,23,87,882/- | 448 పాఠశాలలు | |

పి. దామోదర రాజనరసింహ,
పాఠశాల విద్యా శాఖ మంత్రి.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు టూకీగా సమాధానం చెప్పినట్లుంది. మేము స్పెసిఫిక్‌గా అడిగాము. రాష్ట్రంలో సుమారు 10,600 ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ 10,600 పాఠశాలలకు సైన్సు పరికరాల కొరకు ఎంత మొత్తం నిధులు విడుదల చేశారు? ఈ సంవత్సరం కొత్తగా సిబిఎస్ఇ సిలబస్ విధానాన్ని ప్రవేశపెట్టాము. నిన్న మంత్రిగారు చెప్పారు. గ్రంథాలయాలను పటిష్టం చేసి, సైన్సు ల్యాబరేటరీస్, లాంగ్వేజ్ లేబరేటరీస్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దానికి అనుగుణంగా లాంగ్వేజ్ క్లబ్స్ కొరకు, లైబ్రరీస్ కొరకు, సైన్సు పరికరాల కొరకు ఎన్ని నిధులు విడుదల చేయడం జరిగింది అని అడగడం జరిగింది. ప్రత్యేకంగా నా నియోజక వర్గం రంగా రెడ్డి, మహబూబ్‌నగర్, హైదరాబాద్ ఈ 3 జిల్లాలలో సైన్సు పరికరాల కోసం అంటే, వారికి ఇష్టం వచ్చిన ట్రేడర్సు దగ్గర కొనుగోలు చేయడం కాదు. కాన్సెప్ట్ వారీగా 8, 9, 10 తరగతులకు పాఠ్యాంశాలకు సంబంధించిన పరికరాలు కొనుగోలు చేశారా? దానికి అనుగుణంగా ఒక్కొక్క జిల్లాలో సైన్సు పరికరాల కొనుగోలు నిమిత్తం ఒక కమిటీ వేయాలి. ఆ కమిటీ ద్వారా ఈ కొనుగోలు జరిగిందా లేదా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు : మంత్రి గారి సమాధానంలో 448 పాఠశాలల్లో ఈ సైన్సు పరికరాలు, పుస్తకాలు కొన్నట్లుంది. మా దృష్టికి వచ్చింది ఏమిటంటే, ఈ ఉన్నత పాఠశాలల్లో ఉపయోగించే పుస్తకాలు విద్యార్థులకు గాని, అక్కడ వుండే టీచర్సుకు గాని ఉపయోగించకుండా, పబ్లిషర్సు వారికి నచ్చిన పుస్తకాలను పెడితే తీసుకున్నట్లు వుంది. అందువల్ల తమ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే, ఈ పుస్తకాల కొనుగోలుకు అనుసరించే పద్ధతి ఏమిటి? పాఠశాలలకు ఉపయోగపడే పుస్తకాలు కొంటున్నారా?

శ్రీ దాచూరి రామి రెడ్డి : సైన్సు పరికరాల కొనుగోలుకు సంబంధించి, రెండు సంవత్సరాల క్రితం ప్రతి మండలానికి రూ. 50 వేలు డిపెప్ వారు నిధులు మంజూరు చేశారు. అది ఎవరు కొనాలి? కలెక్టరు ఆధ్వర్యంలో వుండే కమిటీ కొనాలా? లేక స్టేట్ నుంచి కొనాలా అనే డిస్ప్యూట్‌తో మండలాల్లో ఒక్కొక్క ఎమ్మార్వో వద్ద రూ. 30 వేలు మురిగి పోతున్నాయి. ఇప్పటికి కూడా విధివిధానాలు నిర్ణయం కాలేదు. హెడ్మాష్టర్లను వాళ్ల అవసరాలను బట్టి కొనుక్కోమని ఒక స్టాండర్డ్ రేటు చెప్పినట్లైతే ఆ నిధులు ఖర్చు అవుతాయి. అట్లా కాదని మేమే కొంటాం, మా ఇష్టం వచ్చిన ఏజెన్సీల ద్వారానే కొంటాం అంటే ఈ డబ్బు ఖర్చు కావడం లేదు. ఒక వేళ ఖర్చు అ యినా సరైనది రావడం లేదు.
ఇబ్బంది ఏమిటంటే, ఈ శాఖకు ఇద్దరు మంత్రులు వున్నారు. ఇద్దరూ నిధులు విడుదల చేస్తున్నారు. ఏ మంత్రిని అడిగితే ఏ మంత్రి సమాధానం చెప్పాలనే ఇబ్బంది వుంది. అందువల్ల ఇద్దరూ సమన్వయం చేసుకుని, ఈ విడుదలైన డబ్బును ఎక్కడికక్కడ డీసెంట్రలైజ్ చేసి పర్మిషన్ ఇస్తారా?

శ్రీ చిగురుపాటి వర ప్రసాద్ : అధ్యక్షా, ఈ గ్రంథాలయాలు , సైన్సు పరికరాలకు సంబంధించి స్టాండర్డుగా ప్రతి స్కూలులో మనం ఇచ్చే పరికరాలు, పాఠ్యాంశాల వారీగా ప్రస్తుతం వున్న నిధులతో మనం సంతృప్తి పరచలేము. ఈ విషయంలో మంత్రి గారిని కోరేది , మండలానికి ఒక స్కూలును సెలక్టు చేసుకుని ఒక మాన్యుమెంటల్ లేబరేటరీ , ఏ అంశాన్నీ వదలి పెట్టకుండా అందరూ మెచ్చుకునే విధంగా ఒక ఎస్టాబ్లిష్డ్ ఇనిస్టిట్యూషన్‌లో ఏ విధంగా అయితే వుందో అలాంటి ఒక లేబరేటరీని మండలంలో, హైస్కూలులో ఏర్పాటు చేయగలిగితే ఆ స్కూలుకు అందరూ వచ్చి చూడడానికి అవకాశం వుంటుంది. అలాగే లైబ్రరీస్ కూడా. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి, కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్‌కు సంబంధించిన మెటీరియల్‌తో మండలానికి ఒక ఎక్సెలెంట్ లైబ్రరీని గవర్నమెంట్ హై

స్కూలులో ఏర్పాటు చేస్తే అది బాగా ఉపయోగపడుతుందని మంత్రి గారికి సూచిస్తున్నాను. అ లాంటి ఆలోచన ఏదైనా వుందా? దానికి కూడా మంత్రి గారి నుంచి సమాధానం కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు : అధ్యక్షా, మంత్రి గారి వివరణలో ఆశ్చర్య కరమ్మైనది ఏమిటంటే, 8 జిల్లాలలో మాత్రమే డబ్బు వినియోగించడం జరిగింది. 10 జిల్లాలలో నిధులు డ్రా చేయబడ్డాయి గాని వినియోగించబడలేదు. మిగతా 6 జిల్లాలలో funds not utilised due to tenders not finalised by the Collector . అధ్యక్షా, డబ్బు లేదని పనులు కావడం లేదని అంటే అ ర్థం వుంది. డబ్బు రిలీజ్ చేశాక ఖర్చు పెట్టక పోవడం, కొన్ని చోట్ల డ్రా చేశాక కూడా ఖర్చు పెట్టక పోవడం – చాలా సున్నితమైన పదం వాడాలంటే – అధికారుల నిర్లిప్తతకు ఇది నిదర్శనం. ఇంతకంటే సున్నితమైన పదం తెలుగు భాషలో లేదు. నిర్లక్ష్యం అనకూడదు. నిర్లిప్తతే అనాలి. ఇంకా ఆ శ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మినిస్టరు గారి జిల్లాలో కూడా రూ. 29,07,104 శాంక్షన్ అయి రిలీజ్ అ యితే అసలు వాటిని ఇప్పటి వరకూ ఖర్చు చేయలేదు.

ఉ.10.40

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి జిల్లాలో Amount drawn, but not utilized. 'ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్'ని ఏర్పాటు చేసి, దాని ద్వారా అన్ని పాఠశాలలకు కావాల్సిన ఫర్నీచరు, లైబ్రరీ బుక్స్, సైంటిఫిక్ ఇక్విప్‌మెంట్ వంటి వాటిని అంద జేస్తే బాగుంటుంది. ప్రభుత్వం వెంటనే ఈ సూచనను పరిగణలో తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, పాఠ శాలల్లో సైన్స్ పరికరాలకు, గ్రంథాలయాల్లో పుస్తకాలకు డబ్బు విడుదల చేస్తోంది. గతంలో ఈ డబ్బు విడుదల చేసే వారు కారు. ఈ సైన్స్ పరికరాలు, గ్రంథాలయాలకు సంబంధించిన పుస్తకాల ఎంపిక మరియు కొనుగోలు నిమిత్తం కొంత మంది హెడ్ మాస్టర్స్‌ని, సైన్స్ భోధించే కొంత మంది అధ్యాపకులను ఎంపిక చేసి, వారిచే వీటిని కొనుగోలు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. అవకాశం ఉంటే, కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు సెక్రెటరీని కూడా ఇన్‌వాల్వు చేసి వారి సేవలు కూడా తీసుకొంటే బాగుంటుందని సూచిస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో 'మొబాయిల్ క్లీనిక్స్ 'పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? చెప్పాలి.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, 2007-08వ సంవత్సరానికి గాను కంప్యూటర్ ల్యాబ్స్‌ని ఇచ్చారు. సంతోషం. ప్రతి ఉన్నత పాఠశాల, అప్పర్ ప్రైమరీ పాఠశాలలకు రూ.50లక్షలు ఇచ్చారు. 15 థాంప్సన్ టీవీలు కొను గోలు చేసి ఇచ్చారు. మిగతా 35లక్షలు హెడ్‌మాస్టర్ అకౌంట్‌లోనే ఉన్నాయి. మా విజయనగరం జిల్లాలో సోమా కంపెనీ వార్కి టెండర్ ఇచ్చారు. క్వాలిటీ లేదన్న కంప్లైంట్స్ రావడం వల్ల డబ్బు వినియోగించకుండా అట్టేపెట్టారు. మంత్రి గారు వెంటనే స్పందించి విద్యార్థులకు పనికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. డి.ఇ.ఓ. ఇ.ఆర్. అప్పారావు గారు ఉండగా వంద హై స్కూళ్లలో లైబ్రరీ బుక్స్ కోసం రూ. 20 లక్షలు ఇచ్చారు. ప్రభుత్వం నుండి ఎటువంటి డైరెక్షన్ లేకపోవడం వల్ల అవి అట్లాగే ఉండిపోయాయి. ఈ విషయాన్ని ఎన్నోసార్లు అధికారుల దృ ష్టికి తీసుకువచ్చాము. ఆ 20 లక్షలు హై స్కూల్లో ఉన్న 30 లక్షలు వినియోగంలోకి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, సొమ్ముని డ్రా చేసి మార్చ్ 31, 2008 లోపు ఖర్చు చేయని అధికారులపై మీరు ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలి.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను అడగాల్సిన ప్రశ్నను రంగారావు గారు అడిగారు. నా చిన్నవిన్నపం ఏమంటే, మీరు ప్రతి పర్యాయం గ్రాడ్యుయేట్ నియోజకవర్గ సభ్యులకు, టీచర్స్ నియోజక వర్గ సభ్యులకు మాత్రమే మాట్లాడానికి అవకాశం ఇస్తూ, మాకు మాట్లాడే అవకాశం కల్పించడం లేదు. మేము ఉన్నామని కూడా గమ నించడం లేదు. దయచేసి మాకు మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సింగం బసవపున్నయ్య. అవకాశాలు రాలేదంటారు. మాట్లాడమంటే మాట్లాడరు.

శ్రీ సి దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, 2007-08వ సంవత్సరానికి అలకేట్ చేసిన బడ్జెటు రూ. పది కోట్లు. మొదటి, రెండవ విడత క్రింద రూ5 కోట్లు అన్ని జిల్లాల్లో కేటాయించడం జరిగింది. ఆవరేజ్‌గా రూ.21 లక్షల పై చిలుకు కేటయించడం జరిగింది. సుధాకరరెడ్డి గారు మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన విష యాలు ప్రస్తావించారు. పాఠశాలల్లో ల్యాబ్ పరికరాలు, లైబ్రరీ పుస్తకాలు ఇతరత్రా కొనుగోలు చేయడానికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పర్చేజ్ కమిటి ఉంటుంది. వారే ఈ కొనుగోలు కార్యక్రమాలను నిర్వహిస్తారు. జాప్యం జరుగు తున్న మాట వాస్తవం. అన్ని జిల్లాలకు నిధులు విడుదల చేయడం జరిగింది. కొన్ని జిల్లాల్లో కొనుగోలు కూడా చేయడం జరిగింది. పర్టిక్యులర్‌గా సైన్స్‌కి సంబంధించి, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ పరికరాల అవసరం ఉందో వాటిని హెడ్ మాస్టర్స్ చేత ఐడెంటిఫై చేసి, కొన్ని జిల్లాలో కొనడం జరిగింది. లైబ్రరీ పుస్తకాలు కూడా కొన్నాము. సుధాకర్‌రెడ్డి గారు ల్యాంగ్వేజ్ ల్యాబ్స్ గురించి చెప్పారు. ల్యాంగ్వేజ్ ల్యాబ్స్ భారతదేశంలోనే చాలా తక్కువ స్కూళ్లలో ఉన్నాయి. ల్యాంగ్వేజీ ల్యాబ్స్‌లో సాఫ్ట్‌వేర్ కరికులం ఉండాలి. సి.బి.ఎస్.ఇ., ఎస్.ఎస్.సి. కరికులం ఉండాలి. దానికనుగుణంగా 5,6,7,8 తరగతుల్లో ఇంగ్లీష్ బోధన సుమారు వంద గంటల పాటు, రెండు వందల గంటల పాటు టీచర్స్‌కి, విద్యా ర్థులకు ఉపయోగకరంగా ఉండేట్లు ఈ ల్యాంగ్వేజ్ ల్యాబ్ ఉండాలి. నిన్న ఈ సబ్జక్టుపై సభలో చెప్పాను. The Government in principal has taken a decission to the establish language labs in 6,500 schools. గౌరవ సభ్యులు వరప్రసాద్ గారు మాట్లాడుతూ, , సైన్స్ పరికరాలు గానీ, లైబ్రరీ పుస్తకాలు మొదలైనవి సెంట్రలైజ్డ్ సిస్టం ద్వారా కొనుగోలు చేసే విధంగా బడ్జెట్ పెట్టుకొని, దాన్ని వినియోగించుకొంటే బాగుంటుందని వారు సూచించారు. ప్రతి మండలానికి ఒక స్కూల్, అన్ని రకాల ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్ , గ్రంధాలయాలు ఇవన్నీ ఉంటే ఆ పాఠశాలలు పరిపూర్ణత చెందాలని చెప్పారు. వారి సూచనను ప్రభుత్వం పరిశీలనలో తీసుకొంటుంది. మొబైల్ ల్యాబ్ గురించి చుక్కా రామయ్య గారు చెప్పారు. ఆ ఆలోచన ప్రభుత్వానికి లేదు. రంగారావు గారు సెంట్ర లైజ్డ్ పర్చేజీ గురించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. Already it has been established.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్య క్షా, జాయింట్ కలెక్టర్స్ ద్వారా కొనుగోళ్లు, చేస్తున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో జాయింట్ కలెక్టర్ సొమ్ము ఖర్చు చేస్తామంటే, మేము గైడ్ లైన్స్ ఇస్తామని రెండు నెలల క్రితం ఫైల్ తెప్పించుకొ న్నారు. మీరు పర్మిషన్ ఇవ్వరు. వారిని కొననివ్వరు. డబ్బు మురిగిపోతోంది.

శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ : అధ్యక్షా, రామిరెడ్డి గార్కి అన్ని విషయాలు తెలుసు. రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయికి నిధులు మంజూరు చేసి పంపిస్తే, ఆ పర్చేజింగ్ అథారిటీకి సంబంధించిన ఛైర్మన్ జాయింట్ కలెక్టర్ ఉంటారు. ఏ శాఖకు సంబంధించైనా ఆ పరికరాలు కొనుగోలు చేయడానికి పర్చేజ్ కమిటికి జాయింట్ కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు. ఎక్కడైనా జాప్యం జరిగితే జరిగి ఉండవచ్చు. మేము మళ్లీ జాయింట్ కలెక్టర్స్‌కి తగు ఆదేశాలు జారి చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం సైన్స్ ఇక్విప్‌మెంట్ గ్రంథాలయలకు రూ.15 కోట్లు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి :అధ్యక్షా, రంగారెడ్డి జిల్లాలో పదవ తరగతి వారికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ పాఠాలు తయారు చేశారు. దీని కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. వీటిని ఇంత వరకు వినియోగించ లేదు. వినియోగించే ప్రతిపాదన ఏదైనా ఉందా. దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.50

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, ఈ పవర్ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన సంపూర్ణ సమాచారం నా వద్ద లేదు. ఆ సమాచారం సేకరించి గౌరవ సభ్యులకు అందజేస్తానని తమ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

**కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకంలో అవకతవకలు**

ప్రశ్న నెం . **54 . (1500)**

శ్రీ బి. కమలాకర రావు

గౌరవ నీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకంలో అవకతవకలు జరిగాయని నిఘా అమలు శాఖ ప్రభుత్వానికి సమర్పించిన వారి నివేదికలో తెలియజేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఇ) ఇంజనీర్లపై చర్య తీసుకుని, కాంట్రాక్టరు నుండి రూ. 4.7 కోట్ల మొత్తాన్ని రాబట్టవలసిందిగా కూడా వారు సిఫార్సు చేసిన విషయం ఇవాస్తవమేనా?

ఈ) అయితే, ప్రభుత్వం దానిపై తీసుకొన్న చర్య ఏమిటి?

భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

అ) అవునండీ.

ఆ) నిఘా అమలు శాఖ కనుగొనిన అంశాలు ఈ కింది విధంగా వున్నాయి.

1) నేలల తప్పుడు వర్గీకరణ, అధికంగా చెల్లింపుల విడుదల ఆరోపణ నిరూపించడమయింది.
2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( శ్రీ రంగా రెడ్డి) బదిలీ అయిన ఒక నెల తరువాత చెల్లింపుల విడుదల చేయడమయింది అనే ఆరోపణలు, సాక్ష్యం లేనందున నిరూపణ కాలేదు.
3) పని చేయకుండా గ్రౌటింగ్ కోసం రూ. 2 కోట్ల మొత్తాన్ని చెల్లించినట్లు వచ్చిన ఆరోపణ నిరూపణ కాలేదు.
4) సూపరింటెండెంటు ఇంజనీర్ స్థాయిలో నిర్మాణం, నాణ్యత నియంత్రణ ఇంజనీర్లు ఉమ్మడి తనిఖీని చేపట్టినప్పటికీ, నేలల వర్గీకరణ వాస్తవాన్ని బట్టి చేయలేదు. కనబడుతున్న పరిశీలనల ద్వారా హెచ్చు తగ్గులు/ వ్యత్యాసాల కోసం అనుమతించిన తర్వాత కూడా రాతి వర్గీకరణ తప్పుడుదిగా వుంది.

5) కాంట్రాక్టర్లకు అధికంగా చెల్లించిన మొత్తాలను వారి తుది బిల్లుల నుండి లేదా నిఘా అమలు శాఖ విచారణ సందర్భంగా నిలిపి వేయడమయిందని నివేదించిన డిపాజిట్‌ల నుండి రాబట్టాలి.

ఇ) అవునండీ. నేలలు/రాతి తప్పుడు వర్గీకరణకు బాధ్యులయిన అధికారులపై సముచిత చర్యను తీసుకోవడానికి నిఘా శాఖ సిఫార్సు చేసింది. అంతేకాకుండా కాంట్రాక్టరు తుది బిల్లుల నుండి/ నిఘా అమలు శాఖ విచారణ సందర్భంగా నిలిపి వేయడమయిందని నివేదించిన డిపాజిట్లు నుండి రూ. 4.0 కోట్ల మొత్తాన్ని రాబట్టడానికి కూడా సిఫారసు చేసింది.

ఈ) నిఘా, అమలు శాఖ నివేదికను పరిశీలించిన తర్వాత ప్రభుత్వం, నిఘా అమలు శాఖ నివేదిక వాస్తవాలను పరిశీలించడానికి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. వారి నివేదికను 2008, సెప్టెంబరు నాటికి సమర్పిస్తుంది. నివేదిక అందిన తర్వాత, అవసరమయిన చర్యను తీసుకోవడమవుతుంది.

SRI B KAMALAKER RAO: Sir, is it a fact that the contract was awarded in a hurry just before the elections and is it also a fact that the Contract was awarded to different contractors not on EPC basis but on pick and choose basis? Sir, Whether it is a fact that the contract was awarded without proper soil testing with the result the hard rock formation beneath the surface was not identified and the Contractor had conveniently took advantage of it ? Sir, through you, I would request the Minister to kindly clarify these points.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ పనులు 2003 డిసెంబరు కంటే ముందు కంట్రాక్టర్సుకు అప్పగించడం జరిగింది. ఇది ఇపిసి పద్ధతిలో కాకుండా, సాధారణంగా అప్పటివరకూ అమలులో వున్న పద్ధతుల ద్వారా ఆమోదించడం జరిగింది. ఇందులో క్లాసిఫికేషన్సు వున్నప్పటికీ, వాటికి వ్యతిరేకంగా డబ్బు చెల్లించారనే ఆరోపణ, పత్రికలలో వచ్చిన వార్త ఆధారంగా ప్రభుత్వం వెంటనే విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ శాఖను పరిశీలించమని కోరడం జరిగింది. ఇది గత నాలుగు సంవత్సరాలుగా శ్రీశైలంలో అప్‌స్ట్రీంలో నీళ్లు వుండటం వల్ల, అప్రోచ్ ఛానెల్‌లో నీళ్లు వుండటం వల్ల పరిశీలనకు చాలా సమయం పట్టింది. 2007 వ సంవత్సరంలో మధ్యలో పరిశీలన పూర్తి అయి, తేది 26-1-2008 న నిఘా శాఖ నివేదిక అందజేసింది. దీని ఆధారంగా అప్పటి వరకూ పేమెంట్ కాకుండా వున్న నిధులను కూడా స్థంభింపజేసింది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఏ ఒక్క పేమెంటూ

చేయబడలేదు. సుమారు రూ. 13 కోట్లు ప్రభుత్వం వద్ద వున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది కాకుండా నిఘా శాఖ ఇచ్చిన నివేదికలో కొన్ని అభ్యంతరాలున్నాయనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని మరో కమిటీని వేయడం జరిగింది. ఎందుకంటే నిఘా శాఖ నేషనల్ జియోగ్రాఫికల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూషన్ వారిచేత మాత్రమే క్లాసిఫికేషన్ చేయించింది. జియోగ్రాఫికల్ రీసర్చ్ వారి క్లాసిఫికేషన్ మరియు ఇంజినీరింగ్ వారి క్లాసిఫికేషన్ రెండూ భిన్నంగా వుంటాయి కాబట్టి, ఇంజినీరింగ్ క్లాసిఫికేషన్ ప్రకారం ఎస్టిమేట్స్ వుంటాయి కాబట్టి దానిని పరిశీలనకు తీసుకోవాలనే అంశం ప్రస్తావనకు రావడంతో, ఈ మూడు కమిటీలను వేయడం జరిగింది. ఈ నెల చివరిలోగా దాని రిపోర్టు రావడం జరుగుతుంది. ఆ రిపోర్టు రాగానే దానికి కారణమైన, బాధ్యులపైన చర్యలతోబాటు, ఇప్పటి వరకూ నిలిపి వేసిన డబ్బు చెల్లింపులకు కూడా తుది రూపం తీసుకురావడం జరుగుతుంది.

SRI B KAMALKER RAO : Sir, the excess amount shall be recovered from the respective contractors. Their deposit with the Department should be withheld. I came to know that they have been returned. Though you, I request the Minister to kindly clarify this point.

SRI PONNALA LAXMAIAH : Sir, let me clarify the point. Number one, Rs. 13.00 crores deposits, as of date are with the Government, out of which Rs.2.50 crores deposits were made at the time of agreement and on every payment 10% had been withheld by the Government, which accounts Rs.3.25 crores. As of now, the total deposit with the Government was Rs.13.00 croes and this payment will only be made after the Expert Committee gives its report.

**అనంతపురం జిల్లాలో సైన్స్ సిటీ స్థాపన**

ప్రశ్న నెంబర్ 55 (1735)

సర్వశ్రీ

పల్లె రఘునాధ రెడ్డి,

వెంకట శివా రెడ్డి ముండ్ల :

గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లాలోని ఓబుల దేవర చెరువు, మడుగూరు మండలాలలో సైన్సు సిటీని నెలకొల్పడం కోసం ప్రభుత్వం , జూరంగ్ ఇంటర్నేషనల్ కంపెనీతో ఒక ఒప్పందం కుదుర్చుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) సైన్సు సిటీని నెలకొల్పడంలో జరుగుతున్న జాప్యానికి గల కారణాలు ఏమిటి?

భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీమతి జె. గీతా రెడ్డి )

అ) అవునండీ.

ఆ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము)

ఇ) ప్రాజెక్టు అమలుపై గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పి ఐ ఎల్ ) పెండింగులో ఉన్న కారణంగా ప్రాజెక్టు అమలులో జాప్యం జరుగుతున్నది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో ఓడిసి , ముడుగూరు మండలాలలో65 వేల ఎకరాలలో రూ. లక్షా పది వేలు కోట్లు పెట్టుబడి పెడతామని అక్కడ సైన్సు సిటీని ఏర్పాటు చేస్తాము, 25 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఓడిసి కన్సార్టియం మరియు ప్రభుత్వం గత సంవత్సరం జనవరి 25 వ తేదీన ఒక ఒప్పందం చేసి, ఆర్భాటంగా ప్రకటనలు చేసింది. మంచి సైన్సు సిటీ వస్తుందని ప్రజలు కూడా చాలా సంతోషపడ్డారు. తమ కష్టాలు తీరుతాయని ప్రజలు ఆశల పల్లకిలో ఊరేగారు. ఇది జరిగి ఇన్నాళ్లు అయినా, అది ఒక్క అంగుళం కూడా ముందుకు కదలలేదు. చాలా మంది రైతులు అక్కడ చుట్టు పక్కల భూమి కొని ఇప్పుడి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారు. ఇప్పుడు తమరి ద్వారా నేను మంత్రి గారిని అడిగేది ఏమిటి అంటే, ఈ ఓడిసి సెన్సు సిటీని ఏర్పాటు చేస్తారా? లేదా? ఎందుకంటే వార్తా పత్రికలకథనాలలో చేతులెత్తేసి నారని చెప్పారు.

రెండవ విషయం ఈ ఓడిసి సైన్సు కన్సార్టెమ్‌కు ప్రభుత్వానికి మధ్యలో ఎమ్ఓయు జరిగింది. అందులో వున్న ముఖ్యాంశాలేమిటి? వాటిని దాచిపెట్టవలసిన అవసరం ఏముంది? ఆ ప్రతిని సభా సమక్షంలో ఉంచుతారా?

అంతేకాదు, ఈ ఎపిఐఐసి భూ సేకరణ జరుపుతున్నది. ఈ మధ్య పత్రికలలో సోలార్ సిటీ అని, ఎడ్యుకేషన్ సిటీ అని వస్తున్నది. ఈ విషయమై ప్రజలలో చాలా సందిగ్ధత వుంది. అదేమంటే, ఈ భూ సేకరణ సైన్సు సిటీ కొరకు చేస్తున్నారా? లేక దేనికోసం చేస్తున్నారని. ఈ భూ సేకరణలో కొన్ని తారతమ్యాలున్నాయి. అందులో కొన్ని మెట్ట భూములు, కొన్ని తరి భూములు, కొన్ని పట్టా ల్యాండ్సు. వీటికి ఏవిధంగా ఇస్తున్నారు? డికేటి ల్యాండ్సుకు ఏ విధంగా ఇస్తున్నారు? గతంలో వారు రూ. లక్షా 50 వేలు ఇస్తామని ప్రామిస్ చేశారు. ఇది 50 లక్షల మంది జీవన్మరణ సమస్య అధ్యక్షా.

అంతేకాదు సహకార ఋణాలు గాని, వాణిజ్య బ్యాంకుల ఋణాలు గాని ఆ కంపెనీలే భరిస్తాయని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకూ దానిని ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. అంతేగాకుండా ఈ ప్రభుత్వానికి బ్రహ్మణి స్టీల్సు మీద గాని, రఘురాం సిమెంటు మీద గాని వారికి , వాటి నిర్మాణం మీద వున్న శ్రద్ధాసక్తులలో వెయ్యోవంతు కూడా ఈ సైన్సు సిటీ మీద లేకపోవడానికి కారణం ఏమిటి? మంత్రి గారు పబ్లిక్‌లో ఇంట్రెస్టస లేకపోవడమే ఈ జాప్యానికి గల కారణం అని చెప్పారు. అవన్నీ కుంటి సాకులు అధ్యక్షా. ప్రభుత్వం దీనిని ప్రారంభించడంలో జాప్యానికి గల కారణాలేమిటి అంటే ప్రభుత్వంలో వుండే కొంత మంది ముఖ్యమైన నేతలు ఆకంపెనీ మీద భారీగా పారితోషికాలు డిమాండు చేయడం మూలంగానే ఇది లేటు అవుతున్నదని ప్రజలలో అనుమానం వుంది. ఈ అనుమానాన్ని ఖచ్చితంగా మంత్రి గారు నివృత్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

ఉ. 11.00 & 11.10 A.M.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు అనుభవం వున్న వాళ్లు. ఈ క్వొశ్చన్‌కు ఇంత సోది చెబితే ఎలా?

డా. జె. గీతారెడ్డి ః అధ్యక్షా, ఈ సైన్స్ సిటీ గురించి రఘునాథ రెడ్డి గారు పెద్ద పేపర్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. మేము కష్టపడి సైన్స్ సిటీని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాను. పేపర్ కటింగ్ నాదగ్గర వుంది. ఆయనే తెచ్చినప్పుడు ఇంక మేము చేసింది ఏముంది అధ్యక్షా.

( అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి ః నేను రాజీనామా చేయడానికి సిద్ధముగా వున్నాను. ఆ పేపరు తెచ్చే వుంది. నేను అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు.

MR.CHAIRMAN: Minister for Major Industries.

డా.జె. గీతారెడ్డి ః సర్, ఆయన అనంతపురం జిల్లా వాస్తవ్యుడు కాబట్టి ఆయన ఆవేదనను నేను అర్థం చేసుకోవచ్చు. అయితే వారు చాలా చాలా ప్రశ్నలు సంధించారు. కంప్లీట్ చేస్తారా, లేదా? అని. ఎందుకు చేయము? తప్పకుండా కంప్లీట్ చేస్తాము. కంప్లీట్ చేయాలనే చిత్తశుద్ధితో మా ప్రభుత్వం డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో వుంది. సైన్స్ సిటీకి ఏలాంటి ఢోకా లేదు. ఎలాంటి అపోహలకు నేను తావు ఇవ్వడం లేదని, ఆ అవసరం కూడా లేదని సభ్యులకు మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను. మొన్ననే, నిన్న ఫస్ట్ సెప్టెంబరుకు మాకు ODC సైన్స్ సిటీ వాళ్లు .Cris Baker Vice President Co-operative Society నుండి లెటర్ కూడా వచ్చింది. నేను ఫుల్ లెటర్ కూడా వాళ్లకు కావాలంటే నేను పంపిస్తాను. కానీ The Most important lines నేను చదువుతాను. The consortium is committed to the project and as soon as the public interest litigation is dismissed, the project will be implemented smoothly. I think this will answer all your questions. మీ ప్రశ్నలకు అన్ని జవాబులు ఈ రెండు సెంటెన్స్‌లలోనే వున్నాయి. మీకు కావలసి వస్తే నేను పంపుతాను. నేను ఫినిష్ చేయలేదు, కూర్చోండి. మీరు ఎన్ని ప్రశ్నలు వేశారు? జవాబులు కూడా చెప్పాలి నేను. Details of MOU చాలా డీటైయిల్స్ మేము ఆల్‌రెడీ మీకు పంపించాను. MOUలో వుంటుంది ఏమిటంటే This is all open, there is nothing secret in MOU. So, MOU details ఇంకా మీకు కావలసి వస్తే Please come and approach the office, we will certainly do it. . APIIC ఎందుకు ఎక్వైర్ చేస్తున్నది? బ్యాక్‌వర్డ్ జిల్లా అనంతపురమని మీరు ఒప్పుకుంటారు. నేను ఎన్నిసార్లు వచ్చానో మీకు తెలుసు. నేను ఒప్పుకుంటాను. ఆ వెనుకబడ్డ జిల్లాకు ముఖ్యమంత్రి గారు ఎంతో ఆలోచించి, ఎవరెవరినో తీసుకువచ్చి అక్కడ అభివృద్ధి చేద్దామని వాళ్లను తీసుకువస్తే, వాళ్లను ఆహ్వానించి, వాళ్లను భయభ్రాంతులు చేయకుండా చూసుకొనే బాధ్యత మా పైననే కాదు, మీ పైన కూడా వుంది. మరి అలాంటప్పుడు వాళ్లకు అక్కడకు వచ్చిన తరువాత మల్టిపుల్ ల్యాండ్ ఓనర్‌షిప్స్ వస్తున్నాయి. వాళ్లు ప్రయత్నం చేశారు. వాళ్ల ప్రయత్నాన్ని మనం తప్పుపట్టలేము. ప్రయత్నం చేస్తే . Its a Foreign consortium . మన వాళ్ల ఇష్యూస్ వాళ్లకు అంత క్లియర్‌గా తెలియదు. They are not used to our ways of thinking. Our issues are here. So, వాళ్లకి ఒక్కొక్క దగ్గర మల్టిపుల్ ఓనర్‌షిప్స్ సమస్యలు వచ్చి, ఎవరికి ఎక్స్‌గ్రేసియో ఇచ్చేది, ఎవరికి ఏమి చేసేది అనేది అర్థం కాకుండా వుంది, కాబట్టి వాళ్లు ఆల్‌రెడి 10 కోట్ల రూపాయలు డిపాజిట్ చేశారు. సో, మీ ద్వారా శాసన సభ్యులకు నేను తెలియజేస్తున్నాను పల్లె రఘునాథ రెడ్డి గారికి, అందరికీ. దీనిపైన వాళ్లకు చిత్తశుద్ధి వుంది, కమిట్‌మెంట్ వుంది. కాబట్టి వాళ్లు పది కోట్ల రూపాయలు డిపాజిట్ చేస్తే APIICకి, APIIC పది కోట్ల రూపాయలను రెండు విడతలుగా కలెక్టరు దగ్గర వుంచడం జరిగింది. కానీ ఈ డిఫికల్టీస్ వస్తున్నాయి కాబట్టి వాళ్లు ఈ డిఫికల్టీస్‌ను ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ........... Please, let me finish.

( అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : పది కోట్లు మాత్రమే కట్టారు, దగ్గరకు రాలేదు.

డా.జె. గీతారెడ్డి : మధ్యలో వస్తే మీకు ఆన్సర్స్ రావండీ. మీరు వేసిన ప్రశ్నలకు నేను జవాబులు చెప్పినాక, మీరు ప్రశ్నలు వేయండి. If the Chairman allows, తప్పకుండా చేద్దాము, దాపరికం ఏమీ లేదు. ఈ ప్రభుత్వంలో రాజశేఖర రెడ్డి గారు ధైర్యంగా అన్నిటికీ ముందుకు వెళతారు, అన్నీ సాధిస్తారు. So, don't worry, whatever we say, we will keep it up. . అక్కడి వాళ్లను రెండు,మూడు సార్లు మీటింగ్‌కు పిలిస్తే వాళ్లు, ఆస్ట్రేలియా నుండి వచ్చినటువంటి Consortium వాళ్లు ఏమనడం జరిగిందంటే ఈ సమస్యలు మాకు వస్తున్నాయి, ఈ ప్రాంతానికి మేము కొత్తవాళ్లం కాబట్టి మీయొక్క గవర్నమెంటు ద్వారానే ఒక నోడల్ ఏజెన్సీని మీరు ప్రకటించి, వాళ్ల ద్వారా చేయించండి అని. నోడల్ ఏజెన్సీగా APIICని ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. APIIC ఇప్పుడు మొదలుపెట్టింది. మొదలుపెట్టి ప్రక్రియ కూడా జరుగుతా వుంది.

( అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : లక్షా పది వేల కోట్లు ఎక్కడ? పది కోట్లు ఎక్కడ?

డా.జె. గీతారెడ్డి : వాళ్లకసలు కావాలని వుందా, లేదండీ? ప్రాజెక్టు వద్దా?

( అంతరాయం )

MR. CHAIRMAN : Let the Minister complete it,

డా.జె. గీతారెడ్డి : ప్రాజెక్టు వద్దా మీకు? ప్రాజెక్టు కావాలంటే కొంచెం మీరు సహకరించండి. ప్రాజెక్టు కావాలంటారు, ఎందుకు వస్తలేదు అంటారు. జవాబుకు అటొక కాలు, ఇటొక కాలు పెడతారు మీరు. కావాలంటారు, మళ్లీ అడ్డుకుంటారు మీరే. ఏమిటిదంతా? ఇలాంటి పరిస్థితులను చూసే వాళ్లు కొంచెం జంకుతున్నారు. నిజంగానే. ఎవరైనా bits ఇస్తారు గానీ, టోటల్‌గా ఎందుకు ఇస్తారు? So, ఇప్పుడు Requisition on Alienation of land was filed on 1st of February, 2008 and also Requisition on Patta land was filed on 3rd of March, 2008. ఈ విలేజెస్ పేర్లు అన్నీ మీకు బాగా తెలుసు. తుమ్మల గ్రామం వుంది, దళిమివారి పల్లె వుంది, పులికుంటల పల్లె వుంది, కరిమిరెడ్డి పల్లె వుంది, లచ్చిపల్లె వుంది. ఇవన్నీ పల్లెలు ఇచ్చి వున్నారు. ఆ తరువాత మేము ఏమి చేశామంటే మాకు We have started the process of the DKT and assigned lands. ఆ ప్రాసెస్ స్టార్ట్ అయిపోయి, ఇంతవరకు మేము ఈ షార్ట్ టైంలోనే 230 ఎకరాలు తీసుకోగలిగాము. వారికి ఎక్స్‌గ్రేసియా అమౌంట్ డ్రై ల్యాండ్‌కి ఎకరాకు 1.25 లక్షల రూపాయలు, వెట్ ల్యాండ్‌కు 1.50 లక్షలు. సో, వెట్ ల్యాండ్‌కు వేరే, డ్రై ల్యాండ్‌కు వేరే ఇస్తూ ఇంతవరకూ మేము ఎక్స్‌గ్రేసియా క్రింద 236 ఎకరాలకు 295 కోట్ల రూపాయలు అంటే 2.95 కోట్లు ఆల్‌రెడీ మేము వాళ్లకు ఇవ్వడం జరిగింది. అడిషనల్ 40 కోట్లు ఈ PIL వుంది కాబట్టి వాళ్లకు ఇంకా మరో 50 కోట్ల రూపాయలు ఇవ్వవలసి వుంది. 40 కోట్లు ఇవ్వవలసి వుంది ఈ PIL క్రింద. వాళ్లు కొంచెం జంకుతున్నారు. వాళ్లకు చిత్తశుద్ధి వుందా, లేదా అనే దాని గురించి మీకు కూడా బాగా తెలుసు. ఎందుకంటే అక్కడ కదిరిలో ఆఫీసు తెరిచారు. అక్కడ PROను ఎంప్లాయి చేశారు. కేసు డిస్మిస్ అవగానే ఫండ్స్ కూడా మీకు పంపిస్తామని అధికారులకు లెటర్ కూడా పంపించారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : ఆఫీసులో ఎవరూ లేరు.

( అంతరాయం )

డా.జె. గీతారెడ్డి : 20 మంది ఎంప్లాయిస్ వున్నారు అక్కడ. కదిరికి వెళ్లి చూడండి మీరు.

MR. CHAIRMAN : He is disturbing the Minister, not to answer.
నువ్వు మాట్లాడుతున్నావు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : ఒక్కరు కూడా అక్కడ లేరు. ఓపెన్ చేసి వెళ్లిపోయారు. ప్రాబ్లంగా వుంది సార్ అక్కడ.

మిస్టర్ ఛైర్మన్ : ఏం ప్రాబ్లమయ్యా?

( అంతరాయం )

నువ్వు ప్రాబ్లమయ్యావు అందరికీ, కూర్చోండి. గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు, కొంచెమైనా లేదా మీకు? వారు మాట్లాడడం కంప్లీట్ కాలేదు. ఏమిటిది? Please take your seat.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : మాకు అవకాశం ఇవ్వండి.

MR.CHAIRMAN.: No supplementary.

డా. జె. గీతారెడ్డి : వాళ్లకసలు ప్రాజెక్టు మీద ఇంట్రెస్ట్ లేదు, గొడవ పడాలని వుంది.

MR. CHAIRMAN :Please take your seat. ఇప్పుడు Head-ache అయిపోయింది నీతోటి. మినిస్టరు గారు చెబుతున్నారు, ఇదేమిటి, ఏమి నేర్చుకున్నావు నువ్వు?

డా.జె. గీతారెడ్డి : నో, తప్పనిసరిగా వాళ్లకు ఇంట్రెస్ట్ వుంది. నిన్న ఫస్ట్‌న వచ్చిన లెటరే దీనికి నిదర్శనం సార్. అంతకంటే మేము ఏమి చెప్పాలి. ప్రాజెక్టు వస్తుందా అని అంటారు. వస్తుందంటే మళ్లీ దాని గురించి పది ప్రశ్నలు అడుగుతారు. ఏమి జవాబు చెప్పాలి నేను. వస్తుందంటే కూడా శాటిస్‌ఫ్యాక్షన్ లేదు మీకు.

( అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరు గారు మాట్లాడుతున్నారు. మధ్యలో లేచి ఏమిటిది? ఇది నా ఛాంబర్ అనుకున్నావా? హౌస్ అనుకున్నావా? Please take your seat. సభా మర్యాద కూడా లేదా మీకు.

( అంతరాయం )

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : మినిస్టరు గారు అసత్యాలు మాట్లాడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఏమి అసత్యాలు? మధ్యన లేచి నువ్వు మాట్లాడుతున్నావు.

DR.J. GEETHA REDDY : I strongly protest Sir. అసత్యాలు అనేవి విత్‌డ్రా చేసుకోమనండి. ఎక్కడ చేశాము అసత్యం ?

( అంతరాయం )

డా.జె. గీతారెడ్డి : అక్కడి భూమి రఘునాథరెడ్డి గారికి బాగా తెలుసు.

మిస్టర్ ఛైర్మన్ : కొంచెం కోఆపరేట్ చేస్తే మనం ఎజెండా పూర్తి చేసుకోవచ్చు. మినిస్టరు గారు మాట్లాడుతున్నారు. ఇంకా ఏమిటి? నువ్వు మాట్లాడు.

డా.జె. గీతారెడ్డి : మినిష్టర్లకు జవాబుదారీతనం వుంటుంది. వున్నటువంటి విషయాలనే మీ దగ్గర మాట్లాడుతాము, అవి లేనివి మేము మాట్లాడము. నోటికి ఏదొస్తే అది ఇష్టం వచ్చినట్లు మాట్లాడము. మాకు బాధ్యత వుంది. ఫైల్స్ అన్నీ దగ్గర పెట్టుకొని మాట్లాడుతాము. ఇప్పుడు అక్కడ వున్న భూమి ఎంత వెల వుందో ఆయనకు తెలీదా? అనంతపురం జిల్లాలోని ఎకరం భూమి ఇరవై వేల రూపాయలు కూడా లేకుండా వుంది ఇప్పుడు రెండూ, రెండున్నర లక్షలు వుంది. మనం తెచ్చామంటే ఎలా జరిగింది సార్. రాజశేఖర రెడ్డి గారు కష్టపడి ఒక ప్రాజెక్టు తెస్తున్నారనే కదా. ప్రాజెక్టు వద్దా సార్ వాళ్లకు ?

( అంతరాయం )

సార్, MOU డీటయిల్స్ అడుగుతున్నారు. MOU డీటయిల్స్ కావలసి వస్తే నేను అన్నీ ఇస్తాను. It is not possible to give the whole details here. ఈ MOUలో 10 ఇయర్స్ ప్రాజెక్టు టైం ఇచ్చాము వాళ్లకు. Because it is the creation of the whole city. ఇది టోటల్‌గా ఒక సిటీని మనం క్రియేట్ చేస్తున్నాము. ఇక్కడ ఇళ్లు వుంటాయి, హోటల్స్ వుంటాయి, పార్కులు, స్కూల్స్ వుంటాయి, ట్రాన్స్‌పోర్టేషన్ వుంటుంది, సీవరేజ్ వుంటుంది, గార్డెన్స్ వుంటాయి. ప్రతి ఒక్కటీ ఇందులో వుంటుంది. వాళ్లకు 10 ఇయర్స్ ప్రాజెక్టు టైం ఇచ్చాము. 10 ఇయర్స్ తరువాత కూడా again రిక్వైర్డ్ టైం కూడా ఇస్తామని క్లాజ్ పెట్టుకున్నాము 10 ఇయర్స్ ప్రాజెక్టులో. outside foreign company అది. మన దగ్గర వున్నటువంటి సమస్యలతో కొంచెం జంకుతున్నారు. అయినా ఇది కాగానే మేము మళ్లీ 40 కోట్లు పంపిస్తామని వాళ్లు చెబుతూ వుండగా. We are committed to this project అని మళ్లీ, మళ్లీ నేను చదవవలసిన అవసరం వుంది సార్ ఇక్కడ. Becuase, the Member is not willing to accept, the consortium is committed to the Project and as soon as the public interest litigation is dismissed, the project will be implemented smoothly.

MR.CHAIRMAN: Next question.

( అంతరాయం )

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీమతి గీతా రెడ్డి గారు చాలా విపులీకరించి ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి అనంతపురం ప్రాజెక్టు గురించి చెప్పడం జరిగింది. ఇవాళ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పి గౌరవ రఘునాథరెడ్డి గారు మాట్లాడడం సమంజసం కాదు. ఇవాళ ఏ ప్రాజెక్టు అయినా సరే ఒక ప్రాంతములో రావాలంటే దానికి చాలా మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేయవలసిన అవసరముంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన జిల్లాలో వర్షాభావ పరిస్థితులు వుండి, కరువు ప్రాంతంగా వున్నటువంటి ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి వేరొకరకమైనటువంటి పరిశ్రమల స్థాపన ద్వారానే అభివృద్ధి చేయాలి. కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరులో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ విమానాశ్రయం మన

ఆంధ్రప్రదేశ్‌కు దగ్గరగా రావడంతో, అనంతపురం జిల్లా బోర్డర్‌లో రావడంతో పరిశ్రమల స్థాపన ఎక్కువగా వుంటుందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు అక్కడ ఏర్పాటు చేసే దానికి అవసరమైన మౌలికసదుపాయాలైన నీటి ప్రాధాన్యతను గుర్తించి సోమశిల రిజర్వాయరు నుండి రెండు టియంసిల నీటిని అనంతపురం జిల్లాకు తరలించడానికి ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం నుండి నిర్ణయం తీసుకొని ఆదేశాలు ఇస్తే, మరి ఇవాళ గౌరవ ప్రతిపక్షంలో వున్నటువంటి రఘునాథరెడ్డి గారికి సంబంధించినటువంటి పార్టీ నాయకులు నెల్లూరు జిల్లాలో ఉద్యమం చేస్తున్నారు. ఆ జిల్లాకు నీళ్లు ఎలా తీసుకువెళతారు అనే మాట మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని చెప్పడం అంటే రెండు నాల్కల ధోరణికి అద్దం పడుతుంది అని చెప్పి నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఇవాళ ఈ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి, అనంత పురం జిల్లా అభివృద్ధికి కట్టుబడి వుందని చెప్పడానికి ఇది నిదర్శనమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈ రెండు నాల్కల ధోరణి వీడకుండా రఘునాథ రెడ్డి గారు మాట్లాడడం సరైంది కాదని చెప్పి తమ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను.

( అంతరాయం )

డా. జె. గీతారెడ్డి : నేను అసలు క్వొశ్చన్స్‌కు ఆన్సర్ ఇవ్వలేదు, ఆయనే అన్నారు సార్.

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వేరే మంత్రులు interfere అయ్యి, దీనిని రప్చర్ చేసి ఈ విధంగా మాట్లాడడానికి, సభ్యుడి తాలూకా పార్టీ నాయకులు, వారి గురించి చర్చించే అవసరం ఏమిటి? అవకాశం ఇస్తే మేమూ మాట్లాడతాము ఆ నాయకుల గురించి. క్వొశ్చన్ అవర్ వచ్చినప్పుడు ఆన్సర్స్ ఇవ్వాలి. దానికి అంతవరకే పరిమితమయితే బాగుంటుందని మంత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. జె. గీతారెడ్డి : One second sir, this is very important .ఆయన ఏమన్నారు సార్. అదెట్లా సార్? ఇలాంటి ఎలిగేషన్స్ చేయడం మంచిదా సార్. Base less allegations మేము ఏం తక్కువ చేశాము సార్. ఒడిస్సి సైన్స్ సిటీకి ముఖ్యమంత్రి గారి లెవల్‌లో మీటింగు పెట్టి, బ్రాహ్మణి మీటింగు పెట్టలేదు, రఘురాం సిమెంట్స్ మీటింగు పెట్టలేదు కానీ నీళ్ల గురించి మీటింగు పెట్టి ఆస్ట్రేలియా నుండి రప్పించుకొని ఇప్పుడు మేము APIICతో మేము ల్యాండ్ ఎక్వైర్ చేస్తూ వుంటే మరి ఇంట్రస్ట్ లేదా సార్ ముఖ్యమంత్రి గారికి? ఎవరికి చిత్తశుద్ధి వుందో చూపిస్తున్నాం సార్. ఇది కాకుండా ఇంకొక అలిగేషన్. పారితోషికాలు అడిగితే ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని. ఇలాంటి baseless allegations మా గవర్నమెంటు పైన, మా అఫీషియల్స్ పైన వేయడమనే దానికి నేను నిరశన వ్యక్తం చేస్తున్నాను.

**నిజాంసాగర్ ప్రాజెక్ట్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుట**

క్వొశ్చన్ నెం. 56 (1670) శ్రీ వెంకటరామిరెడ్డి రెడ్డి గారి

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) నిజాంసాగరు ప్రాజెక్టు చుట్టుప్రక్కల ప్రాంతాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా?

(ఆ) అయితే, వాటిని ఎప్పటిలోగా అభివృద్ధి చేస్తారు?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి ( శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి )

( అ) అవునండీ.

(ఆ) నిజాంసాగరు ప్రాజెక్టును 35 జలయజ్ఞం ప్రాజెక్టుల జాబితాలో చేర్చడమయింది. సాగునీటి ప్రాజెక్టు స్థలాలను పర్యాటక ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయడంలో బోటింగు కార్యకలాపాలు మాత్రమే కాకుండా సందర్శకుల జోన్లు,పౌర సదుపాయాలు, రెస్టారెంట్లు, అతిథిగృహాలు, రిసార్టులు, ఇంటర్ ప్రిటేషను సెంటర్, ఇతర మనోరంజక సాధనాలు, వినోద కార్యకలాపాల అభివృద్ధి కూడా ఇమిడి వున్నాయి. సమగ్ర పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి 15 నుండి 20 ఎకరాల భూమి కావలసి వున్నందున, పర్యాటక కేంద్రాల అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా సాగునీటి శాఖ పర్యాటక శాఖకు భూమిని అప్పగించాలని 24.6.2008 తేదీన జరిగిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి మండలి సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. సిఎంఇపై గ్రూపు నిర్వహిస్తున్న ఒక బోటింగు యూనిటు ఇదివరకే అక్కడ వున్నది. అయితే, ఎపిటిడిసి ద్వారా జెట్టీలు, టిక్కెట్లు కౌంటర్ల నిర్మాణం, చిన్న చిన్న ప్రాథమిక సౌకర్యాలు, అదనపు బోట్లను సమకూర్చడం ద్వారా ఆ యూనిటును ఇంకా విస్తృత పర్చడమవుతుంది. ఈ సందర్భంలో సమగ్ర పర్యాటక కేంద్రాల అభివృద్ధికి గాను అధికంగా వున్న భూమిని పర్యాటక శాఖకు అప్పగించడంలో సాగునీటి శాఖ కీలకపాత్రను పోషించాలి. వీటికి చేరగల రోడ్డును సాగునీటి శాఖ అభివృద్ధి చేయాల్సి వుంటుంది.

SRI R. VENKATA RAMA REDDY: I am extremely happy that it is included in the 35 Project's list. కాని, మంత్రిగారిని నేను కోరేదేమిటంటే ప్రీ ఇండిపెండెన్స్‌కంటే ముందుగా ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ప్రత్యేకమైన ప్రతిపత్తి వుంది. నాగార్జునసాగర్ మొదలైన ప్రాజెక్టులలో గెస్ట్‌హౌస్‌లు, స్విమ్మింగ్‌పూల్స్ ఉన్నాయి. ఇంతవరకు వాటి అభివృద్ధి కొరకు ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టిందా? నిజాం ప్రభుత్వం కట్టించిన ఈ నిజాం సాగర్ ప్రాజెక్టుకు నిజామాబాద్ నుండే గాక బీదర్, కర్నాటక ప్రాంతాలు మాత్రమే కాకుండా అన్ని ప్రాంతాల నుండి వస్తారు కాబట్టి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ఎప్పటిలోగా చేస్తారో చెప్పవలసి వుంది?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం అవునండి. రెండవ ప్రశ్నకు సమాధానం వీటిని నేను ముందు చెప్పిన సమాచారం ప్రకారంగా నిజాంసాగర్ ప్రాజెక్టు కూడా ఈ రాష్ట్రంలో చేపట్టినటువంటి జలయజ్ఞం 35 ప్రాజెక్టులలో వుంది. నిజాంసాగర్ ప్రాజెక్టును కూడా జలయజ్ఞం ప్రాజెక్టులలో పర్యాటక ప్రాంతముగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మొదటి విడత తీసుకున్న ప్రాజెక్టులలో నిజాం సాగర్ ప్రాజెక్టును కూడా అందులో ఏర్పాటు చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయితే ఇవాళ నిజాం సాగరుకు సంబంధించినటువంటి చుట్టుప్రక్కల ప్రాంతాలను కూడా అభివృద్ధి చేసేటటువంటి ఆలోచన ఏమైనా వుందా అని గౌరవ సభ్యులు అడిగారు. ఇప్పటికే ఈ నిజామాబాద్ జిల్లాలో కల్కిచెరువు యొక్క, బాన్సువాడ ప్రాంతములో ఒక ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. అలాగే

నింబాద్రిగుట్ట నిజామాబాద్ ప్రాంతములో మరొక ప్రాజెక్టును కూడా చేపట్టడం జరిగింది. రామాలయం, డిచ్‌పల్లిలో కూడా ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. అలాగే ఈ అలీసాగర్ ఎకోటూరిజం ప్రాజెక్టును కూడా అభివృద్ధి చేయడానికి కూడా ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. నిజామాబాద్ పట్టణంలో ఒక బడ్జెట్ హోటల్‌ను ఆరు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడానికి ఇప్పటికే మేము చర్యలు తీసుకున్నాము. దాదాపు కోటి రూపాయల నిధులు విడుదల చేసి, అందులో ప్రాజెక్టు కూడా ప్రోగ్రెస్‌లో వుంది. డిశెంబరు ఏడున ఈ ప్రాజెక్టును ప్రారంభించాము. మార్చి, 2009 నాటికి ఈ బడ్జెట్ హోటల్‌ను పూర్తిచేసి నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే కామారెడ్డి ప్రాంతములో ఒక వేసైడ్ ఎమినిటీ అరవై అయిదు లక్షల రూపాయలతో అక్టోబరు మాసానికి అంటే, రాబోయే మాసానికి పూర్తి చేసి దానిని కూడా అమలు చేసే దానికి అన్ని చర్యలు తీసుకున్నాము.

SRI R. VENKATA RAMA REDDY: నిజాం ప్రభుత్వం కట్టించిన ఈ నిజాం సాగర్ ప్రాజెక్టుకు నిజామాబాద్ నుండే గాక బీదర్, కర్నాటక ప్రాంతాలు మాత్రమే కాకుండా అన్ని ప్రాంతాల నుండి వస్తారు కాబట్టి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి. ఎప్పటిలోగా చేస్తారో చెప్పవలసి వుంది?

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినటువంటి దానికి ఇప్పటికి అక్కడ ఒక బోటింగ్ యూనిట్‌ను స్థానికంగా వున్న సియంఇపై గ్రూపుల ద్వారా నడుపుతున్నాము. ఇది కూడా ఈ జలయజ్ఞం ప్రాజెక్టులలో నిజాం సాగర్ ప్రాజెక్టును కూడా పొందుపరచడం జరిగింది. నేను ముందు చెప్పినటువంటి నాల్గవ తారీఖున భారీ నీటిపారుదల శాఖా మంత్రిగారి దగ్గర సమావేశం వుంది. ఇందులో ఆ ప్రాజెక్టు దగ్గర దాదాపు 25 ఎకరాల భూమిని సేకరించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. ఆ భూమిని తీసుకొని త్వరలోనే దాని రిపోర్టు తయారుచేసి, ఈ జలయజ్ఞం ప్రాజెక్టులలోనే అత్యధికమైనటువంటి నిధులు ఏర్పాటు చేసి, ఈ ప్రాజెక్టులలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాలు ఇప్పటికే వున్నాయి. దాని ప్రకారం మేము చేయడం జరుగుతుంది.

ఉ. 11.20

## గిరిజన ప్రాంతాలలో 1/1970 చట్టాన్ని అమలు చేయుట

ప్రశ్న నెం.(57) 1799 సర్వ శ్రీ దాడి వీరభద్రరావు, మల్లుల లక్ష్మీ నారాయణ, అనుముల రేవంత్ రెడ్డి,

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, సుదూర మారుమూల ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) 1/1970 చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అరకు ప్రాంతంలో చట్టవిరుద్ధంగా కొంతమంది గిరిజనేతరులు నిర్మాణాలను చేపట్టిన విషయం వాస్తవమేనా?
ఆ) ఈ విషయమై ఎస్సీ /షెడ్యూల్డు తెగల చట్టం క్రింద ఆందోళన చేస్తున్న గిరిజనుల పై చట్ట విరుద్ధంగా చర్య తీసుకున్న విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, అట్టి ఆక్రమణలను నివారించటానికి, గిరిజనుల హక్కులను కాపాడటానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గిరిజన సంక్షేమ, సుదూర మారుమూల ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) 1959, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాల భూ-బదిలీ క్రమబద్ధీకరణ నిబంధనల క్రింద చట్ట విరుద్ధ ఆక్రమణలను తొలగించటానికి ప్రభుత్వం అవసరమైన చర్యను తీసుకుంటున్నది.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో, గిరిజనుల తాలుకు హక్కులను పరిరక్షించడానికి, అనేక చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలను స్ట్రిక్ట్‌గా అమలు చేయకపోవడం వలన గిరిజనేతరులు, గిరిజన తాలుకు హక్కులకు భంగం కలిగించే సందర్భాలలో, అధికారులు చర్యలు తీసుకోకపోవడం వలన, గిరిజనులు వెళ్లి, అనధికారిక కట్టడాలను, కూల్చివేసిన పరిస్థితులు అక్కడ వచ్చాయి. ఆ పరిస్థితులు రావడానికి కారణభూతులైన అధికారులు ఎవరు? నిర్మాణాలు అనధికారికంగా చేస్తూ ఉంటే, ప్రేక్షకుల్లాగా చూస్తున్నటువంటి అధికారులపై చర్యలు తీసుకున్నారా? తీసుకోకపోతే, ఎప్పుడు తీసుకుంటారు? అదేవిధంగా, ఆందోళన చేస్తున్న గిరిజనుల మీద చట్టాలను ప్రయోగించి, పోలీసు కేసులు పెట్టి, వాళ్లను జైళ్లలో పెట్టే పరిస్థితి వచ్చింది, కాని, అక్కడ చట్టాన్ని అతిక్రమించిన గిరిజనేతరులపై మాత్రం ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదు, గనుక వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటారా? తరువాత, ఇటీవల, జిందాల్ మొదలైన కంపెనీలకు ల్యాండ్ ఎక్విజిషన్ చేయడం వలన, గిరిజనుల తాలుకు భూములు కోల్పోవడం జరిగింది. అందులో, అక్కడ ఉన్న గిరిజన శాసన సభ్యులైన కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కూడా ఆందోళన చేస్తున్నారు. ఆ ల్యాండ్ ఎక్విజిషన్ కేసులు విషయంలో, గిరిజనుల తాలుకు భూమి 5 ఎకరాలు పోతే, 3 ఎకరాలకే డబ్బిచ్చి, మిగిలిన 2 ఎకరాల నష్టపరిహారాన్ని వేరే ఎవరికో ఇచ్చేసారు. అటువంటి సంఘటనల గురించి అక్కడి వారు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువస్తూ, వినతిపత్రం సమర్పించడం జరిగింది. Land acquisition, Deputy Collector దాని మీద ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదని, సంబంధిత గిరిజనులు, అక్కడి శాసన సభ్యులు కూడా ఆందోళన చేస్తున్నారు. అయినా, జిల్లా యంత్రాంగం ఏమీ పట్టించుకోనటువంటి విషయం వాస్తవమేనా? అటువంటి ఆందోళన మీద ఎంక్వారీ జరిపించి, తక్షణం, వారందరికీ న్యాయం జరిగేటట్లుగా ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు?

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ గిరిజనులకు సంబంధించిన భూములు గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించి, భవనాలు, లాడ్జీలు కట్టినటువంటి సందర్భంలో గిరిజనులు ఉద్యమాలు నిర్వహించారు. అయితే, దురదృష్టం ఏమిటంటే, చట్టవిరుద్ధంగా ఆక్రమించిన వాళ్లపైన చర్యలు తీసుకోలేదు. కాని, గిరిజనుల మీద మాత్రం కేసులు పెట్టారు. ఆ కేసులను ఉపసంహరించుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? రెండవది, గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య ఉన్న భూ-వివాద కేసులు ఎన్నిఉన్నాయి? అవి ఎన్ని ఎకరాలకు సంబధించినవి? అలాగే ఇప్పటికీ ఎన్ని ఎకరాలకు సబంధించిన భూ-వివాదాలను పరిష్కరించారు? మిగతా భూమి విషయాలలో ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుంది చెప్పవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత, 1959లో ఈ యొక్క చట్టాన్ని, గిరిజనుల యొక్క భూములను గిరిజనేతరులు కొంటానికి వీలులేదనే క్రమబద్ధీకరణ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం గురించి గౌరవ సభ్యులందరికీ తెలుసు. మళ్లీ దానికి సవరణగా, 1 of 70 అని 1970 సంవత్సరంలో గిరిజనేతరులు కూడా గిరిజనేతరులకు భూములు అమ్ముకోవడానికి వీల్లేదని చెప్పి, సవరణ తీసుకురావడం జరిగింది. ఈ మధ్యనే మన డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత, కోనేరు రంగారావుగారి కమిటీని వేసి, ఈ రాష్ట్రంలో ఉన్న, గిరిజనుల భూముల విషయంలో,

గిరిజనేతరులు ఎవరైనా వచ్చి, గిరిజన ప్రాంతాలలో రోడ్డు ప్రక్కన హోటల్స్‌గాని, షాపులు గాని నిర్వహించే కార్యక్రమాలు చేస్తే, అటువంటి నిర్మాణాలకు, ఎటువంటి పర్మిషన్స్ కూడా గ్రామపంచాయితీలుగాని, పంచాయితీ రాజ్ శాఖ గాని అనుమతులు ఇవ్వకూడదని, ఇదేకాకుండా, అక్కడ ఎవరైనా షాపులు పెట్టుకుంటే, వారికి లైసెన్స్‌లు ఇచ్చే కార్యక్రమం చేయకూడదని సేల్స్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ను, కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఇంకా ఏవైనా వైన్ షాప్స్‌గాని, బార్లుగాని ఇటువంటివి పెట్టుకుంటే, వారికి లైసెన్స్‌లు ఇవ్వకూడదని, ఎక్సైజ్ శాఖను కూడా ప్రభుత్వం కోనేరు రంగారావుగారి కమిటీ సిఫార్స్‌ల మేరకు ఫిబ్రవరి, 2008లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా, డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ వారు కూడా రాష్ట్రంలో ఉన్న జిల్లా కలెక్టర్లందరికీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ జిల్లా కలెక్టర్లు సంబంధిత అన్ని శాఖలకు అదేశాలివ్వడం జరిగింది. ఇప్పుడు గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావుగారు చెప్పారు. అయితే, డా.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఈ యొక్క గిరిజనుల భూములు అన్యాక్రంతం కావద్దని, వారి భూములు వారికే ఉండాలని, గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులు వచ్చి, ఎటువంటి హోటళ్లుగాని, ఇతర వ్యాపార కార్యాకలాపాలుగాని, కట్టడాలు నిర్మించడానికి వీలులేకుండా సదరు కార్యక్రమాలకు ఏ శాఖలు కూడా కావలసిన అనుమతుల ఇవ్వడానికి వీలులేదనే, కచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

ఫిబ్రవరి, 2008న ఈ ఉత్తర్వులు ఇచ్చాము కాబట్టే, అక్కడున్న గిరిజనులలో ఒక చైతన్యం వచ్చి, గిరిజనేతరులు ఇక్కడ కట్టడాలు నిర్వహించకూడదనే ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయనే భావనతోటి, ఈ మధ్య జూన్ నెలలో అరకు వ్యాలీలో 12 మంది, అక్రమ ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నారనే విషయం, అక్కడి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎప్పుడైతే మా దృష్టికి ఇది వచ్చిందో, వెంటనే, అక్కడ ఉన్న పి.వొ, ఆర్.డి.వో, ఎం.ఆర్.వో, అదేవిధంగా, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మరియు వి.ఆర్.వోలతో ఒక కమిటీ వేసి, నిజంగా అక్కడ కట్టడాలు కడుతున్నారా? లేదా? ఇది ట్రైబల్ ల్యాండా? లేకపోతే ఏజన్సీలో కడుతున్నారా? లేకపోతే గిరిజనేతర ల్యాండా అనే విషయాలన్నీ పరిశీలించి, రిపోర్ట్‌చేయమని ఆదేశించడం జరిగింది. ఈ అధికారులు పరిశీలించి, అక్కడివారు 12 మంది మీద మాత్రమే దరఖాస్తు చేస్తే, మరో ఇద్దరిని కూడా కలిపి మొత్తం 14 మంది అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారని రిపోర్ట్ చేయడం జరిగింది. దానికి అనుగుణంగా, ఎవరెవరు ఎంతెంత భూమిలో అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారు, ఎక్కడ జరుపుతున్నారు, మొత్తం రిపోర్ట్ తీసుకొని, 14 మంది మీద కేసులు కేసులు బుక్ చేసి, వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం జరుగుతూ వుండగానే, కొంతమంది గిరిజనులు, ఉద్యమ కారులనుకోండి, గిరిజనులనుకోండి, అక్కడకుపోయి, నిర్మిస్తున్న ఇళ్లను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంలో అక్కడ కూల్చివేతలు, కొట్లాటలు జరిగాయి. కాబట్టి, అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం వచ్చింది కాబట్టి, వెంటనే అక్కడికి పోలీసు వాళ్లు వెళ్లారు. జరిగిన కొట్లాటను, కూల్చివేతను దృష్టిలో పెట్టుకొని, అది లా అండ్ ఆర్డర్ సమస్య అనే ఉద్దేశంతోటి, కొంతమంది మీద కేసులు బుక్ చేసిన మాట వాస్తవమే. కాని, గిరిజనుల మీద ఏదో కావాలని ప్రభుత్వం కేసులు పెట్టింది కాదు. అది లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం కాబట్టి, ఆ కేసులు పెట్టడం జరిగింది, అది వేరే కార్యక్రమం కాదు. అటువంటి వివరాలన్నీ కూడా నాదగ్గర ఉన్నాయి. ఇంకా పూర్తి వివరాలలోకి వెళ్లితే, ఇప్పటికే 304 మంది అక్కడ గిరిజనేతరులు ఇళ్లు కట్టుకొని ఉన్నారు. 117 చిన్నచిన్న షాప్స్ కూడా కట్టుకొని ఉన్నారు. దానిని కూడా మేము క్షుణ్ణంగా పరిశీలిస్తే, వాళ్లు 1954లోనే, అంటే 1959లో ఈ చట్టం రాకముందు, అప్పుడు అరకువ్యాలీని టూరిజం ప్లేస్‌గా డెవలప్‌చేయాలని, అప్పటి ప్రభుత్వం భావించి నోటిఫై చేసినప్పుడు, గిరిజనేతరులు అప్పటి ప్రభుత్వం దగ్గర ఆ భూమిని ఖరీదు చేశారు. వాటికి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. అటువంటి వారు మాత్రమే అక్కడ కట్టుకొని నివాసం ఉంటున్నారు తప్పా, వేరే కాదు. అందుకోసమే,

రాష్ట్రమంతటిలో ఏ జిల్లాలోనైనా, ఇటువంటి అక్రమ కట్టడాలు ఎక్కడ కట్టడానికి వీలులేదని, ప్రభుత్వం ఆదేశాలివ్వడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు గారు కూడా చాలా పెద్ద ప్రశ్న అడిగారు. ప్రభుత్వం, గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా, చూసే విషయంలో పూర్తి చిత్తశుద్ధతో ఉంది. ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 76,202 కేసులు బుక్ చేయడం జరిగింది. ఇందులో 3,37,510 ఎకరాలు ఇన్వాల్వ్‌మెంట్ అయి ఉంది.

ఉ. 11.30

ఇప్పటి వరకు అంటే జూన్ 2008 వరకు పరిష్కరించిన కేసులు 74,474. అందులో 3,30,823 ఎకరాల భూమిని ఈ కేసులలో పరిష్కారం చేయడం జరిగింది . ఈ 74,474 కేసులలో గిరిజనులకు అనుకూలంగా తీర్పు వచ్చిన కేసులు 36,177 కేసులు అధ్యక్షా . ఇందులో 1,42,338 ఎకరాల భూమి ఇన్‌వాల్వ్‌మెంటు అయి ఉంది . అదే విధంగా గిరిజనేతరులకు అనుకూలంగా తీర్పు వచ్చినటువంటి కేసులు 34,091, 1,67,007 ఎకరాల భూమి. అధ్యక్షా, ఈ విధంగా డీటైల్డ్‌గా ఉన్నాయి . ఎప్పటికప్పుడు కొత్త కేసులు వస్తున్నాయి, వాటిని పరిష్కారం చేస్తున్నాం, అదే విధంగా కేసు బుక్ చేస్తున్నాం . ఈ విధంగా ఎక్కడ కూడా గిరిజనులకు అన్యాయం జరుగకుండా ఈ ప్రభుత్వం పూర్తి కమిట్‌మెంటుతో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, ల్యాండ్ అక్విజీషన్ గురించి గిరిజనుల తాలూకు ఈప్రాపర్టీని జిల్లా కలెక్టర్ గార్కి మీరు డైరెక్షన్స్ ఇచ్చి దాన్ని సాల్వ్ చేయమని చెబుతారా?

శ్రీ డి.యస్.రెడ్యా నాయక్ః మీరు అడిగిన ప్రశ్నకు దానికి సంబంధం లేదు . మీరు రెవెన్యూ డిపార్టుమెంటును అడగవలసిన ప్రశ్న . నాకు సంబంధించిన ప్రశ్న కాదు .

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః మీరు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి . మీరు ఒక మంత్రిగా చాలా బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారు . నాకు సంబంధం లేదు అనడం సరి కాదు. గిరిజన సంక్షేమానికి సంబంధించిన మంత్రి ఆ సమస్యను జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి వీలైనంత వరకు సమస్యను పరిష్కరించండానికి డైరెక్షన్స్ ఇచ్చే అధికారం మరియు బాధ్యత కూడా మీ మీద ఉన్నది .

శ్రీ డి.యస్.రెడ్యా నాయక్ః మీరు వేసినటువంటి ప్రశ్న నాకు సంబంధం లేదు. నాకు ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు . అయిదు ఎకరాల భూమి ఉంటే మూడు ఎకరాల భూమినే ఇచ్చారు, తక్కువిచ్చారు అనేది మా దృష్టికి రాలేదు . మీరు నా దృష్టికి తీసుకు వస్తున్నారు కాబట్టి తప్పకుండా కలెక్టర్ గారితో మాట్లాడతాం .

DUMMU GUDEM AND RAJEEV SAGAR TAIL PONDS, KHAMMAM DISTRICT.

MR.CHAIRMAN: QUESTION NO.58 (1681): Postponed.

## ఆయుర్వేద ఆసుపత్రుల స్థాపన

ప్రశ్న నెం . 59 (1565)

సర్వశ్రీ శ్రీ చుక్కా రామయ్య, డా.కె. నాగేశ్వర్, బాలసుబ్రమణ్యం విటపు
గౌరవనీయులైన వైద్య విధాన పరిషత్తు శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః
అ) రాష్ట్రంలో ఆయుర్వేద డిస్పెన్సరీలు ఎన్ని ఉన్నాయి ?
ఆ) జిల్లా వారీగా మంజూరైన వైద్య అధికార పదవుల సంఖ్య, ప్రస్తుతం ఖాళీగా వున్న పదవుల సంఖ్య ఎంత?
ఇ) రెగ్యులర్ ప్రాతిపదికపై ఖాళీ పదవులను భర్తీ చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?
ఈ) క్రొత్త ఆయుర్వేద ఆసుపత్రులను ప్రారంభించడానికి, ప్రస్తుతమున్న ఆసుపత్రుల స్థాయిని పెంచేందుకు ఏదైనా
ప్రతిపాదన వుందా?
ఉ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**<u>వైద్య విధాన పరిషత్తు శాఖ మంత్రి (శ్రీ వనమా వెంకటేశ్వరరావు)</u>**

అ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 557 ఆయుర్వేద డిస్పెన్సరీలు ఉన్నాయి .
ఆ ) జిల్లావారీగా మంజూరైన వైద్య అధికార్ల పదవులకు సంబంధించిన జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది .
ఇ ) రెగ్యులర్ ప్రాతిపదికపై 50 ఆయుర్వేద వైద్య అధికార్ల ఖాళీ పదవులను భర్తీ చేయడానికి ఆర్థిక శాఖ అనుమతించింది . త్వరలోనే ఈ పదవులను భర్తీ చేయడమవుతుంది .
ఈ) లేదండి
ఉ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

## STATEMENT SHOWING THE PARTICULARS OF GOVERNMENT AYURVEDIC DISPENSARIES FUNCTIONING IN THE STATE DISTRICT WISE

| Sl.No. | Name of the District | No.of Ayurvedic Dispensaries | No.of Medical Officers (Ayurveda) Posts Sanctioned | No.of Posts filled | No.of Posts vacant |
|---|---|---|---|---|---|
| 1 | Srikakulam | 18 | 18 | 6 | 12 |
| 2 | Vizianagaram | 21 | 21 | 7 | 14 |
| 3 | Visakhapatnam | 20 | 20 | 14 | 6 |
| 4 | East Godavari | 22 | 22 | 10 | 12 |
| 5 | West Godavari | 32 | 32 | 8 | 24 |
| 6 | Krishna | 30 | 30 | 14 | 16 |
| 7 | Guntur | 44 | 44 | 21 | 23 |
| 8 | Prakasam | 35 | 35 | 12 | 23 |
| 9 | Nellore | 24 | 24 | 11 | 13 |
| 10 | Chittoor | 18 | 18 | 8 | 10 |
| 11 | Kadapa | 16 | 16 | 6 | 10 |
| 12 | Anantapur | 28 | 28 | 18 | 10 |
| 13 | Kurnool | 21 | 21 | 13 | 8 |
| 14 | Maboobnagar | 44 | 44 | 36 | 8 |
| 15 | Ranga Reddy | 12 | 12 | 11 | 1 |
| 16 | Hyderabad | 6 | 6 | 6 | 0 |
| 17 | Medak | 24 | 24 | 21 | 3 |
| 18 | Nizamabad | 17 | 17 | 12 | 5 |
| 19 | Adilabad | 28 | 28 | 17 | 11 |
| 20 | Karimnagar | 25 | 25 | 24 | 1 |
| 21 | Warangal | 27 | 27 | 27 | 0 |
| 22 | Khammam | 20 | 20 | 16 | 4 |
| 23 | Nalgonda | 25 | 25 | 22 | 3 |
| | **Total** | **557** | **557** | **340** | **217** |

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు 557 డిస్పెన్సరీలు ఉన్నాయి అని చెప్పారు, ఇవన్నీ కూడా 1987 లోనే ప్రారంభం అయ్యాయి . ఇప్పటి వరకు ఈ ఇరవై సంవత్సరాలలోనే ఇంచుమించు ఒక హాస్పటల్ కూడా తీయలేదు . ప్రతి సంవత్సరం 150 మంది గ్రాడ్యుయేట్స్ బయటికి వస్తున్నారు . 40 మంది పోస్టు గ్రాడ్యుయేట్స్ బయటికి వస్తున్నారు . 210 వేకెన్సీస్ ఉన్నాయి . ఈ యొక్క వేకెన్సీలను ఎప్పుడు ఫిలప్ చేయదల్చుకున్నారు, ఈ హాస్పటల్స్‌ను ఎప్పుడు ఫంక్షనింగ్ చేయదల్చుకున్నారో మీరు చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను .

శ్రీ గంగ్ర వెంకట రమణారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఆయుర్వేద హాస్పటల్స్‌ను expansion చేయడం మరియు డాక్టర్స్‌ను నింపుతున్నారు బాగానే ఉంది, కాని ఈ హాస్పటల్స్ యొక్క పని తీరుపై కూడా సభలో సందర్భం వచ్చింది కనుక నేను మాట్లాడుతున్నాను. కేవలం ఆయుర్వేద హాస్పటల్స్ నామ మాత్రంగా ఉన్నాయి తప్ప అక్కడ in-patients యొక్క సంఖ్య ఎంత? డాక్టర్లు సమయానికి వెళుతున్నారా? అక్కడ ప్రజలకు ఏమైనా వైద్యం చేస్తున్నారా అన్నది చూస్తే మాత్రం ఎక్కడ వెళ్లినా, ఎప్పుడు చూసినా ఆ యొక్క హాస్పటల్స్ తాళాలే ఉంటాయి తప్ప డాక్టర్స్ ఉన్న పరిస్థితి కనబడటం లేదు . కాబట్టి గౌరవ మంత్రిగారు ఈ యొక్క హాస్పటల్స్ యొక్క పని తీరుపైన కూడా సమీక్ష చేయాలి . ప్రజలకు ఆయుర్వేదంపైన నమ్మకం ఉండదు. ఆ నమ్మకాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని కూడా కోరుతూ ఉద్యోగాలు నింపడమే కాదు వాటిమీద కూడా నియంత్రణ ఉండాలని నేను కోరుతున్నాను .

డా. కె. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, ఆయుర్వేదిక్ డిస్పెన్సరీల గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు అదే విధంగా ఇంకొక ప్రశ్నలో కొత్త ఆయుర్వేద హాస్పటల్ ఏర్పాటు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని అడుగుతున్నారు . ప్రస్తుత పరిస్థితులలో ఆయుర్వేదం మీద చాలా మందికి నమ్మకం పెరిగింది . కాని ఆయుర్వేద హస్పటల్స్‌లో సరైన వైద్య అధికారులు లేకపోవడం వల్ల, సరైన మందులు సమయానికి ఇవ్వకపోవడం వల్ల కూడా ఒక విధమైన ఆసక్తి ఉన్నా ప్రజలు ఆయుర్వేద వైద్యాన్ని చేయించుకోలేకపోతున్నారు . కాని ఆయుర్వేద హాస్పటల్స్ వాళ్లు కూడా అలోపతిక్ మందులు ఇస్తున్నారు . As per the Act ఆయుర్వేద హాస్పటల్ వాళ్లు అలోపతిక్ మందులు ఇవ్వడానికి వీలు లేదు . అయినా వాళ్లు ఆయుర్వేదం మందులు ఇవ్వకుండా అలోపతిక్ మందులు ఇస్తున్నారు . దాని గురించి మీరు ఏమైనా నియంత్రణ చేస్తున్నారా? అలోపతిక్ హాస్పటల్స్‌కు 2002 Act ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని opt ఉన్నది అది ఆయుర్వేద హాస్పటల్స్‌కు వర్తిస్తున్నదా?

శ్రీ వనమా వెంకటేశ్వరరావుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ 'ఆయుష్‌ను' అభివృద్ధి పరచాలి . ఆయుర్వేదిక్, హోమియో, యునాని పరిస్థితిని అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యంతోనే ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 90 ఆయుర్వేదిక వైద్య అధికారులను, 32 మంది యునాని వైద్య అధికారులను , 28 మంది హోమియో వైద్య అధికారులను రెగ్యులర్ ప్రాతిపదికపై 2005-2006 సంవత్సరంలో భర్తీ చేయడం జరిగింది అధ్యక్షా . అంతే కాకుండా ప్రత్యేకంగా హోమియెపతిక్ వైద్య విధానం అభివృద్ధి చేయుటకు మరియు ఈ యొక్క ఆయుర్వేదిక్ హాస్పటల్స్‌ను కూడా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి National Rural Research Scheme ద్వారా 2007-2008న కాంట్రాక్ట్ పద్ధతిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు కమిటీ హెల్త్ సెంటర్లలో 246 ఆయుర్వేద వైద్య అధికారులను , 49 యునాని వైద్య అధికారులను, 48 హోమియో వైద్య అధికారులను మరియు 48 నేత్ర వైద్య అధికారులను గాను ఎంపిక పూర్తి చేయడం జరిగింది, నియామకం ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది . అదే విధంగా 2008-2009 సంవత్సరాలకు గాను కాంట్రాక్ట్ పద్ధతిన 490 వైద్య అధికారులను అనగా 2,246 ఆయుర్వేద , 49 యునాని, 148 హోమియోపతి మరియు 48 మంది నేత్రపతి వైద్య అధికారులను నియమించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది . అదే విధంగా సభ్యులు వెంకట రమణారెడ్డి గారు చెప్పినట్లుగా నిజమే గత ప్రభుత్వం ఉన్నప్పుడు దీన్ని పట్టించుకోలేదు, దీని గురించి ఆలోచన చేయలేదు . కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయుర్వేదం గురించి ప్రజలలో ఉన్నటువంటి నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతోంది, బడ్జెట్ కూడా పెంచడం జరిగింది . గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా దీనిపైన చర్చ జరుగుతుంది . డా.రాజ్యలక్ష్మి గారు

చెప్పినట్లుగా కొత్తగా హాస్పటల్స్‌ను పెట్టడానికి కూడా మా యొక్క పరిశీలనలో ఉంది, తప్పకుండా చర్యలు తీసుకుంటాం అధ్యక్షా .

ఉ. 11.40

శ్రీ దాచూరి రామిరెడ్డి: సార్ చిన్న ప్రశ్న. కేరళ ఆయుర్వేద వైద్యం పద్ధతిలో మన రాష్ట్రంలో కూడా ఆయుర్వేద చికిత్సకు ఏమైన ప్రయత్నాలు జరుగుతున్నాయా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: కేరళ రాష్ట్రం వేరు, మన రాష్ట్రం వేరండి. అయినా తప్పకుండా దీనిపై పరిశీలన జరుగుతుంది. (సభలో నవ్వులు).

మిస్టర్ ఛైర్మన్: తదుపరి ప్రశ్న నెంబరు. 60 (1525) హౌస్ సైట్స్ టు ది వీవర్స్‌కు సంబంధించినటువంటిది. సభ్యులు, శ్రీ బి. రాధాకృష్ణయ్య, ఎం.ఎల్.సి., కోరకపై ఆ ప్రశ్నను వాయిదా వేయడమైనది. స్వల్ప వ్యవధి ప్రశ్నలను ప్రారంభిద్దాం. శ్రీ జి. తిప్పే స్వామి ప్రశ్నించండి. ఆయన సభలో లేరు. తదుపరి ప్రశ్న శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ గారు స్వల్ప వ్యవధి ప్రశ్నను అడగండి.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 60-B (17-జె) సర్వశ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, మల్లుల లక్ష్మీనారాయణ, నిమ్మకాయల చిన రాజప్ప,

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కృష్ణా జిల్లా, తారకరామ ఎత్తిపోతల సాగునీటి పథకం కుడి కాలువలో ప్రెజర్ మెయిన్ సిస్టంను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందా?

ఆ) అయితే, సదరు సిస్టం ఆనుకొని ఉన్న పొలాల అవసరాలను తీరుస్తుందా?

ఇ) ప్రతిపాదించిన కుడి కాలువ 3వ దశ ఆయకట్టు క్రింద ఉన్న 12,000 ఎకరాలకు వర్తిస్తుందా?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య).

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) కుడి కాలువ 3వ దశను 8132 ఎకరాలకు మాత్రమే వర్తింప చేయడానికి ప్రతిపాదించడమయింది. ఈ విషయం అధ్యయనం, దర్యాప్తులో ఉంది.

## 311వ నియమం క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము

## తిరుమల తిరుపతి దేవస్థానములలో సెక్యూరిటీ గురించి

* * *

MR. CHAIRMAN: Now, short notice questions are over. We are going to take discussion under **Rule 311** by Mr. B.Kamalaker Rao and Mr. B.Chengal Rayudu regarding the matter pertaining to **"Security and Vigilance at Tirumala Tirupathi Devasthanam".**

శ్రీ బి. చెంగల రాయుడు : అధ్యక్షా, ఓం నమో వెంకటేశాయనమః ఓం నమో నారాయణయనమః ఓం నమో శ్రీనివాసాయనమః తిరుమల తిరుపతి దేవస్థానం నందు 300 బంగారు డాలర్లు ఒక్కొక్కటి ఐదు గ్రాముల చొప్పున మాయమైనటువంటి విషయం తెలసిందే.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ బి. చెంగల రాయుడు గారు, మంత్రి గారి స్టేట్‌మెంట్ తదుపరి మాట్లాడండి మీరు.

శ్రీ జువ్వాడి రత్నాకరరావు (దేవాదాయ శాఖా మంత్రి) : అధ్యక్షా, పబ్లిక్ లిటిగేషన్ క్రింద ఈ విషయానికి సంబంధించిన ఫిర్యాదు హై కోర్టు నందు కేసు నమోదైంది. హైకోర్టు నందు పెండింగులో వున్నది. హైకోర్టు నందు నిల్వలో వున్న కారణాన దీనిపై మాట్లాడడం మంచిది కాదేమో నని నా అభిప్రాయం. తమరి అభిప్రాయాన్ని కూడా వెల్లడించండి.

MR. CHAIRMAN: When the matter is under sub judice, we should postpone the issue

శ్రీ బి. చెంగల రాయుడు: విషయం ఉన్నత న్యాయస్థానంలో నిల్వలో వున్నప్పుడు మాట్లాడడం అంత సబబు కాదు కాబట్టి, దానికి సంబంధించిన ఇష్యూ ఇంకొకటి, హాస్పిటల్‌కు సబంధించి కోర్టులో కేసు నమోదు కాలేదు. కావున దానిపై మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఒక్క డాలర్ల ఇష్యూకు సంబంధించిన కేసు మాత్రమే కోర్టు నందు నిల్వలో వున్నది. తిరుపతిలోని స్విమ్స్ హాస్టిటల్‌కు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రాణదానం క్రింద దాదాపు వంద కోట్ల రూపాయల నిధులు, దాతలు ఇచ్చినటువంటి వాటికి సమపాళ్లలో ఇచ్చి, దాని మీద వస్తున్న వడ్డీతో పేద, బీద వారు హాస్పిటల్‌కు వైద్యం నిమిత్తం వచ్చినటువంటి వారికి సేవలు అందించి హాస్పిటల్ వారు ప్రాణదానం చేస్తున్న మాట వాస్తవం. ఈ మధ్య ఆరోగ్య శ్రీ అనే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కెల్ల ఎక్కువ ఆపరేషన్లు చేసి, ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమ స్థానంలో నిల్చున్నటువంటి స్విమ్స్ హాస్పిటల్‌కు ఈ ప్రాణదానం ద్వారా వున్నటువంటి నిధులు ఖర్చు కాకుండా ఈ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వచ్చినటువంటి నిధులతోనే అక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రాణదానం ద్వారా మిగిలినటువంటి డబ్బుతో స్విమ్స్‌లో పరికరాలైన వెంటిలేటర్స్, సి.టి.స్కాన్ వంటి వాటిని కొనుగోలు చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో హాస్పిటల్ పాలక వర్గానికి మేము, శాసన సభ్యులతో కలిసి వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అయినా, ఈ రోజు వరకు పది సి.టి.స్కాన్, ముప్పై వెంటిలేటర్స్‌ను కొనుగోలు చేయలేదు. వాటి విలువ సుమారు ఏడు కోట్ల రూపాయలవుతుందని, మేము గౌరవ ముఖ్యమంత్రి గారికి లిఖితపూర్వకంగా మెమోరండం కూడా ఇవ్వడం జరిగింది. వారు కూడ ఎలాగు ఆరోగ్య శ్రీ పథకం నిధులతో ఆపరేషన్లు జరుగుతున్నాయి, కాబట్టి ప్రాణదానంలోని మిగులు నిధులతో ఇక్విప్‌మెంట్స్ కొనుగోలు చేయమని హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆదేశించడం జరిగింది. అందు నిమిత్తమై వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. రాయలసీమలో వున్న స్విమ్స్ హాస్పిటల్‌కు చుట్టుప్రక్కల వున్నటువంటి బీద, పేద, బడుగు, బలహీన వర్గాల వారు వైద్యం నిమిత్తం వస్తుంటారు. హాస్పిటల్ వారికి వెన్నముకగా వుంటూ, రోగులను ఆదుకుంటూ, రాష్ట్రంలోనే ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఎక్కువ ఆపరేషన్లు చేసినటువంటి ఘనత కూడా స్విమ్స్ హాస్పిటల్‌కే దక్కుతుంది. ప్రక్కనే వున్నటువంటి బర్డ్ హాస్పిటల్‌లో వేలాది సంఖ్యలో భారత దేశంలోని నలుమూలల నుండి అక్కడికి రోగులు రావడం, శ్రీమతి సోనియా గాంధీ గారు కూడా ఆ హాస్పిటల్‌ను సందర్శించి బాగా నైపుణ్యం కల్గినటువంటి డాక్టర్లతో అధునాతన వైద్య పరికరాలను ఉపయోగించి రోగులకు మంచి చికిత్స చేస్తున్నారని కూడా స్విమ్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని పొగడడం జరిగిందని మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. గతంలో పెద్దలు, శ్రీ కనుమూరి

బాపిరాజు గారు రాష్ట్ర దేవదాయ,ధర్మాదాయ శాఖామాత్యులుగా పనిచేసిన కాలంలో ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని కూడా మీ దృష్టికి తీసుకవస్తున్నాను.

హాస్పిటల్‌కు ఉన్నటువంటి భద్రత విషయానికి వస్తే, ఇప్పుడు వున్నటువంటి భద్రత విషయంలో ఇంకనూ జాగ్రత్తలు తీసుకోవాల్సి వుంది. భద్రత విషయంలో అక్కడ సెక్యూరిటీని ఎక్కువ పెంచాల్సి వుంది. ఈ మధ్య అక్కడ ఒక చిన్న సంఘటన జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామికి సేనాధిపతి అయినటువంటి విష్వక్సేనుడి విగ్రహం వద్ద ఒక సెక్యూరిటీ ఆఫీసర్ నిలబడి వుండగానే, ఒక అపరిచిత వ్యక్తి లోపలికి ప్రవేశించడం జరిగింది. లోపలికి వెళ్లిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో ఏదో జరుగబోతోందని చెప్పి, అక్కడ లోపలికి వెళ్లడానికి వుండే ప్రవేశంపై నిషేధం వుంచే పరిస్థితిని కల్పించారు. ఇకపోతే, ఒక ఐ.పి.యస్. అధికారి అక్కడ సెక్యూరిటీ ఎంత కట్టుదిట్టంగా వుందో పరీక్షిద్దామనే ఉద్దేశంతో కారులో ఒక ఆయుధాన్ని వుంచి తిరుపతి నుండి తిరుమలకు పంపి, తిరిగి తిరుమల నుండి తిరుపతికి వచ్చే వరకూ కారును సెక్యూరిటీ సిబ్బంది తనిఖీచేయలేదనే విషయాన్ని కూడా మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి సెక్యూరిటిని పూర్తి స్థాయిలో పెంచవల్సినటువంటి అవసరముంది. ఎందుకంటే ఉగ్రవాదులకు కులం లేదు, మతం లేదు, ఏమి లేదు. దేశంలో ఎక్కడబడితే అక్కడ వారి కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. కాబట్టి, భావితరాల వారికి కూడా అలాంటి కార్యకలాపాలు ఎదురుకాకుండా ఉండేందుకు తగినటువంటి భద్రతను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రసిద్ధ కవి, పోతనామాత్యుడు అన్నటువంటి మాట, "పలికెడిది భాగవతమట, పలికించెడి వాడు రామభద్రుండట" అన్నట్టుగా, నేను మాట్లాడిన మాటలన్నింటిని ఆ వెంకటేశ్వర స్వామి వారే మాట్లాడిచ్చారని నేను అనుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు మీ పేరు లిస్టులో వుంది. రూల్ 311 క్రింద మీ పేరుతో పాటుగా, శ్రీ బి. చెంగల రాయుడు గారి పేరు కూడా వుంది. But, you can elicit. మీరు, మంత్రి గారి స్టేట్‌మెంట్ తరువాత, కావాలంటే క్లారిఫికేషన్‌లో అడగండి. మంత్రి గారు, రూల్ 311 క్రింద సభ్యులు నోటీసు ఇచ్చారు. హాస్పిటల్, భద్రతపై మీరు సభకు స్టేట్‌మెంట్ ఇవ్వండి.

శ్రీ జువ్వాడి రత్నాకరరావు: అధ్యక్షా, తిరుపతిలోని సెంట్రల్ ఆసుపత్రి, తిరుమలలోని అశ్విని ఆసుపత్రితో పాటుగా, ఆర్థోపెడిక్ రోగుల చికిత్స కోసం బిఐఆర్‌ఆర్‌డి (బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సర్జరీ, రీసెర్చ్, రీహాబిలిటేషను ఫర్ డిసేబుల్డ్) ని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) నిర్వహిస్తున్నది. శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్సెస్‌కు కూడా నిధులను సమకూరుస్తున్నది. అంతేకాకుండా ప్రతి సంవత్సరం శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌కు సంబంధించిన పరిపాలన కోసం రూ. 9.00 కోట్ల మొత్తాన్ని సమకూరుస్తున్నది. ఈ రూ.9.00 కోట్ల మొత్తం టి.టి.డి. వాటాగా వుంది. శ్రీ వెంకటేశ్వర మెడికల్ సైన్సెస్ ఆరోగ్య శ్రీ కేసులను చేపడుతున్నది. ఇది అన్ని వర్గాల ప్రజల నుండి ప్రశంసలను పొందుతున్నది. శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌ను గవర్నరింగ్ కౌన్సిలు నిర్వహిస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి గారు ఛైర్మనుగా వున్నారు. దీనికి ఇద్దరు వైస్-ఛైర్మన్‌లు వున్నారు. వీరిలో ఒకరు ఆరోగ్య శాఖ మంత్రి కాగా, రెండవ వారు టి.టి.డి. ఛైర్మన్. ఈ సమాచారం అంతా కూడా నిన్న చివరి నిమిషంలో నాకు అందించారు. నాకు లభ్యమైన సమాచారాన్ని సభకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ. 11.50

వారు వెపన్ గురించి, సెక్యూరిటీని గురించి చెప్పేరు. ఇది కూడా కోర్టులో ఉంది. సెక్యూరిటీ గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాము. ఎలాంటి ఇబ్బంది లేదు. ఐపిఎస్ ఆఫీసరు వెపన్ తీసుకుపోయారంటే, వారు ఆయన

క్రింద ఉన్న వాళ్లు. ఆయన ఐపిఎస్ ఆఫీసరు కనుక తీసుకువెడతారని ఊహించరు. చాలా భద్రంగా చేస్తున్నాము. ఎంటర్ అయ్యేటప్పుడు అలిపిరి వద్ద కొంత వెడల్పు చేసి, కొన్ని సెంటర్సు పెట్టి, ఐఎఎస్, విఐపిలు అందరినీ చూడటం జరుగుతోంది. బ్యాగ్స్ కూడా చూస్తున్నారని కొందరు అభ్యంతరం చెప్పినప్పటికీ చూస్తున్నాము. ప్రత్యేకమైన శ్రద్ధ ఉంది. వివరాలు రాత పూర్వకంగా ఇస్తాను. ఇది కూడా కోర్టులో ఉంది. అందువల్ల చెప్పలేకపోతున్నాను.

ఈ హాస్పిటల్ కూడా చాలా పేరున్నటువంటిది. పోలియో వ్యాధికి సంబంధించిన, యాక్సిడెంట్సుకి సంబంధించిన ఎవరు వచ్చినా ఇక్కడ సరైన వైద్యం చేయడం జరుగుతుంది. దీనికి మంచి పేరు ఉంది. చాలామంది మా వద్దకు వచ్చి ఆపరేషను అక్కడే చేయించుకుంటామని అడుగుతున్నారు. దానికి ఎలాంటి లోటు లేదు. దానికి అవసరమైన డబ్బు కూడా ఇవ్వడం జరిగింది. ఒక మాట చెప్పారు. కోటి రూపాయల కలెక్షన్ అన్నారు. ఆ ఇన్ఫర్మేషను నా వద్ద లేదు. తర్వాత వారికి అందిస్తాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, కలియుగ ప్రత్యక్ష దైవంగా యావద్భారత ప్రజానీకానికే కాకుండా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవుడు వెంకటేశ్వర స్వామి. మనకందరకూ ఆరాధ్య దైవంగా ఉన్న వెంకటేశ్వర స్వామికి సన్నిధికి ఎంతో భక్తితో వెడుతున్నాము. కాని, అక్కడ జరుగుతున్న అవకతవకలు చూసేక మనకున్న నమ్మకం కొంత సన్నగిల్లుతోందేమో నన్న భావన కలుగుతోంది. ముఖ్యంగా ఇప్పుడే చెప్పినట్లు, డాలర్సు విషయంలో గాని, కొంత సెక్యూరిటీ విషయంలో గాని అవకతవకలు న్యూస్‌పేపర్సులో చూస్తే కొంత మనస్తాపం కలుగుతుంది. సెక్యూరిటీ విషయంలో మినిస్టరు అయినా, ఎస్‌పి అయినా, కేంద్ర మంత్రి అయినా ఎటువంటి విచక్షణా లేకుండా ప్రతి ఒక్కరినీ కాంప్రమైజ్ కాకుండా చూడాలని మినిస్టరు గారిని కోరుతున్నాను.

అదే విధంగా తిరుమలలో కోట్లాది రూపాయలు భక్తులు, వారికి ఉన్న సంపదను బట్టి సమర్పించడం ద్వారా కోట్లాది రూపాయలు వనరులు వస్తున్నాయి. దానిలో అవకతవకలు జరుగుతున్నాయని వినికిడి. భక్తులు ఇచ్చే కానుకలు గాని, ఏవైనా పారదర్శకంగా ఉంచాల్సిన బాధ్యత తి.తి.దే. వారి మీద ఉందని చెబుతున్నాను. అసలు ఎవరేమిచ్చారో, దేవస్థానానికి ఏమి వస్తున్నాయి, దేవుడికి ఏమేమి వస్తువులు ఉన్నాయనేది మనకు తెలియని పరిస్థితి ఉంది. అసలు దేవుని సంపద ఏం వుంది? ఎన్ని వజ్ర కిరీటాలు ఉన్నాయి? ఆభరణాలు ఏమిటి, ఎప్పుడు ఏమి చేస్తారనేవి అంతా పారదర్శకంగా ప్రజానీకానికి ఉంటే, అందరూ కూడా దేవదేవుని చూసి తరించే అవకాశం ఉంటుంది కాబట్టి, దీని విషయంలో గౌరవ మంత్రి గారు ఆయనకు ఉన్న ఆభరణ సంపద, ప్రజలకు తెలిసే విధంగా పారదర్శకంగా ఉండాలని, కాబట్టి సెక్యూరిటీ విషయంలో ఏ విధమైన కాంప్రమైజ్ కాకుండా ఉండాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యాం : అధ్యక్షా, ఈ మధ్య నేను వేసిన క్వశ్చన్, పద్మరాజు గారు కూడా రెయిజ్ చేశారు, అది అడ్మిట్ కాలేదు. మన రాష్ట్ర పతి ప్రతిభాపాటిల్ గారు తిరుపతి వచ్చినపుడు అమృతోత్సవం సందర్భంగా తిరుపతి దేవస్థానం నగలను ప్రదర్శనకు పెడుతున్నామని చెప్పి, ప్రదర్శనకు అంతా సిద్ధం చేసి, సెక్యూరిటీ ప్రాబ్లెమ్ అని చివరి నిముషంలో మానుకున్నారు. మేము దేవస్థానం వారిని ఏమడిగేమంటే, స్వామి వారి నగలను మీరు కనీసం వెబ్‌సైట్‌లో నైనా పెట్టండి, ప్రతి నెలా దాని స్వరూప స్వభావాలను, వాటి విలువలను, ఆ విధంగా పెట్టడం ద్వారా, పారదర్శకంగా ఎన్ని నగలు ఉన్నాయనేవి తెలుస్తాయని అడిగేము. దానికి జవాబు లేదు. అధ్యక్షా, మీ ద్వారా అడిగేది, ఆ నగలకు ఒక కమిటీ ఉంది. వారానికి ఒకసారి ఈ కమిటీ వాటిని పరిశీలించి రిజిస్టరులో సంతకం

పెట్టాలి. కాని ఎవరూ పరిశీలించడం లేదు. సంతకాలు మాత్రమే జరుగుతున్నాయి. ఒక్క శేషాద్రి అనే బయటి వ్యక్తిని తీసుకువచ్చి, ఆయన అధీనంలో మొత్తం నగలు, రక్షణ అనేవి పెట్టారు. ఆయన చేతిలో ఉంటాయి. ఈ పరిస్థితులలో అంత విలువ కలిగిన నగల విషయంలో ఏ రకమైన నమ్మకం ఉంటుందో మీ ద్వారా క్లారిఫై చేయమని, వెబ్‌సైటులో పెడతారా అని అడుగుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, ప్రైవేటు ఇంట్రెస్టు లిటిగేషన్ ద్వారా మేటర్ సబ్‌జుడిస్‌గా ఉన్న మాట వాస్తవమే. కాని విజిలెన్స్ రిపోర్టు సభ ముందు ఉంచగలరా అని మినిస్టరు గారిని అడుగుతున్నాను. సిబిసిఐడి ఎంక్వయిరీ అయిపోయింది. సభ్యులందరికీ తెలియజేసేందుకు సభలో ఉంచగలరా? ఇది ఒకటవ ప్రశ్న.

రెండవది, 10వ తేదీన నిందితులుగా కనుక్కున్న వారిని సస్పెండు చేశారు. ఆఘమేఘాల మీద కేవలం కొంతమంది ఉద్యోగస్థులు అలజడి చేశారనే ఉద్దేశ్యంతో, బోర్డు మీటింగు ఏర్పాటు చేసి, వెంటనే సస్పెన్షనును ఎత్తివేసి, ఐఎఎస్ ఆఫీసరైన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేసిన కారణాలు వారు చెప్పగలరా?

మూడవది, ఇంత సెక్యూరిటీ ఉన్నప్పటికీ గుడిలోపలికి ఒక ఆగంతకుడు వెళ్లి, సెక్యూరిటీ నిబంధనలు కూడా అతిక్రమించి, ఫొటోగ్రాఫ్ తీసి, ఆ ఫొటోని ఎస్ఎంఎస్‌ల ద్వారా తన స్నేహితులందరికీ పంపించిన మాట వాస్తవం కాదా? వారి పైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారో తెలియజేయగలరా?

శ్రీ జె. రత్నాకర రావు : గౌరవ సభ్యులు నగల గురించి ఎప్పుడూ నన్ను అడగలేదు, నేను చెప్పలేదు. గౌరవ సభ్యులు అడిగిన దానికి, ఎన్ని నగలు ఉన్నాయి, ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయి అనేవి ఎవరికీ తెలియని పరిస్థితి. ఇక్కడున్న వారికి కూడా తెలియని పరిస్థితి అన్నారు. ఇది వాస్తవంగా నాకు కూడా తెలియదు. నిజమైన మాట. రోజూ ఎందుకు పోయి చూస్తాము? వాస్తవమైన ముచ్చట. నేను కూడా పోయి చూడలేదు ఎన్ని కోట్ల నగలున్నాయనేది.

శ్రీ కె. బాపిరాజు : తెలియడం కూడా మంచిది కాదు.

శ్రీ జె. రత్నాకర రావు : పాత దేవాదాయ శాఖ మంత్రి గారు చెబుతున్నారు, తెలియడం కూడా మంచిది కాదని. తెలుసుకునే ప్రయత్నం కూడా చేయను. అయితే వెబ్‌సైటులో పెట్టే ప్రయత్నం చేస్తాము. ఎందుకంటే అందరూ చూడటానికి అవకాశం ఉండాలనేదే మా కోరిక. ఈ మధ్య వీటి మీద కొన్ని సందేహాలు వచ్చాయి. పరిశీలిస్తున్నాము. వారు చెప్పారు దేవస్థానం లోపలికి పోయి, ఫొటోలు తీశారని. అతను టీవీకి సంబంధించిన వ్యక్తి. అతని వెంట వచ్చాడు. ఆయన వెళ్లే ముందు జేబులు చూడటం జరిగింది. ఆయన డబ్బులోపల సెల్‌ఫోను పెట్టి తీసుకువెళ్లాడు. సెల్‌ఫోను కనపడలేదు. అతనిని అరెస్టు చేయడం జరిగింది. ఇన్వెస్టిగేషనులో ఆయన స్టేట్‌మెంటు కూడా ఇచ్చాడు, తప్పు చేశానని. నోట్లలో పెట్టి తెచ్చానని చెప్పడం జరిగింది. ఆయన మీద యాక్షను తీసుకుని, కేసు కూడా బుక్ చేశాము.

ఇది కాకుండా ఇంకా చాలా విషయాలు సెక్యూరిటీ గురించి మాట్లాడేరు. 1200 మందిని దీని కోసం నియమించే ఆలోచన ఉంది. ఎక్కడెక్కడ ఏం జరుగుతోంది తెలియడం కోసం కేంద్రాలు కూడా పెట్టాం. రోజూ రెండు లక్షల మంది జనాభా వస్తున్న సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగడం లేదు.

మ. 12.00

తిరుమల తిరుపతి దేవస్థానం వారు చూస్తున్నారు. ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేశారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అటానమస్ బాడీ. దానికి ఛైర్మన్ ఉంటారు. ఆ బోర్డు ఎమర్జెన్సీ మీటింగ్ నిర్వహించి ఉద్యోగుల సస్పెన్షన్స్‌ని రివోక్ చేశారు. అది మా దృష్టికి కూడా వచ్చింది. అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, 2001 నుండి నేటి వరకు వచ్చిన కేసుల్లో కొంత మందికి, వారికి ఉన్న కోడ్ ద్వారా శిక్ష పడింది. అదీ కాకుండా, ఇంకా నేరారోపణలు ఉన్నాయనే అనుమానంతో వీరిని సస్పెండ్ చేయడం జరిగింది. ట్రస్ట్ బోర్డు రిజల్యూషన్ పాస్ చేశారు. అక్కడ ఉన్న ఉద్యోగులు చాలా రోజుల తరువాత వీరిని సస్పెండ్ చేయడమేమిటని స్ట్రైక్ చేశారు. నిబంధనల ప్రకారం వారి సస్పెన్షన్‌ని రివోక్ చెశారు. అక్కడ జరిగే ప్రతి విషయం మా దృష్టికి రాదు. అది అటానమస్ బాడీ. వారు రిజల్యూషన్ చేసుకొని ఆ కాపీని మాకు పంపిస్తారు.

**సభా సమక్షంలో ఉంచిన పత్రములు**

1. A copy of the Annual Report and Accounts of Northern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2006-2007, as required under Section 617, 619 (A) and 619 (B) of the Companies Act, 1956.

2. A copy of the 32nd Annual Report of Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2005-2006, as required under Section 619 (A) of the Companies Act, 1956.

**సంతాప ప్రతిపాదన**

'' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ వై.సి. రంగారెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ రంగారెడ్డి గారు నెల్లూరు జిల్లాలోని నాయుడుపేట దగ్గర మర్రిపల్లి గ్రామంలో 1933 సంవత్సరము జూన్ మాసములో జన్మించారు. వీరు లా డిగ్రీ పూర్తి చేశారు. వీరు 1964 సంవత్సరంలో జనసంఘ్ పార్టీ తరపున పట్టభద్రుల నియోజకవర్గం నుండి శాసన మండలి సభ్యునిగా ఎన్నిక అయ్యారు. 1970 లోనూ 1982లోను మరలా వీరు శాసన మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు కొంత కాలంపాటు వింజమూరులోని వై.ఆర్.జూనియర్ కళాశాల కరస్పాండెంట్‌గా మరియు నెల్లూరులోని జి.వి.ఆర్. కళాశాల కరస్పాండెంట్‌గా పనిచేశారు. వీరు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ మెంబరుగా పనిచేశారు. నెల్లూరులోని అతి పెద్దదైన 200 పడకల జయభారత్ ఆసుపత్రి స్థాపనకు వీరు కృషి చేశారు.

వీరు 2008 సంవత్సరము ఆగస్టు 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరము.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది.)

MR. CHAIRMAN : Now the House is adjourned for tea-break for fifteen minutes.

(The House then adjourned at 12.04 p.m. for tea-break for fifteen minutes)

మ.12.20

**(The House re-assembled at 12.26 p.m. with the Hon'ble Chairman in the Chair)**

సందేశము

**2008,** సెప్టెంబరు **1**వతేదీన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లుల గురించి

**MR.CHAIRMAN:** I have received the following message from the Hon'ble Speaker, A.P. Legislative Assembly.

"In accordance with the Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy in each of the following Bills as passed by the Legislative Assembly on 1st September, 2008 and signed be me:

1. The Andhra Pradesh University of Law Bill, 2008 (L.A. Bill No. 26 of 2008)

2. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2008 (L.A. Bill No. 27 of 2008)

3. The Hyderabad Metropolitan Development Authority (Amendment) Bill, 2008 (L.A. Bill No. 28 of 2008).

4. The Andhra Pradesh Municipal Tramways (Construction, Operation and Maintenance) Bill, 2008 (L.A. Bill No. 30 of 2008)

The above bills will be taken-up on 04th September, 2008 in the evening. Amendments to the above Bills will be received up to 4.30 p.m. to-day.

ప్రత్యేక ప్రస్థావనలు

1. గుంటూరు జిల్లా నాగభైరవవారి పాలెంలో ఉచితంగా ఇవ్వబడిన భవనము, స్థలముల సద్వినియోగం గురించి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, గుంటూరు జిల్లా పెదపాడు మండలం , నాగభైరవ వారి పాలెంలో ప్రత్తిపాడు సుబ్బయ్య అండ్ రంగమ్మ ఉన్నత పాఠశాలకు రూ. 14 లక్షల విలువ చేసే భవనము, స్థలము ఉంటే జిల్లా పరిషత్తు వారు అడిగితే వారు దానం చేశారు అధ్యక్షా. కాని అక్కడ హైస్కూలు పెడతామని చెప్పి అక్కడ పెట్టకుండా అర కిలో మీటరు దూరంలో అద్దె భవనంలో పెట్టారు. ఇప్పుడు ఆ భవనం ఊరకనే వుంది. వారి భవనాన్ని వారికి వాపస్ ఇవ్వలేదు. లేదా ఒక హాస్టలు గాని, ఒక ఎలిమెంటరీ స్కూలు గాని, అప్పర్ ప్రైయిమరీ స్కూలు గాని ఏమీ పెట్టకుండా, రూ. 14 లక్షలు విలువ చేసే స్థలం నిరుపయోగంగా వుంచారు. మీ ద్వారా విద్యా

శాఖా మంత్రి గారికి తెలియజేస్తున్నారు. వారు చొరవ తీసుకుని ఆ భవనాన్ని సద్వినియోగం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆ స్థలాన్ని అక్కడి వారు ఉచితంగా ఇచ్చారండీ.

ఈ రోజు 1998 వ సంవత్సరపు డిఎస్‌సి క్వాలిఫైడ్ టీచర్సు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. వాళ్లు తమ డిమాండ్సును ప్రభుత్వానికి చాలా సార్లు చెప్పారు. వాళ్లవి చాలా న్యాయమైన డిమాండ్సు. కేవలం రూ. 5 వేల జీతం ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ రకంగా వారికి జీతం ఇచ్చి ప్రతి సంవత్సరం వారిని తీసి వేయకుండా రెగ్యులర్‌గా వుంచాలని వారి కోరిక. వారు రెగ్యులర్ అపాయింట్ మెంట్‌ను గురించి కూడా అడగడం తాత్కాలికంగా మానుకున్నారు. వారిది చాలా న్యాయమైన కోరిక కాబట్టి విద్యా శాఖా మంత్రి గారు తీర్చాలని తమ ద్వారా కోరుతున్నాను. దీనిని కూడా విద్యా శాఖా మంత్రి గారికి తమ ద్వారా ఇస్తున్నాను.

మ. 12.30, 12.40

## 2. రాష్ట్రంలో ఎరువుల కొరత గురించి

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, రైతాంగానికి సంబంధించి ముఖ్యంగా ఎరువుల సప్లై గురించిన విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకురావాలని అనుకున్నాను. సుమారు 14 జిల్లాలలో వర్షాలు వచ్చినందు వల్ల దీనికి డిమాండ్ వచ్చింది. రైతులు రెండు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకటేమిటంటే, రియల్ షార్టేజ్. వీళ్లు కావాలని అలజడి సృష్టిస్తున్నారు. నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే, ఎరువులకు సంబంధించి వచ్చిన షార్టేజ్ పెద్ద షార్టేజ్ కాదు. పెరిగిన డిమాండ్ మనకు యాక్సెప్టబుల్. 20 ఎకరాలున్న రైతులు వంద బస్తాల ఎరువు కావాలని అంటున్నారు. వారికి, మీరు ముందు ఒక అరవై బస్తాలిచ్చి ఆపెయ్యండి. అయిదు ఎకరాల లోపున్న రైతులకు ఏ ఇబ్బందీ కలగకుండా ఎరువులు ఇవ్వండి. పెద్ద రైతులు ఇరవై రోజులు ఆగి తీసుకోవడానికి అవకాశం ఉంది. డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలి. చిన్న కారు రైతులు ఎక్కువ సేపు క్యూలో నించోలేకపోతున్నారు. రెండవది ఏమిటంటే, రాజకీయ ఉద్యమం. రాజకీయం ఉద్యమం గురించి మనం మాట్లాడలేదు. చాలా మంది బాధ్యత కలిగిన మంత్రులున్నారు. ఇప్పటికైనా రఘువీరారెడ్డి గారు, ముఖ్యమంత్రి గారితో మాట్లాడి బాధ్యత కలిగిన డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చెయ్యాలని తెలుపుతున్నాను. ఈ స్థితిలో మనమున్నామని ప్రభుత్వానికి తెలియజేయవలసిన అవసరం ఉంది. బయట చాలా ఆందోళన జరుగుతుంది. ఎక్కువ మంది రైతులు ఎరువుల కోసం వచ్చినప్పుడు పోలీసులు వారి పై లాఠీ ఛార్జ్ చేయక తప్పడం లేదు. ఇది మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఎరువుల కొరత, ఆహారధాన్యాల ఉత్పత్తి, కరెంట్ కోత విషయాల పై చర్చచేసుకుందామని బి.ఏ.సిలో అనుకున్నాము. ఈ విషయమై ప్రభుత్వ అభిప్రాయం చెప్పవచ్చు. మా అభిప్రాయం కూడా చెబుతాము.

**లఘు చర్చ**

**ప్రభుత్వ భూముల అమ్మకం, కోస్టల్ కారిడార్, ప్రత్యేక ఆర్థిక మండళ్ళ గురించి.**

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్న భూసేకరణ, భూముల అమ్మకాల విషయాలలో కారిడార్ల పేరు మీద కంపెనీలకు భూములను కట్టబెడుతోంది. ఎస్.ఇ.జెడ్ల పేరుతో ఈ ప్రభుత్వం తమకు కావలసిన వాళ్లకు నేరుగా భూములను కట్టబెడుతుంది. వీటి మీద సభలో పూర్తి స్థాయిలో చర్చ జరగడానికి మీరు నాకు అవకాశం

ఇవ్వడం సంతోషదాయకం. గతంలో కొత్త అప్పులు తెచ్చి, కొత్త పరిశ్రమలు నెలకొల్పడం కంటే ప్రస్తుతం వృధాగా పడి ఉన్న పరిశ్రమల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచి, వాటిని ఉపయోగించుకొని అమలులోకి తేవడం వివేకవంతమైన పని. " మొత్తం పరిశ్రమలను ఏర్పాటు చెయ్యడంతోపాటు ఇప్పటికే, మూత పడిన పరిశ్రమలను పునరుద్ధరిస్తాము, ఎక్కువ అదనపు పెట్టుబడి లేకుండానే మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించడానికి, ఆదాయవనరులను పెంచడానికి పారిశ్రామిక సదుపాయాలను వినియోగించడానికి చర్యలు తీసుకుంటాము". అధ్యక్షా, ఇది ఎప్పుడైనా, ఎక్కడైనా విన్నారా అని మీ ద్వారా రెవెన్యూ మంత్రి గారిని, ఇక్కడున్న మంత్రులను అడుగుతున్నాను. ఇది ఎప్పుడైనా, ఎక్కడైనా విన్నట్లు గాని, చదివి నట్లు గాని ఈ మంత్రులకు అనిపిస్తుందా అని అడుగుతున్నాను. వీళ్లు అధికారంలో ఉన్నారు కాబట్టి మరచిపోయి ఉండొచ్చు. గత ఎన్నికల కంటే మొదలు కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టోలో, రిఫార్మ్ తీసుకొచ్చే దానిలో భాగంగా దీనిని పొందుపరిచారు. దాని తరువాత, "ప్రత్యేక ఆర్థిక మండళ్ల కోసం జరిపే భూసేకరణ, వ్యవసాయోత్పత్తులను ప్రభావితం చెయ్యకూడదు, తప్పని పరిస్థితులలో రైతుల భూములను తీసుకోవలసి వస్తే, వారికి తగిన పరిహారం చెల్లించాలి" అని కాంగ్రెస్ పార్టీ అదినాయకురాలైన శ్రీమతి సోనియాగాంధి గారు నైనాటాల్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇక మన ముఖ్యమంత్రి గారి విషయానికి వస్తే,'' మా ప్రభుత్వ హయాంలో రైతులను రోడ్ల మీద పడెయ్యము, పరిహారం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తాము. వ్యవసాయ యోగ్యం కాని భూములను ఎస్.ఇ.జెడ్లకు అనుమతిస్తాము. ప్రత్యేక ఆర్థిక మండళ్లను నెలకొల్పే వారు మానవతా కోణంలో ఆలోచించాలి. రైతులతో స్వచ్ఛంద ఒప్పందాల రూపేణా మాత్రమే భూసేకరణ జరపాలి, మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర చెల్లించాలి" అని అన్నారు. ముఖ్యమంత్రి గారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మాట్లాడిన మాటలు పై ఈరోజు ఒక్క పర్సెంట్ కూడా అమలు జరగడం లేదు. ఇది ఎందుకు అమలు జరగడం లేదని ప్రశ్నిస్తుంటే నోళ్లు మూయిస్తున్నారు. ముఖ్యమంత్రి గారు, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో జరుగుతున్న వివిధ అక్రమాలను, అవినీతిని ముందుకు తెస్తున్న వారి పై కేసులు పెడుతున్న విషయాన్ని కూడా సభ ద్వారా సభ్యుల దృష్టికి, మీ దృష్టికి తీసుకొస్తున్నాను. రాష్ట్రంలో ఎవరికి భూ కేటాయింపులు జరిపారో, ఏ రకంగా భూములు కేటాయిస్తుందో ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటివరకూ రాష్ట్రంలో 95 ఎస్.ఇ.జెడ్లకు పర్మిషన్ ఇచ్చారు. ఎస్.ఇ.జెడ్ల పేరు మీదభూములను సేకరించారు. ఆ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని , వివిధ రకాలుగా భూములు కేటాయించుకున్నాయి. ఆ భూములలో కంపెనీలు ప్రారభించకపోనూ, ఉద్యోగాలు కల్పించకపోనూ, ఆ సంస్థలు వారికి కేటాయించిన భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని చేస్తున్నాయి. ఇది ప్రభుత్వం దృష్టికి రావడం లేదా? ఎస్.ఇ.జెడ్లను మానిటరింగ్ చెయ్యడానికి మెన్, మెకానిజం ప్రభుత్వం దగ్గర ఉన్నాయా అని అడుగుతున్నాను. ప్రభుత్వం దగ్గర ఈ రకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా వారికి భూములను కేటాయించి, వాళ్లకు అప్పజెబితే, వాళ్ల ఇష్టారాజ్యంగా జరుగుతుంటే ఎందుకు ప్రభుత్వం పరిశీలించడం లేదని అడుగుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఎస్.ఇ.జెడ్ల పేరు మీదే కాకుండా సాగునీటి ప్రాజెక్టుల పేరు మీద పేద రైతుల భూములను ప్రభుత్వం సేకరించింది. కాంట్రక్టర్లు వాళ్ల అగ్రిమెంట్‌ను వయోలేట్ చేసినా జీవోల మీద జీవోలిచ్చి, కాంట్రాక్టర్లకు వచ్చే నష్టాన్ని పూడ్చడం కోసం చూస్తోంది. మేము ఈ ప్రాజెక్టులని కట్టి చరిత్రలో నిలిచిపోతామని చెప్పుకుంటున్నారు. ఆ ప్రాజెక్టుల కోసం భూములను త్యాగం చేసిన రైతులను ఈ ప్రభుత్వం ఎందుకు ఆదుకోవడం లేదని అడుగుతున్నాను. ఈ రోజు వరకూ వాళ్లకు కాంపెన్సేషన్ ఇవ్వలేదు. వాళ్లు ధర్నాలు చేస్తే వారి పై లాఠీ ఛార్జ్ చేస్తున్నారు. ముదిగొండలో అరపై గజాల ఇళ్ల కోసం ధర్నాలు చేస్తే, ఏ.కె. 47 గన్‌తో వారిని కాల్చి చంపారు. ఆ విధమైన చరిత్ర ఈ ప్రభుత్వానికి ఉంది. ఎస్.ఇ. జెడ్ల పేరు మీద వందల, వేల ఎకరాల భూములను కంపెనీలకు కట్టబెట్టింది. ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తుందో ఒకసారి పరిశీలించాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం విలువైన భూములను ఎస్.ఇ. జెడ్లకు కట్టబెడుతోంది. నేను ఒక ఎస్.ఇ.జెడ్ ఉదంతం చెప్పదలచుకున్నాను. ఎస్.ఇ.జెడ్లకు కేటాయించిన భూముల వివరాలను ప్రభుత్వంలో నెట్‌లో పెట్టింది. నెట్‌లోని వివరాలు తప్పో లేక అక్కడి భూసేకరణలో తప్పుందో మాకు అర్థం కావడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జగిత్యాల కోనపల్లి గ్రామంలో దాదాపు వెయ్యి ఎకరాలు తీసుకొని కంపెనీలకు కట్టబెట్టడం జరిగింది. ప్రభుత్వం ప్రకటిస్తున్న దాంట్లో 101 హెక్టార్లకు మాత్రమే ఎస్.జి.జెడ్ క్రింద సేకరించినట్లు ఉంది. అంటే 250 ఎకరాలు మాత్రమే. ఫీల్డ్‌లో మాత్రం వెయ్యి ఎకరాలుంటే, దాదాపు 750 ఎకరాల పట్టా భూమి అయితే 250 ఎకరాలు ఇందిరమ్మ తాలుకా కేటాయించిన భూమి. అది భూ పట్టాలా ద్వారా పేదలకిచ్చిన భూమి. రైతుల నుండి ఏదైతే భూమి తీసుకున్నారో, అందుకు ఎకరానికి యాభై వేల రూపాయలు మాత్రమే వారికి కాంపెన్సేషన్ చెల్లించారు. పేదలకు పట్టాలిస్తే, మన రాజా గారు మాత్రం పట్టాలను గుంజుకున్నారు. ఇందిరమ్మ పథకం ద్వారా పేదలకు కేటాయించిన భూములను ఈ ప్రభుత్వం ఎస్.ఇ.జెడ్ల పేరు మీద సేకరించి, అవి బడా బాబులకు కట్టబెడుతున్నారు. దాదాపు ఇరవై లక్షల రూపాయలకు ఎకరం భూమిని అమ్ముకున్న ఈ ప్రభుత్వం, కేవలం పద్దెనిమిది వేల రూపాయలకు వారికి కేటాయించారంటేనే, మనం అర్థం చేసుకోవాలి. ఆ గ్రామంలో ఒకరు చనిపోతే, వారిని పూడ్చడానికి శ్మశానం లేకపోతే ఆ శవాన్ని చెట్టుకు వేలాడదీశారు. అయినా ఈ ప్రభుత్వానికి కనికరం రాలేదంటే, ఈ ప్రభుత్వం ఏ రకంగా పనిచేస్తుందో అర్థం చేసుకోవాలి. ఈ ప్రభుత్వం ఏదైతే భూమిని ఎస్.ఇ.జెడ్లకు కేటాయించిందో, ఆ ఎస్.ఇ.జెడ్ల కంపెనీలు వాళ్లు ఏ విధంగా పెట్టుబడి పెట్టిందో ఈ సభకు చెప్పవలసిన అవసరం ఉంది. పూర్తి సమాచారాన్ని అందించాలి.

(మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు సేవ చేయ్యాలని చాలా సంస్థలను ఏర్పాటు చేసుకుంది. ఏ.పి. హౌసింగ్ బోర్డ్ ఉంది. పేదలకు, మధ్యతరగతి వారికి ఇళ్లు కట్టించడం కోసం ఏ.పి. హౌసింగ్ బోర్డును ఏర్పాటు చేసింది. ఈ రోజు దానిని గాలికి వదిలేశారు. ఇంతవరకూ పేదలకు పట్టా ఇళ్లు కాని, మధ్యతరగతి వారికి ప్లాట్స్ కేటాయించడం వదిలేసి, బజార్ల మీద పడి, ఊర్ల మీద పడి, ఊర్లకు ఊర్లు వాళ్లు హ్యాండోవర్ చేసుకొని ఆక్షన్ పేరుతో ఆ ఊళ్లలోని స్థలాలను అమ్మి ప్రభుత్వ ఖజానాను నింపోతోంది. హుడా, తుడా, వుడా ఈ విధంగా ఏ సంస్థలను పరిశీలించినా అక్కడ ఉండే పట్టణాల అభివృద్ధిని, అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని గాని ఏర్పాటు చెయ్యడం వదిలేశాయి. ఆ విధంగా వదిలేసి ఎక్కడ ఖాళీ భూములున్నాయి, ఆ భూములను అమ్మడం ఎట్లా, ప్రభుత్వ ఖజానా నింపడం ఎట్లా అని చుస్తున్నాయి. ఈ అమ్మే భూములు కూడా ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, వాళ్ల బంధువులకు, వాళ్ల కుటుంబాల వారికి, వాళ్లకు కావలసిన వాళ్లకు, వాళ్లను అప్రోచ్ అయిన కంపెనీలకు కట్టబెట్టడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. దీనిని మీరు ఒకసారి పరిశీలించాలి. ఆఖరికి రాజీవ్‌స్వగృహ, పర్యాటక శాఖ ఈ విధంగా ప్రభుత్వంలో ఉన్న ఏ శాఖను పరిశీలించినా, వాళ్ల స్వంత వ్యవహారాలే చేస్తున్నాయి తప్ప ఈ ప్రభుత్వం వాటికి నివేదించిన విధానాలను, వారికి కేటాయించిన పనులను ఏ మాత్రం చెయ్యడం లేదు.

అధ్యక్షా, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఉంది. అది రాష్ట్రంలోని ప్రభుత్వ భూములు, ప్రజల భూములు, విలువైన భూములు ఎక్కడున్నాయో వెతికి, సర్వే చేసి వాటిని తీసుకొని అమ్మే టార్గెట్‌ను పెట్టుకుంది. ఆ సంస్థలు వాటికి కేటాయించిన పనిని చెయ్యకుండా ఈ విధంగా చేస్తున్నాయి. ఈ టార్గెట్‌ల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టాము, ఈ రాష్ట్రాన్ని స్వర్ణమయం చేస్తామని ఈ

ప్రభుత్వం చెప్పింది. లక్ష కోట్ల బడ్జెట్‌లో ప్రణాళికా బద్ధంగా కేటాయించిన బడ్జెట్ 48 వేల కోట్ల రూపాయలు మాత్రమే. దాంట్లో 12 వేల కోట్ల రూపాయలు భూములను అమ్మి ఖజానా నింపుకునే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. ఎక్కడైనా, ఉన్న వనరుల పై ఉత్పత్తి తీసుకొని ఆదాయం పెంచుకుంటారు. కాని, ఉన్న ఆస్థులను అమ్మి సంసారం నడిపే వారిని ఏమంటారు? మీరు ప్రజల ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు ధర్మకర్తలే కాని ఓనర్లు కారు. కాని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఓనర్లు లాగ ప్రవర్తించి రాష్ట్రంలోనున్న ఆస్తులను తెగనమ్మే ప్రయత్నం చేస్తుంది. 5 సంవత్సరాలు ప్రజల ఆస్తులను కాపాడడానికి ఎన్నుకోబడిన ధర్మకర్తలే గాని మీరు ఓనర్లు కాదని తెలియజేస్తున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, వైండప్ చేస్తాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, ఈరోజు ......

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, అధ్యక్షా .........

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్: కూర్చో, కూర్చో.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇరవై నిమిషాల టైం అని అనుకున్నాము. 20 నిమిషాలని విప్ గారు మేము మాట్లాడుకున్నాము.

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్: ఈ లిస్ట్ ఛైర్మన్ గారు ఇచ్చారు. ఇందులో టైమింగ్స్ ఉన్నాయి. అందరికీ చూపిస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు: ఛైర్మన్ గారి ఆదేశాలతో మీరు చేస్తున్నారు. అతనికి మాట్లాడే అవకాశం ఇస్తే, కంక్లూడ్ చేస్తారు.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో 95 ఎస్.ఇ.జెడ్లు వచ్చాయి. ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేట్ ఆస్తులు అన్నీ కలిపి 97 వేల ఎకరాలను అన్యాక్రాంతం చేసింది. వారికి కావలసినవారికి కట్టబెట్టింది. 95 ఎస్.ఇ.జెడ్లకు సంబంధించి ఎంత భూమిని ఈ ప్రభుత్వం కేటాయించింది? ఆ ప్రభుత్వం భూములను తీసుకునే ముందు ఎస్.ఇ.జెడ్లు ఏ విధమైన హామీలిచ్చాయి? ప్రభుత్వం నుండి భూములు తీసుకున్న తరువాత ఎస్.ఇ.జెడ్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో ఆ వివరాలు సభకు చెప్పవలసిన అవసరం ఉంది. నేను ఒకే ఒక ఉదాహరణ చెబుతాను. బ్రాహ్మిణి స్టీల్స్ పేరుతో కడప జిల్లాలోభూమిని కేటాయించారు. 18 నెలలో ఆ కంపెనీని పూర్తి చేసి, ప్రొడక్షన్ తీసుకొచ్చి, కొన్ని వేల మంది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు వరకూ కాంపౌండ్ వాల్‌ని కూడా పూర్తి చెయ్యలేదు. బోదెపల్లిలో ఎస్.ఇ.జెడ్ల పేరు మీద రైతుల భూములను ప్రభుత్వం తీసుకొని ఆ కంపెనీలకు కట్టబెట్టింది. వాళ్లకు ఆ భూములను అమ్ముకునే పూర్తి హక్కును కల్పించారు. కాని, ఆ గ్రామాలలో 350

కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. వారి భూములను గుంజుకొని 200 గజాలతో ఇళ్ల పట్టాలిచ్చారు. అందులో ప్రభుత్వం పెట్టిన కండిషన్స్ తెలుసా? ఈ పట్టాలను ట్రాన్స్‌ఫర్ చెయ్యడం, అమ్ముకోవడం, ఇతరత్రా ఏ పర్పస్‌కి ఉపయోగించుకోకూడదని కండిషన్స్ పెట్టారు. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఏ విధంగా అభినందించాలో మాకు అర్థం కావడం లేదు. పేదల భూములను లాక్కొని బడాబాబులకు కట్టబెడుతున్నారు. ఈ ప్రభుత్వం పేదల భూములను గుంజుకొని, పేదల ఆస్తులను గుంజుకొ ని, వాళ్ల ఖజానా నింపుకుంటూ, పేదలకు ఎలాంటి హక్కు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఏ విధమైన చిత్తశుద్ధి ఉందో దీనిని బట్టి అర్థం అవుతుంది. ఎస్.ఇ.జెడ్లకు భూములు కేటాయించినప్పుడు ఆ కంపెనీలు ఎన్ని ఉద్యోగాలిస్తామన్నారు, ఎంత పెట్టుబడి పెడతామన్నారు ఆ వివరాలను పూర్తిగా చెప్పాలని కోరుతున్నాను. పెట్టుబడి పెట్టని కంపెనీల భూముల కేటాయింపును రద్దు చేసే అవకాశం ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. అధ్యక్షా, ఏ.పి తెలంగాణా ఏరియా, ఎలిమినేషన్ ఆఫ్ స్టేట్ ల్యాండ్ అండ్ ల్యాండ్ రెవెన్యూ రూల్స్, 1977 - ఏ.పి ల్యాండ్ రెవెన్యూ చట్ట ప్రకారం, ప్రభుత్వం కేటాయించిన భూమిని నిర్ణీత కార్యక్రమాలకు మాత్రమే వాడాలి. అందుకు భిన్నంగా ఉపయోగిస్తే వెనక్కి తీసుకునే అధికారం రాష్ట్రప్రభుత్వానికి ఉంది. ఈ రాష్ట్రంలో ఎస్.ఇ.జెడ్లకు కేటాయించిన భూములు, ప్రభుత్వం ఉదారంగా భూములు ఏవైనా కంపెనీలకిస్తే, ఆ విధంగా స్పెసిఫిక్ పర్పస్‌కి ఉపయోగించకుండా వేరే పర్పస్‌కి అంటే రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఉపయోగించుకుంటే ఈ ప్రభుత్వం చర్య తీసుకుందా అని సూటిగా అడుగుతున్నాను.

అధ్యక్షా, కీ.శే శ్రీ పి. జనార్థన రెడ్డి గారు బ్రతికున్నప్పుడు అంటే, 2005వ సంవత్సరంలో హౌసింగ్ బోర్డ్ మీద సభా సంఘాన్ని వేశారు. ఆ సభా సంఘం మొన్న రిపోర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డ్ రెసిడెన్షియల్ టౌన్‌షిప్ అభివృద్ధికి కాకుండా వాణిజ్య ప్రాజెక్టులు, సెజ్‌ల కోసం సైతం ప్రైవేట్ కంపెనీలకు భూములు కేటాయిస్తుంది.

మ. 12.50

తద్వారా అందుబాటు ధరలకు, నివాస సౌకర్యాలను కల్పించాలనే తన ప్రాథమిక లక్ష్యానికి హౌసింగ్ బోర్డు దూరమైయ్యింది. అల్పాదాయ వర్గాల వారికి ఇంటి నిర్మాణం కోసం సేకరించిన భూమిని, బోర్డు చౌక ధరలకు ప్రైవేటు సంస్థలకు ధారాదత్తం చేయడం, దానిపైన ఏవిధమైన నియంత్రణా లేకపోవడం, అంతిమంగా ఆయా సంస్థలకు బాగానే లాభాలను చేకూర్చింది. సామాన్యులకు మాత్రం నిరాశను మిగిల్చింది. అది సభా సంఘం అభిప్రాయం. అంటే ఈ రోజు ముఖ్యమంత్రిగారు అభిప్రాయంలో ఈ విషయాలు మైకు దగ్గర మాట్లాడితే సరిపోతుంది, వీటికి సభా సంఘాలు అవసరం లేదని చెప్పి పంపించిన దానిని సభలో చెప్పడాన్ని బట్టి, ఆరోజు మేము తప్పుగా అర్థం చేసుకున్నాము. నిన్న సభా సంఘం ప్రకటించిన నిర్ణయాన్ని చూసిన తరువాత ముఖ్యమంత్రిగారు సరైన ఉద్దేశంతోనే, తన ఆలోచనను, తనకు ఇబ్బంది కలిగించే ఏ సభలను గాని, సభా సంఘాలను గాని తాను క్షమించే దోరణిలో లేరన్న సంగతి మరోసారి స్పష్టమైయ్యింది.

ఈ రకమైన రిపోర్టులను సభా సంఘాలు ఇస్తూ ఉంటే, మరోవైపు ఈ సభా సంఘాలే అవసరం లేదని, ఏవైనా ఉంటే, కోర్టులు చూసుకుంటాయని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మేము ఒకటే అడుగుతున్నాము, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను కోర్టులలో ఛాలెంజ్ చేసే ఆవకాశం ఉన్నప్పుడు, ఈ చట్ట సభలెందుకు అధ్యక్షా, ఈ చర్చలెందుకు, ఈ ప్రతిపక్షాలు గాని, పత్రికలు గాని, పాత్రికేయులు గాని, వీళ్లందరూ అవసరం లేదు. ముఖ్యమంత్రిగారి ఇష్టారాజ్యంగా అయిదు సంవత్సరాలు నిర్ణయాలు తీసుకోమనండీ, ప్రతిపక్షాలు గాని, పత్రికలుగాని, ప్రజలుగాని కోర్టులకే వెళ్లతారు. ఇక చట్టాలు గాని, చట్ట సభలు గాని, ఇవేమీ అవసరం లేదు.

ముఖ్యమంత్రిగారి ఉద్దేశం ఆవిధంగా కనిపిస్తుంది కాబట్టి, ప్రభుత్వాన్ని మేము సూటిగా అడుగుతున్నాము అధ్యక్షా, గతములో చట్టసభలలో ఏదైనా ప్రతిపక్షాలుగాని, పత్రికలు గాని, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని గాని, ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను గాని, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, అక్కడికక్కడ సంబంధిత మంత్రులు నిర్ణయాన్ని ప్రకటించి, ప్రజలకు అందుబాటుగా అవసరమైన నిర్ణయాలను తీసుకున్న ఉదంతాలు చాలా ఉన్నాయి. కాని, దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వంలో మాత్రమే ఈ ముఖ్యమంత్రి గారు గాని, ఈ మంత్రులు గాని, ప్రతిపక్షం, పత్రికలు ఎవరు ఏమి మాట్లాడినా, మేము లెక్కచేయం, మేము తుంగలో తొక్కుతాం అన్నవిధంగా ఈ ప్రభుత్వ విధానం ఉంది. కాబట్టి, ఇప్పటివరకు కేటాయించిన భూములెన్ని, వాటిల్లో ఇస్తామన్న ఉద్యోగాలెన్ని, ఆ ఉద్యోగాలను ఇవ్వకపోతే, ఈ ప్రభుత్వం వాటిని క్యాన్సల్ చేసి మళ్లీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందా? లేదా? అనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.పద్మరాజు: అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వ భూముల అమ్మకం మీద, కోస్టల్ కారిడార్ మీద, సెజ్‌ల యొక్క అభివృద్ధి విషయంలో, ఈ చర్చలో నాకు అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా తమరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మరి ఈరోజు కోస్టల్ కారిడార్ గురించి ఒక్కసారి మనం చూసుకున్నట్లయితే, ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి ఈ నాలుగు జిల్లాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికాబద్ధంగా, ఆ ప్రాంతాలలో ఏవిధమైన పరిశ్రమలు పెడితే అభివృద్ధి జరుగుతుంది. ఆ అభివృద్ధి ద్వారా ఆ ప్రజానీకం యొక్క ఆర్థికాభివృద్ధి ఏవిధంగా పెరుగుతుంది, తద్వారా రాష్ట్రాభివృద్ధి ఏవిధంగా పెరుగుతుందనే సదుద్దేశంతో, ఈనాడు కోస్టల్ కారిడార్‌ని, దానికి కావలసిన విజన్ డాక్యుమెంట్‌ని తయారు చేయడానికి, అతి త్వరలోనే ఆ విజన్ డాక్యుమెంట్‌ని కూడా మన ముందుకు రాబోతుందనే విషయాన్ని ప్రభుత్వం తరఫున వెలిబుచ్చడం ఎంతైనా ప్రశంసనీయమని, కోస్టల్ కారిడార్ మీద దృష్టి సారించి, కోస్టల్ కారిడార్‌ని మరో గల్ఫ్ దేశంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నేను ఎంతైనా కొనియాడుతున్నానని మనవిచేస్తున్నాను.

ఈ కోస్టల్ కారిడార్ యొక్క విజన్ డాక్యుమెంట్స్, Incap వారు L & T Rambal అనే ఒక సంస్థకు ఇవ్వడం ద్వారా, దానిని ఒక ప్రణాళికాబద్ధంగా తయారుచేయడం ద్వారా, ఏవిధమైన లొసుగులు లేకుండా చక్కని డాక్యుమెంట్ ద్వారా మనం దానిని ముందుకు తీసుకువెళ్లాలనే ఆలోచనతో, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఈ ప్రాజెక్టు సమగ్ర రూపం దాల్చినట్లయితే, సుమారు రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు మన దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మాత్రమే కాకుండా, వివిధ దేశాల నుండి కూడా అనేకమంది పారిశ్రామికవేత్తలు, ఆ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించడం ద్వారా, వారికిచ్చిన రాయితీలను ఉపయోగించుకోవడం ద్వారా, అక్కడ ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా, ఈ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను పూర్తిగా సమూలంగా, కూకటివేళ్లతో పెకలించడానికి ఉపయోగపడుతుందని, నేను ప్రగాఢంగా నమ్మే వ్యక్తినని మనవిచేస్తున్నాను.

అదేవిధంగా, సాధరణంగా ఇదివరలో జరుగుతూ ఉండేది, తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెపుతూ ఉండేవారు. విదేశీ పెట్టుబడులను లక్షల కోట్లలో తీసుకువచ్చి, ఈ రాష్ట్రాన్ని స్వర్గం చేస్తానని ఎన్నోసార్లు మీ నాయకుడు చెప్పడం జరిగింది. అప్పుడు మేము కూడా దానిని ఆహ్వానించాం. కాని, మీరు చెప్పిన లక్షల కోట్ల రూపాయలలో ఎన్ని కోట్లు తీసుకువచ్చారో వక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండని

మనవిచేస్తున్నాను. దయచేసి, ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకుంటే, ఈ రాష్ట్రాభివృద్ధి కొరకు, ఏ నాయకుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాడు, ఎవరు అంకిత భావంతో పనిచేస్తున్నారు అనేది తేటతెల్లమవుతుంది. దయచేసి, అర్థం చేసుకోండి, దీనిని అపార్థం చేసుకోవద్దని మనవిచేస్తున్నాను.

ఈనాడు మన రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో గాని, వ్యవసాయ రంగంలో గాని, ఎంత అభివృద్ధి జరుగుతున్నది మీకు తెలియనిది కాదు. ఈ కోస్టల్ కారిడార్ ఉన్న ఈ నాలుగు జిల్లాలలో ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా గాని, విశాఖపట్నం జిల్లలో ఉన్న గ్యాస్ గాని, సహజ వాయువు గాని, అదేవిధంగా, పెట్రోలియం ఉత్పత్తులు గాని, ఎంతో అపారమైన వనరులనే విషయం గౌరవ సభ్యులకు తెలియనిదికాదని మనవిచేస్తున్నాను. మనం దానిని ఎంతవరకు ఉపయోగించుకుంటాం, ఏవిధంగా ఉపయోగించుకుంటే మన సంపద పెరుగుతుంది. తద్వారా రాష్ట్రాభివృద్ధి పెరుగుతుందనే విషయాన్ని ఒక్కసారి ఆలోచన చేయాలని మనవిచేస్తున్నాను. అదేవిధంగా, అటు పెట్రోలియం గాని, కెమికల్స్ గాని, పెట్రోలియం కెమికల్స్ గాని, ఇటువంటి ప్రాజెక్టులు రావడం ద్వారా అక్కడ ఆ ప్రాంతం యొక్క అభివృద్ధి పెరగడం ద్వారా, అక్కడి నాగరికతతోబాటు ఆ ప్రాంతంలోని ప్రజలందరూ కూడా సస్యశ్యామలంగా, ఆ ప్రాంతాలన్నీ పరిడవిల్లాలనే ఆలోచనతో, ఒక సదుద్దేశంతో, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని మనవిచేస్తున్నాను.

మరి, దీనిని అడ్డుకునే ప్రయత్నాలు దయచేసి చేయకండి. అభివృద్ధిలో ముందుకు వెళ్లుతున్న ఈ రాష్ట్రాన్ని అడ్డుకట్ట వేస్తే, రాబోయే తరాలు మిమ్ములను క్షమించవని మనవిచేస్తున్నాను. దయచేసి మీరు ఆలోచన చేయండి. ఈనాడు, కోస్తా ప్రాంతంలో ఉన్న మౌలికసదుపాయాల గురించి ఒక్కసారి ఆలోచన చేయండి. అక్కడ ఉన్న రోడ్ల నిర్మాణం చూడండి. ఇదివరలో మన రాష్ట్రానికి ఎవరైనా వచ్చి పరిశ్రమలను స్థాపించిన తరవాత మౌలికసదుపాయాలు కల్పించే ఆనావాయితీ ఉండేది, కాని, ఈనాడు కావలసిన మౌలిక సదుపాయాలన్నింటిని కూడా మనం వారికి రెడీమేడ్‌గా తయారు చేసి, మీరు రండి, ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించండి, తద్వారా మీరు అభివృద్ధి చెందండి, ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెందించండనే నానుడితో ముందుకు వెళ్లుతున్నాము.

దీనిలో కొన్ని కష్టసుఖాలు ఉంటాయి. ఒక పరిశ్రమ పెట్టినప్పుడు, మరి భూ సేకరణ అనేటువంటిది చాలా ప్రాముఖ్యమైన ముఖ్యమైన భూమిక. ఎంతోమంది నిరోధిస్తూ ఉంటారు, ఎంతోమంది ఎన్‌జివోస్ కూడా ప్రతిఘటించిన సంఘటనలు ఉన్నాయి. కాని, మీరు చూడండి, ఈ దేశంలో ఎక్కడ లేనివిధంగా, పునరావాస కార్యక్రమాల విషయంలో గాని, వారికిచ్చే ఆర్.ఆర్ ప్యాకేజ్ విషయంలో గాని, దేశంలో ఎక్కడా లేనివిధంగా, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఈ వ్యవహారంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారు.

మరి అన్ని విధాలుగా కూడా కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా, ఈ కార్యక్రమాలు చేపట్టడం ఒకెత్తు అయితే, మరి భూ– అమ్మకాలు చేస్తున్నారని చెపుతున్నారు అధ్యక్షా, మరి మీ హయాంలో 2002లోనే ప్రభుత్వ భూముల అమ్మకం మీ చేతచే ప్రారంభించబడిందని మనవిచేస్తున్నాను. కాని, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టి, అసెంబ్లీలో అప్రూవల్ తీసుకున్న తరువాతే, ఈ భూములను పారదర్శకంగా అమ్ముతుందని మనవిచేస్తున్నాను. ఇందులో లాలూచిలుగాని, ఏవిధమైన విషయాలు కూడా లేవని మనవిచేస్తున్నాను. ఈనాడు సెజ్‌ల విషయంలో, దేశంలో ఉన్న సుమారు 500 సెజ్‌ల్లో 96 సెజ్‌లు ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. వాటిలో ఇప్పటికే సుమారుగా 36 సెజ్‌లకి వివిధ స్థాయిలలో అప్రూవల్ కూడా ఇవ్వడం జరిగింది.

ఇప్పటికే 16 వేల 7 వందల ఎకరాల భూమిని కూడా వారికి అప్పగించడం జరిగింది. దీనిద్వారా 50 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తాయి. దయచేసి అర్థంచేసుకోండి, పురిటిలో ఉన్న బిడ్డని, పురిటిలోనే చంపాలనుకుంటే, అది సాధ్యకాదని మనవిచేస్తున్నాను. మన ఆశయాలు, ఏ ఆశయం కోసం ఈ కార్యక్రమాలు మొదలుపెట్టామో, వాటిని మధ్యలోనే తుంచివేయాలనుకుంటే, ప్రజలు క్షమించరని మనవిచేస్తున్నాను. పుట్టని బిడ్డకు మీరు ఇప్పుడే జాతకం రాసేటట్లు ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధతో పనిచేస్తుంది, రాబోయే రోజుల్లో, ద్విగిణీకృత ఉత్సాహంతో ఈ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా రాష్ట్రంలో ఉన్న నిరుదోగ సమస్యను పరిష్కారించడం ద్వారా రాష్ట్రం పురోభివృద్ధి చెందుతుందని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

(అంతరాయం)

శ్రీ జల్లి విల్సన్ః అధ్యక్షా, ఈ అంశంపైన మాట్లాడే అవకాశం తమరు నాకు కల్పించినందుకు ముందుగా మీకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను . కోస్టల్ కారిడార్ కాని SEZ ల పేరుతో మన రాష్ట్రంలో జరుగుతున్నటువంటి దోపిడీ కాని అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు మరీ ముఖ్యంగా మత్స్య కార్మికులు, దళితులు ఎదుర్కొంటున్నటువంటి దాంట్లో వారు సమిధలు అవుతున్నటువంటి పరిస్థితి మన ముందు ఉంది . వ్యవసాయ రంగంతోపాటు పారిశ్రామిక రంగాన్ని అభివృద్ది చేయవలసిన అవసరం ఉంది . ప్రభుత్వం చేపడుతున్న అనాలోచితమైన ముందుచూపు లేని ఆలోచనల వల్ల ఈ పరిస్థితి అంతా వస్తుందనేది ఈ సందర్భంగా మేము మీకు తెలియజేసుకుంటున్నాం . మన రాష్ట్రంలో 96 ప్రాజెక్టులకు, SEZ లకు అనుమతి ఇచ్చినట్లు మనకు సమాచారం, వివిధ దశలలో ఇవన్నీ ఉన్నాయి . మొదటి దశగా విశాఖపట్టణం, తూర్పు గోదావరి గంగవరం నుంచి కాకినాడ వరకు 603 కిలో మీటర్ల దూరంలో దాదాపు 10 మండలాలలో 110 గ్రామాలలో 1,50,000 మంది పేద ప్రజలను ఆ ప్రాంతంలో ఖాళీ చేయించడం జరిగింది . అంతే కాదు గుంటూరు, ప్రకాశం జిల్లాలలో దాదాపు 1,20,000 ఎకరాల భూమిని సేకరించడానికి ప్రభుత్వం పూనుకున్నది . ఇంకా మొత్తంగా తొమ్మిది జిల్లాలలో శ్రీకాకుళం దగ్గర నుంచి నెల్లూరు జిల్లా వరకు 2,00,30,000 (రెండు కోట్ల ముప్పై లక్షలు) మంది ప్రజలు దీని మీద నివసిస్తున్నారు . ఈ పరిస్థితి వల్ల ఈ కోస్టల్ కారిడార్‌తోటి ఇవ్వాళ ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి సమస్య వల్ల ఆహార పరిస్థితి పడిపోయే పరిస్థితి ఉంది . అంతే కాదు, ఆహార ఉత్పత్తే కాదు మత్స్య కార్మికుల యొక్క పరిస్థితి చాలా ఘోరంగా తయారయ్యే పరిస్థితి ఉన్నది . వారికి ఉపాధి చూపించాలి, వలసలు నివారించాలి అనేది ఒక ప్రక్క కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి ఇక్కడ ఈ ప్రజలకు పనులు కల్పించే పరిస్థితి లేకుండా పోతోంది . ఇంకా అంతే కాదు అడవులను నమ్ముకొని అడవులలో జీవిస్తున్న గిరిజనులకు హక్కులు కల్పిస్తున్న చట్టాలు, సముద్రాన్ని నమ్ముకొని సముద్రం మీద జీవిస్తున్న మత్స్య కార్మికులకు ఉపాధి మరియు జీవనం లేకుండా చేస్తున్నటువంటి పరిస్థితి ఇప్పుడు ఉన్నది . ఇవ్వాళ రైతులు భూములు పోగొట్టుకుంటున్నారు . ఒక పక్క చెబుతూనే ఉన్నాం, భారత కమ్యూనిస్టు పార్టీగా ఈ యొక్క SEZలకు వ్యవసాయ భూమిని సేకరించవద్దని మేం చెబుతున్నాం . అలాగే మన భారత ప్రధాని మన్మోహన్‌సింగ్ గారు ఇదే విషయాన్ని ఉద్ఘాటించడం అనేది జరిగింది . ఈ యొక్క అంశాలన్ని మనం వింటున్నామా, మనం పరిగణలోనికి తీసుకుంటున్నామా లేదా అనేది ఇవ్వాళ మన ప్రభుత్వం గమనించాల్సిన అవసరం ఉంది . అంతే కాదు పర్యావరణం అనేది దెబ్బతినే పరిస్థితి ఉంది . గంగవరం నుంచి కాకినాడ వస్తున్నటువంటి పెట్రో కెమికల్ ఫ్యాక్టరీల వల్ల, పరిశ్రమల వల్ల ఆ ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజల యొక్క ఆరోగ్యాలు ఏమిటి? వీటన్నింటిని కూడా మనం పరిశీలించాల్సిన అవసరం ఉంది . చర్మ వ్యాధులు, ఊపిరితిత్తులు రకరకాలైన పిల్లల ఎదుగుదలలలో లోపాలు ఇవన్నీ వస్తున్నటువంటి సమస్య ఉంది . అంతే కాదు ఆహార భద్రత అనేది కూడా లేకుండా పోతోంది . మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఆహార పద్దతులలో 2/3 వ

వంతు కోస్టల్ జిల్లాల్లోనే ఉత్పత్తి అవుతుందన్న సంగతి మనం గమనించాల్సిన అవసరం ఉంది . మరీ ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో గాని ఆ ప్రాంతాలలో వస్తున్నటువంటి వరి ధాన్యం ఉత్పత్తి కాని పండ్లు మామిడి, పనస, సపోటా కొబ్బరి రకరకాలుగా ఇవన్నీ పంటలు ఉత్పత్తి అనేది పడిపోయే పరిస్థితి ఉంది . దీన్ని మనం చూడాల్సినటువంటి ప్రభుత్వం, పైగా ఇవ్వాళ ఒక మాట చెబుతోంది అది ఏమిటంటే భూములు ప్రభుత్వం కొనుగోలు చేయదు, ఎవరైతే పరిశ్రమలు పెట్టుకుంటారో వాళ్ల మీదనే మేం చేస్తాం అని చెబుతున్నది రైతుల మీద కాని, ప్రజల మీద కాని ఈ యొక్క పెట్టుబడిదారులను పెట్టి రాబందుల్లాగా వాళ్లను పీక్కు తినే పరిస్థితి రాబోతోంది . రైతుల భూములు తక్కువ ధరలకు అలవలకు, సలవలకు కొనేసే పరిస్థితి వస్తోంది . దీన్ని మనం నివారించాల్సిన అవసరం ఉంది . రైతు సంక్షేమ రాజ్యం అని చెప్పుకుంటున్న మనం రైతు కళ్లలో కన్నీళ్లు చూడకుండా అతని కళ్లల్లో వెలుగును చూసే పద్ధతిలో మనం చూడాలని చెప్పి నేను మరీ మరీ ఈ సందర్భంగా చెప్పడం జరుగుతోంది . అలాగే ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయి, అదే సందర్భంగా నిర్వాసితులౌతున్నారు, వారికి ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తున్నామా లేదా అనేది మనం చూడాలి . ప్రైవేట్ రంగంలో ఇన్ని పరిశ్రమలు వస్తున్నాయి . ఇప్పుడు కేంద్రంలో ఉన్న UPA ప్రభుత్వం తన కనీస ఉమ్మడి కార్యక్రమంలో చెప్పింది ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పింది . ఇంత పెద్ద యెత్తున పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని మన ఆలోచన ఉన్నప్పుడు దీన్ని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు పర్చవలసిన ఒక మార్గదర్శకమైనటువంటి, ఒక మౌలికమైనటువంటి అంశాన్ని మనం ఖచ్చితంగా అమలు జరిపించాల్సిన అవసరం ఉంది . కోస్టల్ కారిడార్ కాని అలాగే SEZ ల పేరుతో ఈ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి దోపిడీలు గాని దౌర్జన్యాలు గాని రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, మత్స్యకారులు, ప్రజలందరు ఇబ్బందులు పడకుండా మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిగా ఉండేటట్లుగా చేయాలని చెప్పి ఈ సందర్భంగా నేను కోరుతున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ ప్రభుత్వం SEZ లకు అప్పచెబుతున్న భూముల విషయంలో ఇప్పోటి వరకు మాట్లాడిన పెద్దలు కొన్ని విషయాలు చెప్పారు . ముఖ్యంగా ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల భూముల్ని ఎన్ని SEZ లకు కేటాయించారో స్పష్టమైన వివరాలు లేవు . ఎందుకంటే 96 SEZ లు అంటున్నారు. ఇప్పుడు మీరు ఇచ్చిన సమాచారంలో కూడా అంత స్పష్టత లేదు . మేం కోరేది ఏమిటంటే ఈ SEZ ల పేరుతో ఇదివరకున్న లెక్కల ప్రకారంగా 65,634 ఎకరాల భూమిని ఇచ్చామని గతంలో ఒక పత్రికలో చూశాము. కాని ప్రభుత్వం వైపు నుంచి మాత్రం స్పష్టమైన సమాచారం మా దగ్గర లేదు. మాకున్న అభిప్రాయం ఏమిటంటే ఇటువంటి కొన్ని వందల, వేల ఎకరాలు పేదలకు సంబంధించిన భూములను ప్రభుత్వం ప్రజలకు కట్టబెట్టడం అనేది చాలా దారుణమైన విషయం .

మ. 1.10

నాకున్నటువంటి అభిప్రాయమేమిటంటే ఇట్లాంటి వందల, వేల ఎకరాల పేదలకు సంబంధించినటువంటి భూమిల్ని ప్రభుత్వం పెద్దలకు కట్టబెట్టడం అనేది చాలా దారుణమైన విషయం. ప్రభుత్వమేమో పారిశ్రామికంగా అభివృద్ధి కావడానికికని, చాలా మంది యువకులకు ఉద్యోగావకాశాలొస్తాయని, అదే విధంగా అభివృద్ధికి సంబందించినటువంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని, ఈ భూముల్ని రక్షించుకోవాలనేటటువంటి అవసరముందనే మాటను కూడా నేను చెబుతున్నాను. భూముల్ని రక్షించుకోగల్గిన శక్తి ప్రభుత్వానికి లేదా అనే ప్రశ్నను మేము అడుగుతున్నాము. కానీ, ప్రభుత్వం చెప్పే మాటలు పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగావకాశాలు అని చెప్పి, పెద్దలకు సేవలు చేసి, భూములు కేటాయించడం కోసం ఇదంతా చేస్తున్నారని, నా దగ్గర ఉన్న సమాచారం. ఎందుకంటే పేద వాళ్లు, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కావాలని, కొన్ని వందల ఎకరాలల్లో అక్కడక్కడ గుడిసెలు వేసుకుంటే, వాళ్లపై దౌర్జన్యం చేసి, తప్పుడు కేసులు పెట్టారు. ప్రభుత్వమే ఒక్క హైదరాబాద్ నగరలోనే సుమారు

రెండున్నర లక్షల మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాల్సిన అవసరముందని ఒకప్రక్క చెబుతూవుంది. కానీ, రెండుననర లక్షల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. ఇళ్ల స్థలాలకు భూములను కేటాయించకుండా ప్రత్యేక ఆర్థిక మండళ్లకు (యస్ఇజెడ్ లకు) మాత్రం వేల ఎకరాల విలువైనటువంటి భూముల్ని కట్టబెట్టడం జరుగుతోంది. ఈ సందర్భంగా నేను అడిగేదేమిటంటే ఇంతవరకు యస్.ఇ.జెడ్.లకు కేటాయించిన భూముల్లో ఎంత మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు. ప్రభుత్వం ఇస్తున్న భూముల్లో వాళ్లు వ్యాపారం చేసుకోవడం, అదే విధంగా వారు వాటిల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నారు తప్ప, పేద వాళ్లకు మాత్రం ఉద్యోగావకాశాలు ఇచ్చే అవకాశమే లేదు. ఆ విధంగా వారు కుబేరులవుతున్నారు. వారు ప్రభుత్వ సంపదను, పేదల సంపదను కొల్లగొడుతున్నారు తప్ప, పేద వాళ్లకు ఇచ్చేది ఏమి లేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్న అంశం. ఇప్పటికైనా, ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆదేశాల్ని వారు ఆచరిస్తున్నారా? యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారా? వాళ్లు సద్వినియోగం చేస్తున్నారా, దుర్వినియోగం చేస్తున్నారా? దుర్వినియోగం చేస్తున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలించాల్సిన అంశమని కూడా తెలియజేస్తున్నాను.

అదే విధంగా కోస్టల్ కారిడార్‌కు సంబంధించి కూడా ఆందోళన కల్గిస్తున్న విషయం. కోస్టల్ కారిడార్‌పై ప్రభుత్వం చెబుతున్నదేమిదంటే, సుమారు నెల్లూరు నుండి శ్రీకాకుళం వరకు వున్న ఏరియాలో టూరిజం అభివృద్ధి అవుతున్నది. లక్షల మంది యువతకు ఉద్యోగాలొస్తాయని చెబుతుంది. కానీ, లక్షల మంది మత్స్యకార్మికులు, గ్రామ గ్రామాలు ఖాళీ చేసిపోవాల్సిన పరిస్థితి వస్తున్నది. వాళ్లు ఈ రోజున అక్కడ వున్నటువంటిది కాదు. సముద్రం పుట్టనప్పటి నుండి వారు అక్కడ జీవనోపాధి చేసుకుంటూ నివసిస్తున్నారు. గ్రామ గ్రామాల్లో మత్స్య కార్మికులు లక్షలాదిగా అక్కడ నివసిస్తున్నారు. ఈ నెపంతో మొత్తం గ్రామ గ్రామాలు ఖాళీ అవుతున్నటువంటి పరిస్థితి అక్కడ నెలకొని వుంది. ఈ పరిస్థితి దారుణం. విశాఖపట్నం జిల్లాలోని గంగవరంలో మొదటగా మూడు పోర్టులను ఖాళీ చేయించినటువంటి సందర్భంలో మత్స్య కార్మికులు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ఆందోళన చేయడంతో, ప్రభుత్వ కాల్పుల్లో ఒక వ్యక్తి మరణించడం, ఇంకో రకంగా పడవల్లో ప్రయాణిస్తూ, పడవ మునిగిపోవడం వలన ఇద్దరు మత్స్య కార్మికులు చనిపోవడం జరిగింది. మా దగ్గర వున్నటువంటి సమాచారం ప్రకారం, ముగ్గురు కుటుంబాల్లోని వారికి ఉద్యోగావకాశాలు ప్రభుత్వం కల్పించింది గాని, ఆందోళనలో నష్టపోయిన మిగితా మత్స్య కార్మికులకు మాత్రం ఎటువంటి ఉద్యోగావకాశాలు గాని, న్యాయం గాని జరుగలేదు. ఒక విషయం ఏమిటంటే నూటికి తొంభై మంది మత్స్య కార్మికులు నిరక్షరాస్యులుగా వున్నటువంటి పరిస్థితి. ఉద్యోగాలిస్తామంటే, చదువు లేకుంటే ఉద్యోగాలివ్వమని ప్రైవేటు యాజమాన్యం చెబుతున్నటువంటి పరిస్థితి వుంది. అందుకని నిరక్షరాస్యులైనటువంటి, నిరుద్యోగులైనటువంటి మత్స్య కార్మికుల భవిష్యత్తు ఏమిటనేది ప్రశ్నార్థకం? ఈరోజు వున్నటువంటి ప్రభుత్వ విధానమేమిటి అనేది తెలియాల్సి వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని కూడా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నాకున్నటువంటి అభిప్రాయంలో తీర ప్రాంతాలకు సంబంధించినటువంటి భూముల్ని అక్కడ సముద్రాన్ని నమ్ముకుని బ్రతికే మత్స్య కార్మికులకే, కుటుంబానికి రెండు, మూడెకరాలను పంపిణీ చేసినట్లైతే, వారి జీవనోపాధికి అవకాశముండేది. ఆ విధంగా వారి కుటుంబాలను ఆదుకోవడానికి అవకాశం ప్రభుత్వానికి ఉండేది. ఇప్పటికైనా ఆ విధంగా భూముల్ని ఇచ్చిన ట్లైతే బాగుంటుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా కాలుష్యానికి సంబంధించిన పరిశ్రమలకు కాకుండా కాలుష్యరహిత పరిశ్రమలకు భూముల్ని ఇచ్చినట్లైతే బాగుంటుంది. కానీ, కాలుష్య సంబంధ పరిశ్రమలకు ఇస్తే, అక్కడ మత్స్య సంపద కనుమరుగవుతుంది. ప్రజలు అనారోగ్యానికి గురై అనేక రకాల అరిష్టాలు కల్గడానికి అవకాశముంటుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వ చర్య లేమిటి? మత్స్య కార్మికుల జీవితానికి, వారి భద్రతకు సంబంధించి తీసుకున్న

చర్య లేమిటో, జాగ్రత్త లేమిటో ప్రభుత్వం చెప్పవల్సినటువంటి అవసరముంది. మత్స్య కార్మికులను నిర్వాసితులుగా నైనా గుర్తించేటటువంటి పరిస్థితి ప్రభుత్వానికి లేదు. మరి జనరల్‌గా నిర్వాసితులంటే వారికి ప్రత్యేకమైన ప్యాకేజి వస్తే, ఆ విధంగా కొంత లాభం కల్గే అవకాశం ఉంటుంది. కానీ, వారిని నిర్వాసితులుగా కూడా గుర్తించడం లేదు. అసలు, మనుషులుగానైనా గుర్తించే అవకాశమే కనబడడం లేదు. ఇది భవిష్యత్తులో లక్షలాది మత్స్య కార్మికులకు, వారి జీవితానికి, భద్రత లేని పరిస్థితి. ఆ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, అనాలోచిత చర్యలను ఉపసంహరించుకోవాలని, మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వ భూముల అమ్మకం, కోస్టల్ కారిడార్, యస్.ఇ.జెడ్‌ల వంటి అంశాలపై జరుగుతున్నటువంటి చర్చలో, నాకు తెలిసినంతవరకూ, ఈ మూడు అంశాలు కూడా, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతికి, అభివృద్ధికి దోహదపడే అంశాలని నేను భావిస్తున్నాను. ప్రభుత్వ భూముల్ని అమ్మడమనే విషయానికి సంబంధించి, ఈ నిర ర్థకమైన ప్రభుత్వ భూముల్ని, ఉపయోగంలేనటువంటి, కబ్జాలకు గురవుతున్నటువంటి ప్రభుత్వ భూముల్ని, కబ్జాదారుల చేతుల్లో వున్నటువంటి ప్రభుత్వ భూముల్ని, Land Grabbing Courtలో కేసులు నమోదై నిల్వలో వున్నటువంటి ప్రభుత్వ భూముల్ని, అమ్మాలా? వద్దా? అనే విషయమై చర్చ జరిగినప్పుడు, నాకు తెలిసినంత వరకు ఈ ప్రభుత్వానికి గానీ, గతంలో తొమ్మిదేళ్లు చీకటి పరిపాలన చేసినటువంటి తెలుగు దేశం ప్రభుత్వానికి గానీ, ఇందులో భేదాభిప్రాయాలున్నటువంటి విషయాన్ని, నేను భావించడం లేదు.

శ్రీ పోగాకు యాదగిరి: అధ్యక్షా, సభ్యులు, చీకటి ప్రభుత్వం అని ఎందుకు సంభోదిస్తున్నారు?

శ్రీ ఏ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, చీకటి ప్రభుత్వమంటే, ఉచిత కరెంటిస్తామని, కరెంటు కోతకు ప్రజలను గురిచేస్తున్నటువంటి ఈ ప్రభుత్వమా?

(అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: గత ప్రభుత్వమే జి.ఓ.యం.యస్. నెంబరు. 293, తేది. 31.5.2002న విడుదల చేసి, దాని ప్రకారంగా నిరుపయోగంలో వున్నటువంటి ప్రభుత్వ భూముల్ని అమ్మి, జిల్లాల్లో అడ్మినిస్ట్రేటివ్ బ్లాకుల్ని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్‌మెంట్ కోసం వినియోగించుకునే విధంగా జి.ఓ.ను విడుదల చేయడం జరిగింది. దీన్ని బట్టి స్పష్టంగా అర్థమయ్యేదేమిటంటే, ఈ నిరర్థకమైనటువంటి ప్రభుత్వ భూముల్ని అమ్ముకోవడానికి, దాన్ని వినియోగించుకోవడానికి ఎటువంటి సందేహం లేదు. ఉన్నదంతా ఒకటే. ఏమిటంటే నిరుపయోగంలో వున్న భూముల్ని ఏ విధంగా అమ్మివేయాలని. ట్రాన్స్‌పరెంట్‌గా అమ్మివేయాలా, వేలం ద్వారా అమ్మివేయాలా, లేకపోతే తీసుకున్నటువంటి స్నేహితులకు లోపాయికారిగా అతి తక్కువ రేటుకే కోట్ల రూపాయల విలువచేసే భూముల్ని రూ.50,000/-లకే ఎకారానికి లెక్క కట్టి తనకున్నటువంటి సంబంధాలతో, మిత్రుత్వంలో వున్నటువంటి ప్యాట్రో, బిల్లి రావు లాంటి వ్యక్తులకు చెందినటువంటి ఐ.టి.లాంటి పోర్ట్స్‌కు కట్టబెట్టాలనేటటువంటి ఆలోచనలో మాత్రం ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి స్పష్టమైనటువంటి తేడా వుంది.

శ్రీ పోగాకు యాదగిరి: అధ్యక్షా, ఆరోజుల్లో ఒక్క రూపాయికి కూడా భూమిని అమ్మడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ రుద్రరాజు పద్మరాజు: గతంలో పనిచేసినటువంటి ముఖ్యమంత్రి అబద్ధాల ముఖ్యమంత్రి కదా.

శ్రీమతి సి.హెచ్.గంగా భవాని: ఆత్మపరిశీలన చేసుకోండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: ఈ ప్రభుత్వానికి నిరర్థకమైనటువంటి భూముల మీద అధిక మొత్తంలో బహిరంగ వేలం ద్వారా డబ్బులు రాబట్టి, ప్రభుత్వ అభివృద్ధి కోసం, ఉపయోగపడేటటువంటి నీటిపారుదల సాగు నీటి ప్రాజెక్టుల మీద ఖర్చుపెట్టాలనేటటువంటి లక్ష్యం ఈ ప్రభుత్వానికి వుంది. అందుకే గతంలో వారు అతి విలువైన భూముల్ని రూ.50,000/- ఎకరం అమ్మితే, అంతకంటే తక్కువ ధర చేసే నిరర్థకమైనటువంటి భూముల్ని కూకట్‌పల్లిలో హౌసింగ్ బోర్డు ద్వారా వేలం పెడితే కోటి ఇరవై ఐదు లక్షల రూపాయలను ఎకరం భూమికి ఈ ప్రభుత్వం రాబట్టగల్గింది.

(అంతరాయం)

అంతే కాకుండా రూ. 50,000/-ల కంటే తక్కువగా అమ్మినటువంటి భూములకంటే కూడా బాగా వెనుకబడినటువంటి భూములున్న మణికొండలో వేలంపాట పెట్టి, దాదాపు ఎకరం భూమి రూ.4.00 కోట్లకు ఈ రాష్ట్ర ప్రభుత్వం సాధించి పెట్టిందనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం, నిరర్థకమైనటువంటి భూముల్ని బహిరంగ వేలం ద్వారా, ట్రాన్స్‌పరెంటుగా, వేలం పెట్టి, ఆ డబ్బుతో సంపద సృష్టించేటటువంటి వ్యవసాయరంగానికి గానూ, గత తొమ్మిదేళ్ల తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేస్తే, ఆ నిర్వీర్యంలో కొట్టిమిట్టాడుతున్నటువంటి రాష్ట్ర ప్రజానీకాన్ని, రైతాంగాన్ని రక్షించేందుకోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు, వచ్చిన డబ్బును నిల్వ చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును గతంలో ఏమి చేశారో, ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందనేటటువంటి విషయానికొస్తే, స్పష్టమైన విభేదాలు వారికి, ఈ ప్రభుత్వానికి ఉన్నాయి. ఆనాడు అమ్మకం ద్వారా వచ్చినటువంటి డబ్బులు అసలు ప్రభుత్వానికి వచ్చాయో, రాలేదో కూడా తెలియనటువంటి పరిస్థితి.

మ.1.20

ఏమి చేశారో కూడా తెలియదు. ఎక్కడ పెట్టారో కూడా తెలియదు. కాని ఆత్మహత్యలు, వలసలు పోయే ఆంధ్రప్రదేశ్ గా, ఋణాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్ది, మిమ్మల్ని, ఈ రాష్ట్రాన్ని, బాగు చేయడం కోసం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ఆలోచనాపరంగా పరిపాలిస్తున్న ఈ కాంగ్రెసు ప్రభుత్వం సంపదను సృష్టించే వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఇరిగేషను ప్రాజెక్టుల మీద వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ రాష్ట్రాన్ని వెలుగులోకి తీసుకువస్తోంది. ఈ సందర్భంగా ఇంత మంచి పనులు చేస్తూ, రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్న డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిని సభా ముఖంగా అభినందించకుండా ఉండలేకపోతున్నాను.

మీకు మాకు ఉన్నది ఒకటే తేడా. మీకు ప్రచారం కావాలి. మాకు ఉత్పత్తి కావాలి. మీకు పబ్లిసిటీ కావాలి. మాకు ప్రజలకు ఫలాలను అందించే ఆలోచన కావాలి. అందుకోసమే ఈ ఆలోచనపరంగా, అత్యంత ప్రణాళికాబద్ధంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. గతంలో ఐ.టి. పేరు మీద మీరు ప్రపంచ దేశాలలో ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పి, ప్రభుత్వ భూములను అక్కడక్కడ ఐటి కంపెనీలకు ఇచ్చి, విపరీతమైన ప్రచారం చేసుకున్నారు. ఈ రోజు అంతకుంటే మెరుగైన పనులు మేము చేస్తూ వుంటే, ఇది అభివృద్ధి కాదా? మీరు చేస్తే అభివృద్ధి, మేము చేస్తే, భూములను అమ్ముకోవడం అంటున్నారు. ఇదెక్కడి అన్యాయం? ఈ విధంగా కేవలం

రాజకీయ లబ్ధి కోసమే మీరు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను రాజకీయపరంగా బయట వుండి మాట్లాడుతున్నారు.

మరొక విషయం కూడా చెప్పదలచుకున్నాను. ప్రభుత్వ భూముల అమ్మకం ద్వారా వచ్చే ఈడబ్బును అంతా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో లెజిస్లేటర్సు దగ్గర అనుమతి తీసుకుని ఒక పద్ధతి ప్రకారం అథారిటేటివ్ ఏజెన్సీస్ ద్వారానే ఆక్షను పెట్టి, అమ్ముతున్నాము. ఈ విధంగా మంచి కార్యక్రమాలు చేస్తూ, భూముల ద్వారా రాబడితో రాష్ట్ర ప్రజల మేలు కోసం పని చేస్తోంది కాబట్టి దీనిలో తప్పనిసరిగా సభ్యులందరిని కోరేది, రాష్ట్ర ప్రజానీకానికి మంచి కార్యక్రమం జరుగుతోందని, నేను అభినందిస్తున్నానని చెబుతున్నాను.

ఇకపోతే, సెజ్‌ల గురించి మాట్లాడుతున్నారు. ప్రపంచం అంతా మారిపోతోంది. మౌలిక సదుపాయాలు కావాలి. ప్రపంచదేశాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలి. ప్రపంచ దేశాలలో ఉత్పత్తి అయ్యే మంచి వస్తువులు ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఉత్పత్తి జరగాలి. ప్రపంచ దేశాలతో సమానంగా అన్ని వస్తువుల అభివృద్ధి జరగాలని సెజ్‌లను 96 వరకూ తెచ్చారు. ఒకటే విషయం చెప్పదలచుకున్నాను. టి.డి.పి.కి చెందిన మిత్రులు సెజ్‌లలో ఎటువంటి అభివృద్ధీ జరగదని చెబుతున్నారు. అతి దగ్గరలో ఉన్న రాజీవ్ జెమ్ అండ్ జివెలరీ ఈ సెజ్‌లో ప్రత్యక్షంగా దాదాపు 50 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉంది. మీరు వస్తే, మేము కూడా వచ్చి చూపించడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజు దేశంలో ఐటి తర్వాత అత్యధిక ఎక్స్‌పోర్ట్స్ జెమ్ అండ్ జివెలరీలో జరుగుతున్నాయి.

(మైకు కట్ అయింది.)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, భూముల అమ్మకాల గురించి మాట్లాడినపుడు గౌరవ ముఖ్యమంత్రి నుంచి సహచర గౌరవ సభ్యుల వరకూ నిరర్థక ఆస్తులు, నిరుపయోగ ఆస్తులు అంటున్నారు. నాకు అర్థం కాదు, ఈ దేశంలో నిరర్థక భూముల్ని, నిరుపయోగ ఆస్తులనీ వందలూ వేల కోట్లు పెట్టి వేలం పాటలో కొనుక్కునే తెలివి తక్కువ వాళ్లు ఎందుకు ఉన్నారని అడుగుతున్నాను. ఈ భూమి మీద ఎవరూ వుండరు. ఎక్కడైనా గ్రహాంతర వాసు లైతే చెప్పలేను. ఆశ్చర్యకరంగా వుంటుంది. అసలు నిరర్థకమైన ఆస్తులని ఎవరు చెప్పారు? నా తల మీద వెంట్రుకలు మొలవకపోతే, ఇది నిరర్థకమైన తల అని నరికేస్తామా అధ్యక్షా? దీన్ని అమ్మి వేస్తామా? లేక తాకట్టు పెడతామా అధ్యక్షా? నేను ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నాను. మీరు ఈ హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలలో వేల కోట్ల రూపాయల భూములన్ని అమ్మివేశారు. ఇవి నిరర్థకము, నిరుపయోగము అని ఏ శాస్త్రీయ ప్రాతిపదిక మీద తేల్చారు? ఎవరి కలలోనో కనబడి అది నిరుపయోగము అని చెబితే అది నిరుపయోగం అవుతుందా? మీరు రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి భవిష్యత్తు భూమి అవసరాల గురించి ఏమైనా అంచనా వేశారా? రాబోయే 40, 50 సంవత్సరాలకు కావలసిన భూమి కొరకు అంచనా వేశారా అని అడుగుతున్నాను. అందువల్ల మొదట, ఇది పూర్తిగా నిరర్థకమూ కాదు, నిరుపయోగమూ కాదు.

రెండవది, మేము ఈ భూముల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బుతో ప్రాజెక్టులు కడుతున్నాం, ఆస్తులు అమ్మి, ఆస్తులను కడుతున్నాం అంటున్నారు. చాలా సంతోషం అధ్యక్షా. నేను ప్లాటు కొంటే, ఆ ప్లాటులో నా కొడుకు ఇల్లు కడితే నేను గర్వంగా చెప్పుకుంటాను అధ్యక్షా. కాని, నేను ఇల్లు కడితే, నా కొడుకు అమ్ముకుంటే నేనేం చెప్పుకోవాలి అధ్యక్షా. కాబట్టి ఆస్తులను కూడ బెట్టే ప్రభుత్వాలు కావాలి. ఆస్తులను అమ్ముకునే ప్రభుత్వాలు కావాలని కోరుకోం.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

మీరు అవకాశం ఇస్తే తప్పకుండా చెబుతాను. మా ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించడానికి ఏ చిన్న అవకాశం వచ్చినా వదులుకోము.

మేము ఒక్కటే అడుగుతున్నాము. మీకు డబ్బు కావాలి. ఎస్. ఇరిగేషను ప్రాజెక్టుల కొరకు డబ్బు కావాలి. నేను ఒకటే అడుగుతున్నాను. భూముల అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు ఎంత? ఇరిగేషను ప్రాజెక్టులకు కాస్ట్ ఎస్కలేషను ద్వారా కాంట్రాక్టర్ల దోపిడీ ద్వారా పోయిన డబ్బు ఎంత? ఈ రెండింటినీ బేలన్సు చేసి చూడండి. ఒక్క సెంటు భూమి కూడా ఈ రాష్ట్రంలో అమ్మాల్సిన అవసరం ఉండదు.

రెండవది, ప్రభుత్వ భూములన్నింటినీ ఒక ల్యాండు బ్యాంకు లాగా ఏర్పాటు చేసి, మీరు కనక స్పెషల్ పర్పస్ పద్ధతి ద్వారా, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ ద్వారా ఆ భూములను కమర్షియల్ ప్రాతిపదిక డెవలప్ చేసి, లీజు కివ్వండి. మీరు భూములు అమ్మిన దాని కంటే మూడింతలు, నాలుగింతల డబ్బు వస్తుంది. ఏనాడైనా ఈ ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించారా? ఈ రోజు భూములను అమ్మడం కాదు. వాటిని డెవలప్ చేసి, లీజు కిస్తే డబుల్ ఇన్‌కం వస్తుంది. ఆ ప్రత్యామ్నాయాలను ఆలోచించకుండా భూములను తెగనమ్మే కార్యక్రమం చేపట్టడం ఏ రకంగా సముచితమని అడుగుతున్నాను అధ్యక్షా.

అధ్యక్షా, స్పెషల్ ఎకనామిక్ జోన్సు విషయం గాని, కోస్టల్ కారిడార్ ప్రాజెక్టుల పేరు మీద గాని ఈవేళ భూముల్ని అమ్మడం కాదు. మీరు ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. ఇందిరమ్మ ఏం చేసింది? జమిందారీలను రద్దు చేసింది. ఈవాళ మీరు సెజ్‌ల పేరుతో వేల ఎకరాలకు ఆధునిక యజమానులను సృష్టిస్తున్నారు. మేం అడుగుతున్నది ఒకటే. ప్రపంచం అభివృద్ధి చెందుతుంది. కరెక్టే . ఇలాగ ప్రపంచంలో ఎక్కడైనా చేశారా? చైనాలో సెజ్‌లు యిలాగే చేశారా? చైనాలో సెజ్‌లకు పబ్లిక్ ఓనర్‌షిప్ నుంచి ల్యాండు ఎక్కడా ప్రైయివేట్ ఓనర్‌షిప్‌కు పోలేదు. కావాలంటే చెక్ చేసుకోండి. పబ్లిక్ ఓనర్‌షిప్ ల్యాండు వుంటే దానిని పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గా డెవలప్ చేసి పరిశ్రమలను ఆహ్వానించారు.

(శ్రీ బి. రాధాకృష్ణయ్య నుంచి అంతరాయం )

డా. కె. నాగేశ్వర్ : నేను అన్నది పబ్లిక్ ఓనర్‌షిప్ ఆఫ్ ద ల్యాండు మారిందా అని అడిగాను. మారిందని అంటే నేను నేర్చుకుంటాను. చైనాలో సెజ్‌లు పెట్టలేదని నేను అనలేదు.

అధ్యక్షా, నన్ను డిబేట్‌లో పాల్గొననివ్వండి. డిబేట్‌లో పాల్గొనడం నాకు చాలా ఇష్టం . ఈవాళ సెజ్‌ల పేరిట ఆధునిక జమీందారీలను సృష్టించడం న్యాయం కాదు. ల్యాండు ఓనర్‌షిప్‌ను మార్చకండి. కావాలంటే, లీజుకు ఇవ్వండి. ప్రత్యామ్నాయ మార్గాలున్నాయి. ఈవేళ వ్యవసాయ యోగ్యమైన భూమిని మేం మార్చడం లేదు అంటున్నారు. మీరు మార్చదలచుకోలేదు కదా? ఈ శాసన సభలో, మండలిలో కూడా ఆ విధంగా ఒక చట్టం చేయండి. రెండు పంటలు వచ్చే వ్యవసాయ యోగ్యమైన భూములను ఎట్టి పరిస్థితులలోనూ సెజ్‌లకు గాని, కోస్టల్ కారిడార్‌లకు గాని ట్రాన్స్‌ఫర్ చేయబోమని చట్టం చేయండి. కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధమైన చట్టం చేసింది. మనం కూడా ఆ విధంగా చేద్దాం . వ్యవసాయ యోగ్యమైన భూమిని ట్రాన్స్‌ఫర్ చేయకూడదని మీకు కూడా ఉద్దేశ్యం వున్నప్పుడు ప్రాబ్లెం ఏమిటి? అలా చట్టం చేయమని అడుగుతున్నాను.

తర్వాత, సెజ్‌లకు ఒక పర్పస్ వుండాలి. స్థానిక ప్రజల ప్రయోజనాలైనా కాపాడాలి. స్థానిక ప్రజల ఉత్పాదక సామర్థ్యం అయినా పెంచాలి. మీరు ఆదిలాబాదు జిల్లా నిర్మల్‌లో స్పెషల్ హ్యాండీ క్రాఫ్ట్స్ జోన్ పెట్టారు. మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్‌లో స్పెషల్ టెక్స్‌టైల్ జోన్ పెట్టారు. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ కింద 78 లక్షల మంది ప్రజలున్నారు. ఈ 78 లక్షల మంది ప్రజలకూ పండ్లు కావాలి, కూరగాయలు కావాలి. పూలు కావాలి. పాలు కావాలి. ఎమ్.ఎస్. స్వామినాథన్ గారు చెప్పారు, స్పెషల్ అగ్రికల్చర్ జోన్ పెట్టండని. స్పెషల్ హార్టీకల్చర్ జోన్ పెట్టండి. స్పెషల్ డైరీ జోన్ పెట్టండి. అక్కడి స్థానిక ప్రజల అవసరాలను తీర్చే సెజ్ లను పెట్టండి. స్థానిక ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే సెజ్ లను పెట్టండి అని అడుగుతున్నాను అధ్యక్షా.

మ. 1.30

అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం 11వ పంచవర్ష ప్రణాళికలోని అప్రోచ్ పేపర్‌ని తయారు చేసింది. స్పెషల్ ఎకనామిక్ జోన్స్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతోంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్ష సమయం గం. 1.30ని. అయింది. రేపు చర్చించుకొందాము.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మధ్యాహ్నం రెండు గంటలకు ముగిద్దాము.

శ్రీ దర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, మనకు వర్కింగ్ డేస్ చాలా తక్కువగా ఉన్నాయి. ల్యాండ్ విషయాలకు సంబంధించిన చర్చపై, నేను ఈ రోజు సమాధానం చెపుతాను. మీరు మీ నిర్ణయం తెలియ జేయాలి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఈ రోజు మంత్రి గారి సమాధానం, మా క్లారిఫికేషన్స్‌కి సమయం సరిపోదు.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, ప్రత్యేక ఆర్థిక మండళ్ల విషయంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రచిస్తూ, Nationalise the Land అని ఒక మాట చెప్పారు. ఇక్కడ ఉన్న భూమిని నేషనలైజ్ చేయక పోతే ఏమౌతుందన్న ప్రశ్న ఉత్పన్న మౌతోంది. జమిందార్లు, జాగీర్దార్లు, ల్యాండ్ గ్రాబర్స్ భూమిని ఆక్రమించుకొంటు న్నారు. ఈ భూమిని సరైన పద్ధతిలో వాడుకోడానికి గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం ఆలోచన చేసింది. అది మంచి దని తెలియజేస్తున్నాను. భూమిని విక్రయించేటప్పుడు అది కొనుగోలు చేసే వ్యక్తి గానీ, అమ్మే వ్యక్తి గానీ, ఈ రాష్ట్రంలో, దేశంలో నిరుపేలకు భూమిని ఎట్లా అందించాలి అన్న ఆలోచనను ఎందుకు చేయలేకపోతున్నారు. ఉండ డానికి 60 గజాల భూమి కావాలని కోరుకొనే దళితులు, ఈ రోజు రాష్ట్రంలో భూమిలేని దళితులు చాలా మంది ఉన్నారు. ఒక రేషనలైజేషన్ పద్ధతిలో చేసినందుకు ప్రయత్నించిన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానికి మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ భూమిని దళితులకు, వారి ఇళ్ల స్థలాల కోసం, వారి అవసరాల కోసం ఏదైనా ఇచ్చినప్పుడు ఈ పేద దళితులను దృష్టిలో పెట్టుకొని చేయాలని ప్రాధేయపడుతూ చెపుతున్నాము. ఒకవేళ చేయకపోతే ఏమి జరుగబోతుంది. పేదల భూమి కోసం డా.బి.ఆర్. అంబేడ్కర్ గారు ఇచ్చిన ఆలోచనా విధానాన్ని ఖచ్చితంగా ప్రభుత్వాల ముందు ప్రదర్శించక మానదని తెలియజేస్తున్నాను. కోస్టల్ కారిడార్స్ వల్ల ఇండస్ట్రియలైజే షన్ పెరగాలి. ఇండస్ట్రియలైజేషన్ కాకపోతే దేశం మోడ్రనైజ్ అయ్యే అవకాశాలు లేవు. ఈ కోస్టల్ కారిడార్స్ విష యంలో ముఖ్యమంత్రి గారు తీసుకొన్న చర్యలను ఆహ్వానిస్తున్నాను. 'ఇందిరమ్మ' ఇచ్చిన అసైన్ ల్యాండ్స్ ఈ ప్ర

భుత్వాలు దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములు ఏవైతే ఉన్నాయో, ఆ భూములను ఈ రాష్ట్రంలో దళితులు గత 30 సంవత్సరాలుగా ఈ భూములను ఏ ల్యాండ్ గ్రాబర్‌కి దక్క కుండా, ప్రైవేటు వారికి దక్కకుండా దళితులు చాలా జాగ్రత్తగా కాపాడారు. ప్రభుత్వం మాకు భూమి ఇచ్చింది, ఈ భూమిపై హక్కుల పట్టా ఇవ్వకపోయినా కూడా భద్రంగా ఉంచే హక్కు నాకు ఉందని దళితులు జాగ్రత్తగా దాచిపెట్టారు. అటువంటి వీరి దగ్గర నుండి ప్రభుత్వమే లాగేసుకొంటే చూస్తూ ఊరుకొంటున్నారు. వారికి ఈ భూమిపై పట్టాలు ఎందుకు ఇవ్వలేకపోతున్నాము. ప్రక్కన అసైన్డ్ ల్యాండ్, పట్టాలు ఇచ్చిన మిగతా కులస్థులు ఉంటే, ఈ అసైన్డ్ ల్యాండ్స్‌పైన పట్టాదార్లను మనం ఎందుకు చేయలేకపోతున్నాము. ఈ కోస్టల్ కారిడార్ కోసం భూమిని సేకరించే పద్ధతిని పెట్టుకొంటూ, దళితులకు ఇచ్చిన భూమిని ఖచ్చితంగా వారికే పట్టాలు ఇవ్వాలని 'మాల మహానాడు' తరఫున, దళితుల తరఫున కోరుతున్నాను. ఈ సెజ్‌ల నిర్మాణంలో దళితుల భూములు, నిరుపేదల భూములు పోతున్నాయి. దళితుల భూముల విషయంలో నేను చేసే సూచన ఏమిటంటే, ఫ్యాక్టరీల కోసమో, మరో పర్పస్‌కోసమో ఉపయోగిస్తున్న ఈ భూముల్లో వీరికి పార్ట్‌నర్‌షిప్ ఎందుకు ఇవ్వరాదు. పార్ట్‌నర్‌షిప్ ఇచినట్లైతే మనం గ్యారెంటీ ఇచ్చిన వారమౌతాము. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. ఇండస్ట్రియలైజేషన్ వల్ల లక్షలాది ఉద్యోగాలు వస్తాయి. దాదాపు తొమ్మిది లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. అలాగే ఇన్‌డైరెక్ట్ ఎంప్లాయిమెంట్ కూడా వస్తుంది. ఈ ఎంప్లాయిమెంట్‌లో దళితులకు ప్రైవేటు సెక్టర్‌లో ఎందుకు రిజర్వేషన్స్ పెట్టలేకపోతున్నారు. వేలాది ఎకరాల భూమి ప్రైవేటు వారికి ఇస్తున్నప్పుడు, ఖచ్చితంగా, రిజర్వేషన్ పాటించే బాధ్యత కూడా వారిపై పెట్టాలి. ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తున్నది. పెరుగుతున్న లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ తో మానవుడు అలా ఆలోచించాలి. ఈ సెజ్‌లు తీసుకొన్న యాజమాన్యాలపై ఖచ్చితమైన బాధ్యత పెట్టాలి. వారు ఇచ్చే ఉద్యోగాల్లో కొంత శాతం రిజర్వేషన్ పాటించేట్లు చేయాలి. ప్రైవేటు సెక్టర్‌లో రిజర్వేషన్స్‌ని ఇవ్వాలి. దళితుల భూములు పోతున్నప్పుడు, వారికి పార్ట్‌నర్‌షిప్ ఇవ్వాలని కోరుతున్నాను. రాజశేఖరరెడ్డి గారు చేపడుతున్న కార్యక్రమాల్లో పేదలను, దళితులను భాగస్వాములుగా చేయాలని కోరుతున్నాను.

MR. DY.CHAIRMAN : Now, the House is adjourned to meet again at 10.00 AM on 4.9.2008.

(The House adjourned at 1.38 PM to meet again on Thursday, the 4th of September 2008.)

- - - - -